భవిష్యత్ ప్రజాపాలన
మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం
bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in
తెలుగు దినపత్రిక
ASN NEWS
ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 259 సోమవారం , అక్టోబర్ 19, 2026 , పేజీలు - 12 వెల : 1 /-

## ఫ్రాన్స్‌లో హింసాత్మక నిరసనలు..

**143 ఏళ్ల నాటి లిమోజెస్ టౌన్ హాల్ భవనాన్ని దగ్ధం చేసిన ఆందోళనకారులు**

**దేశవ్యాప్తంగా 1200 మంది అరెస్ట్, 150 మంది పోలీసులకు గాయాలు**

**వలస విధానాలే హింసకు కారణమంటూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వ్యాఖ్య**

**హింసకు తావులేదంటూ ఖండించిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్**

# తప్పు నాదే

**భారత్ ఆగ్రహం.. దిగొచ్చిన వైస్ ప్రెసిడెంట్.. తప్పు తనదేనన్న జేడీ వాన్స్!**

**హెచ్-1బీ వీసాదారులపై చేసిన 'బానిసలు' వ్యాఖ్యలపై వాన్స్ వివరణ**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18:** హెచ్-1బీ వీసాదారులను 'ఇండెంచర్డ్ సర్వెంట్స్' (ఒప్పంద బానిసలు) అని సంబోధిస్తూ తాను చేసిన వ్యాఖ్యలపై అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ వెనక్కి తగ్గారు. తన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆ పదప్రయోగం సరికాదని అంగీకరించారు. తన విమర్శ ఉద్యోగులను ఉద్దేశించి కాదని, అమెరికా కంపెనీలు అనుసరిస్తున్న వీసా విధానాలనుమిగతాది 2లో...

# కోల్‌కతా తొక్కిసలాట ఘటన..

## బాధితులను పరామర్శించిన అమిత్ షా..

**కోల్‌కతా దుర్గా పూజ మండపంలో తొక్కిసలాటలో 19 మంది మృతి, 25 మందికి గాయాలు**

**క్షతగాత్రులను పరామర్శించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఎం సువేందు అధికారి**

**నిర్వాహకులు సహా ఏడుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు ఆదేశం**

**కోల్‌కతా, అక్టోబర్ 18:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో దుర్గా పూజ ఉత్సవాల్లో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఉత్తర కోల్‌కతాలోని చోర్‌బగాన్ సార్వజనిన్ దుర్గా పూజ మండపం వద్ద జరిగిన తొక్కిసలాటలో 19 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటన నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కోల్‌కతాలో పర్యటించి, బాధితులను పరామర్శించారు. మిగతాది 2లో...

# వైసీపీ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**స్థానిక ఎన్నికల నామినేషన్ల గడువు విషయంలో వైసీపీకి చుక్కెదురు**

**గడువు ముగియడంతో పిటిషన్ నిరర్థకమని తేల్చిచెప్పిన న్యాయస్థానం**

**అమరావతి, అక్టోబర్ 18:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై నెలకొన్న రాజకీయ వేడి నేపథ్యంలో, వైసీపీకి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నామినేషన్ల దాఖలుకు గడువును పొడిగించాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన హౌస్ మోషన్ పిటిషన్‌ను ఉన్నత మిగతాది 2లో...

# నింగినంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

**ట్యాంక్‌బండ్‌పై 700 మంది కళాకారుల ప్రదర్శనల నడుమ హోరెత్తిన ఉత్సవం**

**బతుకమ్మ ఆడిన గవర్నర్ సతీమణి జానకి, మంత్రి సీతక్క, సినీనటులు రష్మిక, విజయ్**

**బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనాలని పెళ్లప్పుడే ర ష్మికకు చెప్పా.. తీసుకొచ్చా: విజయ్**

**కులమతాలకు అతీతంగా ప్రజలను ఒకచోటకు చేర్చే పండుగ: మంత్రి జూపల్లి**

**హైదరాబాద్, అక్టోబర్ 18:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబు రాలుఆదివారం రాష్ట్రవ్యాప్తంగా అంబరాన్నంటాయి. పూలనుపూజిస్తూ.. ఆటపాటలతో ఆడపడుచులు సందడి చేస్తూనిర్వహించిన వేడుకలతో తెలంగాణ పల్లె సంస్కృతి నగరవీధుల్లో పురి విప్పింది. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ట్యాంక్బండ్పై భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగానిలిచాయి. మిగతాది 2లో...

## బాలీవుడ్ హీరో టైగర్ ష్రాఫ్ పై కాల్పులు..

**ముంబైలో తీవ్ర కలకలం**

**దాడి నుంచి సురక్షితంగా బయటపడ్డ టైగర్, ఆయన డ్రైవర్‌కు గాయాలు**

**దాడికి బాధ్యత వహిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్**

**నిందితుల కోసం 12 బృందాలతో గాలింపు చేపట్టిన ముంబై పోలీసులు**

# పండగ పూట ఛార్జీల బాదుడు..

**పండగ స్పెషల్ బస్సుల ఛార్జీల పెంపుపై హరీశ్ రావు విమర్శలు**

**సాధారణ బస్సులనే స్పెషల్స్‌గా నడుపుతూ అధిక ఛార్జీలు వసూలు**

**స్పెషల్ బస్సులపై 50 శాతం సర్ఛార్జి మాత్రమేనంటున్న టీజీఎస్ఆర్టీసీ**

**హైదరాబాద్, అక్టోబర్ 18:** బతుకమ్మ, దసరా పండగల వేళ తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. పండగకు సొంతూళ్లకు వెళ్లేవారి ఉత్సాహాన్ని ఈ ఛార్జీల పెంపు దెబ్బతీసిందని ఆయన ఆరోపించారు. మిగతాది 2లో...

# ముగిసిన నామినేషన్లు

**ఏపీలో మున్సిపల్ ఎన్నికలు.**

**చివరి రోజు భారీగా తరలివచ్చిన అభ్యర్థులు**

**దర్శిలో సమయానికి చేరుకోలేక 25 మంది వైసీపీ అభ్యర్థుల వెనుదిరిగిన వైనం**

**అక్టోబర్ 19న నామినేషన్ల పరిశీలన, 28న పోలింగ్**

**అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి**

**అమరావతి,అక్టోబర్ 18:** ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ ముగిసింది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు విధించిన గడువు ఆదివారం (అక్టోబర్ 18) మధ్యాహ్నం 3 గంటలతో ముగిసింది. చివరి రోజు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు అభ్యర్థులు, వారి మద్దతుదారులతో కిటకిటలాడాయి.ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయానికి కార్యాలయ ప్రాంగణాల్లో ఉన్న వారందరికీ అధికారులు టోకెన్లు జారీ చేసి, వారి నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో పురపోరు రసవత్తరంగా మారనుంది.

ప్రకాశం జిల్లా దర్శిలో వైసీపీకి ఊహించని పరిణామం ఎదురైంది. గడువు ముగియడంతో దాదాపు 25 మంది వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేకపోయారు. సమయానికి కార్యాలయానికి చేరుకోలేకపోవడంతో వారు నిరాశగా వెనుదిరగాల్సి వచ్చింది. ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశమైంది. మిగతాది 2లో...

## ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్

**నవంబర్ 3న పోలింగ్.. 5న ఓట్ల లెక్కింపు**

**నేటి నుంచి ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం..**

**23 వరకు నామినేషన్ల దాఖలు**

**అమరావతి: అక్టోబర్ 18:** ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధుల ఎంపికకు సంబంధించి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు షెడ్యూల్ ఖరారు చేసినట్లు వెల్లడించాయి. అక్టోబర్ 19న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సమాచారం.

మిగతాది 2లో...

## సీఈసీ ఎంపిక కు మద్దతిచ్చి తప్పు చేశాం

### గవర్నర్‌ను కలిసిన జగన్

### ఈసీలో సంస్కరణలు అనివార్యం

**కమిషనర్ల నియామకపు ప్రక్రియ మారాలి**

**స్వయం ప్రతిపత్తి ఉంటేనే ప్రజాస్వామ్య మనుగడ: జగన్**

**టీడీపీ అరాచకాల్ని ఆపండి గవర్నర్, ఎస్ఈసీలకువైసీపీ అధినేత ఫిర్యాదు**

**అమరావతి, అక్టోబర్ 18:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను కోరారు. ఆదివారం ఆయన రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార కూటమి అప్రజాస్వామిక పద్ధతులకు పాల్పడుతోందని, ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని గవర్నర్‌కు ఫిర్యాదు మిగతాది 2లో...

# వైసీపీ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

(మొదటి పేజి తరువాయి)

న్యాయస్థానం తిరస్కరించింది. వివరాల్లోకి వెళితే, నామినేషన్ల స్వీకరణకు నిర్దేశించిన గడువు ఇప్పటికే ముగిసిపోయిందని, అందువల్ల ఈ పిటిషన్ విచారణకు అర్హత కోల్పోయిందని (నిరర్థకం) హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత తాము సాధారణంగా జోక్యం చేసుకోబోమని ఈ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో నామినేషన్ల గడువు పొడిగింపు కోసం వైసీపీ చేసిన ప్రయత్నం విఫలమైంది. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలి రోజైన శుక్రవారం పుంగనూరులో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణలు జరిగాయి. ఈ ఘటనలకు సంబంధించి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో పాటు సుమారు 70 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా, సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి పుంగనూరు పట్టణంలోకి ప్రవేశించకుండా పోలీసులు నోటీసులు కూడా జారీ చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన ఎంపీ మిథున్ రెడ్డి, అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గేది లేదని, అభ్యర్థుల హక్కుల కోసం న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# తప్పు నాదే :జేడీ వాన్స్

(మొదటి పేజి తరువాయి)

లక్ష్యంగా చేసుకుని మాత్రమే అని స్పష్టం చేశారు. భారత్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఆయన ఈ మేరకు వివరణ ఇచ్చారు. సీబీఎస్ నిర్వహించిన ఒక టౌన్‌హాల్ కార్యక్రమంలో జేడీ వాన్స్ మాట్లాడుతూ.. "నా మాటలు సరైనవి కావు, ఆ తప్పు నాదే" అని అంగీకరించారు. అమెరికన్లతో భర్తీ చేయలేని ఉద్యోగాలని చెప్పి, విదేశీ నిపుణులను నియమించుకుంటున్న కంపెనీల గురించే తాను మాట్లాడానని వివరించారు. వీసాపై ఆధారపడి పనిచేయడం వల్ల ఉద్యోగులు యాజమాన్యాల చేతిలో శక్తిహీనులుగా మారుతున్నారని, ఉద్యోగం పోతే తమ దేశానికి తిరిగి వెళ్లాల్సి వస్తుందన్న భయంతో వారు ఫిర్యాదు చేయడానికి కూడా సాహసించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ బలహీనతను కంపెనీలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయని వాన్స్ ఆరోపించారు. ఈ నెల ప్రారంభంలో వాన్స్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 'ఇండెంచర్డ్ సర్వెంట్స్' అనే పదం అత్యంత అవమానకరమని, దీని వెనుక బాధాకరమైన చారిత్రక, వలసవాద నేపథ్యం ఉందని భారత్ స్పష్టం చేసింది. భారతీయ నిపుణులు అత్యంత విద్యావంతులని, నైపుణ్యం కలవారని, వారు అమెరికా ఆర్థిక వ్యవస్థకు, ఆవిష్కరణలకు ఎనలేని సేవలందిస్తున్నారని విదేశాంగ శాఖ గుర్తుచేసింది. తరతరాలుగా వలస వచ్చిన వారి వల్లే అమెరికా చరిత్ర రూపుదిద్దుకుందన్న విషయాన్ని కూడా నొక్కి చెప్పింది. కొన్ని ఐటీ సంస్థలను గ్రీన్ కార్డ్ కార్యక్రమం నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సందర్భంగా జేడీ వాన్స్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికన్ ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో తక్కువ జీతాలకు పనిచేసే విదేశీ నిపుణులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.
ఈ వ్యాఖ్యలు భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత నిపుణుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించాయి. తాజాగా వాన్స్ వివరణతో ఈ వివాదం కొంత సద్దుమణిగినట్లు కనిపిస్తోంది.

# నింగినంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

(మొదటి పేజి తరువాయి)

అమరవీరుల స్మారకం నుంచి మంత్రి సీతక్కఆధ్వర్యంలో నిర్వహించిన మహా బతుకమ్మ ర్యాలీలో 700 మంది కళాకారులు, 700 మందికిపైగా మహిళలు పాల్గొనిపండుగకు మరింత వైభవాన్ని తీసుకొచ్చారు. ట్యాంక్‌బండ్పై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మఆటపాటలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వంతెలంగాణ ఆడబిడ్డల సాంస్కృతిక వైభవం, సంప్రదాయాల పరిమళాన్ని చాటి చెప్పిన సద్దుల బతుకమ్మ వేడుకలుట్యాంక్‌బండ్పై పండుగ వాతావరణాన్ని నింపాయి. మహిళల కోలాటాలు, జానపద కళాకారుల ప్రదర్శనలు,బతుకమ్మ పాటలతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. మహిళలతో కలిసి మంత్రి సీతక్క బతుకమ్మ ఆడుతూవేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో రాష్ట్రగవర్నర్ శివప్రతాప్ శుక్లా దంపతులు, మంత్రులు సీతక్క,జూపల్లి కృష్ణారావు, సినీనటులు విజయ్ దేవరకొండ, రష్మికమందన్న పాల్గొని మాట్లాడారు. సినీనటులు విజయ్
దేవరకొండ, రష్మిక మందన్న జంట ప్రత్యేక ఆకర్షణగానిలిచింది. ఈ సందర్భంగా గవర్నర్ శుక్లా మాట్లాడుతూ,ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ స్ఫూర్తితోజలవనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలనిపిలుపునిచ్చారు. వర్షాభావ పరిస్థితులు, ఎల్నినో వంటివాతావరణ పరిణామాల నేపథ్యంలో నీటి విలువనుగుర్తించి, ప్రతి నీటి బొట్టును పొదుపు చేయాలని సూచించారు. నీటి సంక్షోభం ముంచుకొచ్చిన తర్వాత స్పందించడంకంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమ ని స్పష్టం చేశారు. బతుకమ్మ తెలంగాణ వారసత్వానికి,మహిళా శక్తికి, ప్రకృతి పట్ల ప్రజలకున్న ఆరాధనా భావానికిప్రతీకగా నిలుస్తుందన్నారు. తరతరాలుగా ఈ విశిష్ట సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్న మహిళల సృజనాత్మకత, అంకితభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈఏడాది రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదవడంభవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడికి హెచ్చరికగాభావించాలని గవర్నర్ సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, చెరువులను పరిరక్షించడం, భూగర్భ జలాలను పెంపొందించడం వంటిచర్యలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. వ్యవసాయ రంగంలో"నూ అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా స్థానికవాతావరణ పరిస్థితులకు అనుకూలమై న, తక్కువ నీటితోసాగయ్యే పంటలను వేయాలని రైతులకు సూచించారు.

# పండగ పూట ఛార్జీల బాదుడు..

(మొదటి పేజి తరువాయి)ఛార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాధారణ సర్వీసులను తగ్గించి, వాటినే పండగ స్పెషల్ బస్సులుగా చూపిస్తూ అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు సాధారణ టికెట్ ధర రూ. 230 ఉండగా, ఇప్పుడు రూ. 400 వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే మహబూబ్‌నగర్ నుంచి ఎంజీబీఎస్‌కు రూ. 220 ఉన్న టికెట్‌ను రూ. 290కి పైగా పెంచారని తెలిపారు. ఇదేనా మీ ప్రజా పాలన? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అయితే, ఈ ఛార్జీల పెంపు కేవలం పండగ రద్దీ కోసం నడుపుతున్న 7,000 ప్రత్యేక బస్సులకు మాత్రమే వర్తిస్తుందని టీజీఎస్ఆర్టీసీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. సాధారణ సర్వీసుల్లో ఛార్జీలు యథాతథంగానే ఉన్నాయని తెలిపాయి. పండగ సమయంలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చిన తర్వాత బస్సులు ఖాళీగా తిరిగి రావడం వల్ల అయ్యే నిర్వహణ ఖర్చులను భర్తీ చేసేందుకు ఈ 50 శాతం సర్ఛార్జి విధిస్తున్నట్లు అధికారులు వివరిస్తున్నారు. 2003లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు (జీవో ఎంఎస్ నెం. 16) ప్రకారమే ఈ సర్ఛార్జిని వసూలు చేస్తున్నామని, ఇది కొత్త విధానం కాదని టీజీఎస్ఆర్టీసీ చెబుతోంది. అయినప్పటికీ, పండగ వేళ ఛార్జీల పెంపు సరైంది కాదని ప్రతిపక్షాలు విమర్శిస్తుండటంతో ఈ అంశంపై రాజకీయంగా చర్చ మొదలైంది.

# కోల్‌కతా తొక్కిసలాట ఘటన..

(మొదటి పేజి తరువాయి)

ఈ విషాద ఘటన కారణంగా రాష్ట్రంలో తన ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలను అమిత్ షా వాయిదా వేసుకున్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి వెంటరాగా, ఆయన నగరంలోని ఒక ప్రైవేట్ నర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్. రవి, రాష్ట్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ శరద్‌వత్ ముఖర్జీ కూడా గాయపడిన వారిని పరామర్శించారు. ఈ ఘటనపై కోల్‌కతా పోలీసులు వేగంగా స్పందించారు. తొలుత 14 మందిని అదుపులోకి తీసుకోగా, విచారణ అనంతరం పూజా కమిటీ నిర్వాహకులు, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సహా ఏడుగురిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో కమిటీ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు కూడా ఉన్నారు. పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి, హత్యకు సమానం కాని నరహత్య కింద అభియోగాలు నమోదు చేశారు. శనివారం సాయంత్రం ఆకస్మిక వర్షం కురవడంతో భక్తులు భయాందోళనలకు గురయ్యారు. అదే సమయంలో మండపంలో తప్పుడు ప్రకటనలు చేయడంతో గందరగోళం చెలరేగి తొక్కిసలాటకు దారితీసిందని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇరుకైన ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా సిబ్బంది కొరత, గుంపును అదుపు చేయడంలో వైఫల్యం వంటివి కూడా ఈ దుర్ఘటనకు ప్రధాన కారణాలుగా గుర్తించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపేందుకు కలకత్తా హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షల నష్టపరిహారంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు తలా రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించింది.

# బాలీవుడ్ హీరో టైగర్ ష్రాఫ్ పై కాల్పులు..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18:**బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ప్రయాణిస్తున్న కారుపై కాల్పుల ఘటన ముంబైలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఆదివారం సాయంత్రం జుహు ప్రాంతంలో జరిగిన ఈ దాడిలో ఆయన తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఈ ఘటనలో టైగర్ ష్రాఫ్‌కు ఎలాంటి గాయాలు కాలేదని, అయితే ఆయన డ్రైవర్ గాయపడ్డారని ముంబై పోలీసులు ధ్రువీకరించారు. వివరాల్లోకి వెళితే, ఆదివారం సాయంత్రం ఫుట్‌బాల్ ఆడి తన బీఎండబ్ల్యూ కారులో ఇంటికి తిరిగి వస్తుండగా ఈ దాడి జరిగింది. జుహు పోలీస్ స్టేషన్ పరిధిలోని పుష్పా పార్క్ సమీపంలోకి రాగానే, మోటార్‌సైకిల్‌పై వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ఆయన కారును లక్ష్యంగా చేసుకుని మూడు నుంచి ఐదు రౌండ్ల కాల్పులు జరిపారు. ఈ ఘటనలో టైగర్ ష్రాఫ్ సురక్షితంగా ఉండగా, ఆయన కారు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం నానావతి ఆసుపత్రికి తరలించారు. ఈ దాడిలో సమీపంలో ఉన్న ఒక ఆటో డ్రైవర్‌కు కూడా గాయాలైనట్లు సమాచారం. ఘటన గురించి తెలియగానే ముంబై పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. డీసీపీ మోహిత్ గార్గ్ సహా ఉన్నతాధికారులు పరిస్థితిని సమీక్షించారు. టైగర్ ష్రాఫ్ సురక్షితంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. పోలీసులు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని, నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దుండగులను పట్టుకోవడానికి దాదాపు 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఇదిలా ఉండగా, ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు విదేశాల్లో ఉంటున్న గ్యాంగ్‌స్టర్లు అనిల్ పండిట్, హర్మన్ సంధులు సోషల్ మీడియాలో ప్రకటించారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తరఫున ఈ పోస్ట్ పెట్టినట్లు తెలుస్తోంది. సల్మాన్ ఖాన్‌తో పనిచేసే వారిని లక్ష్యంగా చేసుకుంటామని గతంలోనే హెచ్చరించామని, అందులో భాగంగానే ఈ దాడి జరిగిందని వారు పేర్కొన్నట్లు సమాచారం. అయితే, ఈ సోషల్ మీడియా పోస్టును ముంబై పోలీసులు ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు.

# ఫ్రాన్స్‌లో హింసాత్మక నిరసనలు..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18:**
ఫ్రాన్స్‌లో పెరుగుతున్న జీవన వ్యయానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. ఈ ఆందోళనల్లో భాగంగా 143 ఏళ్ల నాటి చారిత్రక లిమోజెస్ టౌన్ హాల్ భవనానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో భవనం చాలా వరకు ధ్వంసమైంది.
ఈ భవనానికి 1873లో నిర్మాణం ప్రారంభం కాగా, 1883లో అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ భవనం ఫ్రాన్స్‌లో చారిత్రక కట్టడంగా గుర్తింపు పొందింది. ముసుగులు ధరించిన కొందరు ఆందోళనకారులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. మంటల కారణంగా భవనం పైకప్పు పూర్తిగా కూలిపోయిందని, బయటి భాగంలో మూడింట రెండొంతులు నాశనమైందని వెల్లడించారు. ఇది దేశ వారసత్వ సంపదకు జరిగిన ఘోర విపత్తు అని స్థానిక ప్రిఫెక్ట్ మారిస్ బరేట్ ఆవేదన వ్యక్తం చేశారు. దుండగులు ఉద్దేశపూర్వకంగానే ఈ దాడికి పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న జీవన వ్యయం, పాఠశాలల్లో పరిస్థితులకు వ్యతిరేకంగా లక్షలాది మంది మొదట శాంతియుతంగా ప్రదర్శనలు చేపట్టారు. అయితే, పారిస్‌తో పాటు మార్సెల్, లియోన్, లిల్లే వంటి నగరాల్లోనూ ఈ నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు లూటీలకు, దహనకాండలకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో దేశవ్యాప్తంగా సుమారు 1200 మందిని అదుపులోకి తీసుకున్నామని, 150 మందికి పైగా పోలీసులు గాయపడ్డారని ఫ్రెంచ్ అధికారులు తెలిపారు. ఈ హింసను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తీవ్రంగా ఖండించారు. "మన గణతంత్రంలో హింసకు తావులేదు" అని ఆయన స్పష్టం చేశారు.
ఈ ఘటనపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫ్రాన్స్‌లో నెలకొన్న అశాంతికి వలస విధానాలే కారణమని ఆయన ఆరోపించారు. "వైవిధ్యం, కరుణ పేరుతో పాశ్చాత్య ఉదారవాదులు మూడో ప్రపంచ దేశాలను ఫ్రాన్స్ వంటి దేశాల్లోకి దిగుమతి చేసుకున్నారు. కానీ, వారిని కలుపుకుపోవడం వంటి ప్రాథమిక ప్రశ్నలను విస్మరించారు" అని వ్యాఖ్యానించారు.
మరిన్ని చారిత్రక కట్టడాలు కాలిపోకముందే ఫ్రాన్స్ ఈ ఆందోళనలను ఆపాలని, అమెరికాలో కాంగ్రెస్ డెమోక్రాట్లు కోరుకుంటున్న భవిష్యత్తు ఇదేనని ఆయన హెచ్చరించారు.

# ముగిసిన నామినేషన్లు

(మొదటి పేజి తరువాయి)

నామినేషన్ల పర్వం ముగియడంతో ఎన్నికల సంఘం తదుపరి ప్రక్రియపై దృష్టి సారించింది. షెడ్యూల్ ప్రకారం, రేపు (అక్టోబర్ 19) నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 21 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. ఉపసంహరణల గడువు ముగిసిన తర్వాత బరిలో నిలిచే తుది అభ్యర్థులపై స్పష్టత రానుంది. అక్టోబర్ 28న పోలింగ్ జరగనుండగా, అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.

**విజయవాడ మేయర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వంగవీటి రాధా**

జనసేన నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ (వంగవీటి రాధా) విజయవాడ మేయర్ బరిలో నిలిచారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ఆయన ఇవాళ తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి తన కార్యాలయం నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా వంగవీటి రాధా మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ, జనసేన, బీజేపీల పూర్తి ఆమోదంతోనే తాను పోటీ చేస్తున్నానని తెలిపారు. కూటమి మద్దతుతో తన విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, నగర ఎమ్మెల్యేల సహకారంతో విజయవాడను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దివంగత కాపు నాయకుడు వంగవీటి మోహనరంగా కుమారుడైన రాధా, గతంలో కాంగ్రెస్, ప్రజారాజ్యం, వైఎస్సీపీ, టీడీపీ వంటి పార్టీలలో పనిచేసి ఇటీవలే జనసేన పార్టీలో చేరారు. రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విజయవాడ మేయర్ పోరు ఆసక్తికరంగా మారింది.

# ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్

(మొదటి పేజి తరువాయి)

ఈ ఎన్నికలతో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ సందడి మరింత పెరగనుంది.

**23 వరకు నామినేషన్ల దాఖలు**

ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ వరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. అక్టోబర్ 24న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. తిరస్కరణకు గురైన నామినేషన్లపై అక్టోబర్ 25న అప్పీలు చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నారు. అక్టోబర్ 26న అప్పీళ్ల పరిష్కారం అనంతరం, అక్టోబర్ 27న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియనుంది. అదే రోజు పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా వెల్లడించే అవకాశం ఉంది.

**నవంబర్ 3న పోలింగ్**

ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు నవంబర్ 3న పోలింగ్ నిర్వహించనున్నట్లు షెడ్యూల్‌లో పేర్కొన్నట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. అవసరమైన చోట రీపోలింగ్ నిర్వహించేందుకు నవంబర్ 4వ తేదీని కేటాయించినట్లు సమాచారం. నవంబర్ 5న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు.

**గ్రామీణ రాజకీయాల్లో పెరగనున్న వేడి**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీల బలాబలాలను అంచనా వేసేందుకు కీలకంగా మారనున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారే అవకాశం ఉంది. అభ్యర్థుల ఎంపిక, స్థానిక నాయకుల ప్రభావం, సామాజిక సమీకరణాలు, గ్రామీణ సమస్యలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపనున్నాయి.

**అభ్యర్థులకు కీలకమైన రోజులు**

నామినేషన్ల దాఖలుకు తక్కువ వ్యవధి ఉండటంతో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు అవసరమైన పత్రాలు, కుల ధ్రువీకరణ పత్రాలు, ఇతర ఎన్నికల సంబంధిత ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది.

# సీఈసీ ఎంపిక కు మద్దతిచ్చి తప్పు చేశాం

(మొదటి పేజి తరువాయి)

చేశారు. సమావేశం అనంతరం జగన్ మీడియాలో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంతటి అప్రజాస్వామిక వాతావరణాన్ని తానెప్పుడూ చూడలేదని అన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం కేంద్ర బలగాల పర్యవేక్షణలో, సీసీటీవీ కెమెరాల నిఘాలో జరిపేలా చూడాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. వైసీపీ అభ్యర్థులను నామినేషన్ కేంద్రాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, అదే సమయంలో టీడీపీ మద్దతుదారులను లోపలికి అనుమతించి దాడులు చేయిస్తున్నారని గవర్నర్‌కు వివరించినట్లు చెప్పారు. ఈ అరాచకాలకు పోలీసులు కూడా అధికారపక్షానికే మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని, మరో 19 చోట్ల కేవలం 36 శాతం నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో 8 ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చించివేశారని తెలిపారు. పులివెందులలో 36 వార్డులకు గాను కేవలం 19 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద వైసీపీ ఎంపీలు అవినాశ్ రెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి పట్ల వ్యవహరించిన తీరు, అభ్యర్థులపై పోలీసుల కాల్పులు, తప్పుడు కేసులు బనాయించడం వంటి అంశాలను కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. క్రియాశీలకంగా ఉన్న వైసీపీ కార్యకర్తలను భయపెట్టేందుకు బైండోవర్ కేసుల కుట్ర జరుగుతోందని జగన్ ఆరోపించారు. "ఓటమి భయంతోనే చంద్రబాబు ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారు. పోటీ చేయాలనుకునేవారికి అవకాశం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. దీనిపై న్యాయపరమైన మార్గాలతో సహా అన్ని అవకాశాలను అన్వేషిస్తాం" అని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు ధైర్యంగా పోరాడాలని, త్వరలోనే పరిస్థితులు మారతాయని ఆయన పిలుపునిచ్చారు.

**ఈసీల నియామకంపై తప్పుచేశాం:**
**పశ్చాత్తాపం వ్యక్తం చేసిన జగన్**

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర కమిషనర్ల నియామకం కోసం కేంద్ర ప్రభుత్వం 2023లో తీసుకొచ్చిన చట్టానికి అప్పట్లో మద్దతివ్వడం తాము చేసిన పెద్ద తప్పిదమని, అందుకు ఇప్పుడు చింతిస్తున్నామని జగన్ విచారం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పార్టీయే ఎన్నికల కమిషనర్లను నియమించే ప్రక్రియను నియంత్రించకూడదని, ఈ విధానంపై ఇప్పుడు పశ్చాత్తాపం చెందుతున్నామని ఆయన అన్నారు. అంతకుముందు ఎస్ఈసీ అనిల్ పునేఠాను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అయినా, రాష్ట్రంలో అయినా ఎన్నికల కమిషనర్లను అధికార పార్టీ నామినేట్ చేయకూడదని జగన్ స్పష్టం చేశారు. "గతంలో కేంద్రంలో అధికార పార్టీయే ఎన్నికల కమిషనర్‌ను నామినేట్ చేసే విధానానికి వైసీపీ మద్దతు ఇచ్చింది. కానీ ఆ రోజు మేము చేసిన తప్పుకు ఇప్పుడు బాధపడుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు. "పరీక్ష రాసే విద్యార్థే తనకు ఇన్విజిలేటర్‌ను నియమించుకున్నట్లుగా ఈ విధానం ఉంది. ఎంత నిజాయతీపరుడైన అధికారి అయినా, నియామకం నిష్పక్షపాతంగా జరగనప్పుడు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని జగన్ అభిప్రాయపడ్డారు.
ప్రస్తుత నియామక పద్ధతిలో లోపాలున్నాయని జగన్ వివరించారు. ఈ విధానంలో ప్రధానమంత్రి, ఆయన నామినేట్ చేసిన మరో మంత్రికి రెండు ఓట్లు, ప్రతిపక్ష నేతకు ఒక ఓటు ఉంటుందని, దీంతో ప్రభుత్వానికి అనుకూలమైన వ్యక్తే కమిషనర్‌గా నియమితులవుతారని తెలిపారు. ఈ వ్యవస్థలో ఉన్న లోపాన్ని తాము తప్పు చేసిన తర్వాతే గ్రహించామని అన్నారు. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను కాపాడటానికి పాత పద్ధతినే పునరుద్ధరించాలని, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ), ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతతో కూడిన కమిటీ ద్వారానే ఈసీలను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీలో సీజేఐ ఉండటం వల్ల నియామక ప్రక్రియ నిష్పక్షపాతంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.
రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నియామకంలో కూడా ఇదే తరహా సంస్కరణలు తీసుకురావాలని జగన్ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లేదా టీడీపీ ప్రభుత్వం ఎస్ఈసీని నియమించకూడదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అధికార టీడీపీ కూటమి అడ్డుకుంటోందని ఆరోపిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాను కలిసి ఫిర్యాదు చేసిన అనంతరం జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ఎస్ఈసీని ముఖ్యమంత్రి చంద్రబాబే నియమించారని, ఆయన ఆదేశాల మేరకే ఎస్ఈసీ పనిచేస్తున్నారని జగన్ ఆరోపించారు

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
సోమవారం,
అక్టోబర్ 19, 2026



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి గడువుతో కూడిన కార్యాచరణ చేపట్టాలి

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రతినిధి బృందం**



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 18 :** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం గడువుతో కూడిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ప్రతినిధి బృందం కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ హైదరాబాద్‌కు నామమాత్రపు ధరకు స్థలం కేటాయింపు, జర్నలిస్టులకు హెల్త్ కార్డుల జారీ, ఇళ్ల స్థలాల కేటాయింపు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించడం వంటి ప్రధాన అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లింది. ప్రెస్ క్లబ్ హైదరాబాద్ స్థలానికి సంబంధించిన ఫైల్ తన వద్ద పెండింగ్‌లో ఉందని, దానిని ఒకటి రెండు రోజుల్లో క్లియర్ చేస్తానని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలపై చర్చించి పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. ఈ ప్రతినిధి బృందంలో ప్రెస్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎస్. విజయ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వారికుప్పల, కోశాధికారి రమేష్ వైట్ల, సీనియర్ జర్నలిస్టులు ఆర్. రవికాంత్ రెడ్డి, నేమాని భాస్కర్ పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలను పరిష్కరించండి:ఎస్టీయూ....

**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్.టి యు.) ప్రత్యేక కార్యవర్గ సమావేశం నాగర్ కర్నూలు జిల్లా కేంద్ర భవనంలో జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు అధ్యక్షతన జరిగినది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర పూర్వ అధ్యక్షులు,ఏఐఎస్టిఎఫ్ ఆడిటర్ అయిన ఎం పర్వత్ రెడ్డి హాజరై మాట్లాడినారు. ఎస్టియు ఏర్పడి 80 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జిల్లాలో వైభవోత్సవాలను ఘనంగా నిర్వహించాలి అన్నారు. గతవారం లో జరిగిన 40 దేశాల ప్రతినిధులు హాజరైన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ సమ్మిట్ ఇండోనేషియా రాజధాని జకార్తాలో పాల్గొని వచ్చిన సందర్భంగా వారిని నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఘనంగా సన్మానించడం జరిగింది. నవంబర్ 14వ తేదీన 80 సంవత్సరాల ఉత్సవాలను నిర్వహించ నున్నట్లు జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి యస్. మధుసూదన్ రెడ్డి ప్రకటించారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పిఆర్సి రిపోర్టు తెప్పించాలని, హెల్త్ కార్డ్స్ పూర్తిస్థాయిలో అమలు చేయాలని, వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు కే.రమేష్, డి.ప్రభాకర్, కే.రఘురాం రెడ్డి, జిల్లా నాయకులు కర్ణాకర్ రెడ్డి, సత్యనారాయణ, బాలస్వామి, హనుమంత రెడ్డి, జమీల్ అహ్మద్, మురళి, ప్రవీణ్ కుమార్, నరసింహ, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్, మండల బాధ్యులు శివశంకర్,హుస్సేన్, నారాయణ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి బతుకమ్మ ప్రతీక సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు

- **శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**పటాన్‌చెరు:** పటాన్‌చెరు ప్రాంతంలోని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రకృతితో మమేకమై, పూలను పూజిస్తూ, సమూహంగా బతుకమ్మ ఆడటం తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని, ఐక్యతను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. మహిళలు బతుకమ్మ పాటలు, నృత్యాల ద్వారా తమ సంస్కృతిని తరతరాలకు అందిస్తున్నారని తెలిపారు.శ్రమ సంస్కృతికి, మహిళల ఐక్యతకు బతుకమ్మ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని ఆయన అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. మహిళలను గౌరవిస్తూ, వారి హక్కులను కాపాడుతూ, లింగ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధులు, శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్మికులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు.

## 87వ బ్లాక్‌లో ఘనంగా బతుకమ్మ పండుగ ఉత్సవాలు

**భవిష్యత్ ప్రజా పాలన ప్రతినిధి శేరిలింగంపల్లి:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు

అస్తిత్వానికి ప్రత్యేకగా నిలిచే అత్యంత ప్రముఖమైన పూల పండుగ ఇది ప్రకృతిని పువ్వులను నీటిని ప్రేమించే తెలంగాణ ఆడపడుచుల జరుపుకునే అద్భుతమైన సామాజిక ఉత్సవం. పెత్తర అమావాస్య నుండి దుర్గాష్టమి వరకు వరుసగా తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా ఈ పండుగను జరుపుకుంటారు. అటువంటి సద్దుల బతుకమ్మ పండుగను సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ ఫేస్ 2 లోని 87 వ బ్లాక్ వాసులు వారి బ్లాక్ ప్రాంగణం ముందు ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే తంగేడు గునుగు బంతి చామంతి, గుమ్మడి మందార మొదలగు పూల తో బతుకమ్మ ను పేర్చి ఘనంగా పూజలు జరిపారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో, గౌరమ్మ, మొదలగు భక్తి పాటలతో 87వ బ్లాక్ ప్రాంగణం మొత్తం భక్తి మయమైంది మహిళలు అందరూ కలిసి సాంప్రదాయ బద్దంగా బతుకమ్మ వేడుకను ఘనంగా జరిపి బతుకమ్మ ఆశీస్సులు తీసుకున్నారు.

# మోకాళ్లపై కూర్చొని NHM ఉద్యోగుల నిరసన

- **నాగర్‌కర్నూల్‌లో ఆరో రోజుకు చేరిన నిరవధిక సమ్మె.. డిమాండ్ల పరిష్కారానికి ఉద్యోగుల విజ్ఞప్తి**

**నాగర్‌కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) పరిధిలో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్‌లోని సమ్మె శిబిరం వద్ద NHM జాయింట్ యాక్షన్ కమిటీ (JAC) ఆధ్వర్యంలో ఉద్యోగులు మోకాళ్లపై కూర్చొని వినూత్న రీతిలో శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ప్రధాన డిమాండ్ల సాధనకు పట్టుదల**

ఏళ్లుగా ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలందిస్తున్న NHM ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని JAC నాయకులు కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయడంతోపాటు 180 రోజుల ప్రసూతి సెలవులు కల్పించాలని, ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

**న్యాయం జరిగే వరకు పోరాటం**

"మోకాళ్లపై మా నిరసన.. న్యాయం జరిగే వరకు మా పోరాటం" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో చీఎవీ జీఏసీ జిల్లా అధ్యక్షుడు డా. బాలకృష్ణ, జనరల్ సెక్రటరీ దామగట్ల కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్ బాషా, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ డా. జగన్, కల్చరల్ సెక్రటరీ డా. రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ భీముడు, కోశాధికారి ప్రవీణ్‌తో పాటు పలువురు చీఎవీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేయాలి

- **దేవరకొండ నియోజకవర్గంలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు మంజూరు చేయాలని మంత్రి అజారుద్దీన్‌ను కోరిన ఎమ్మెల్యే బాలునాయక్**

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి :** దేవరకొండ నియోజకవర్గంలోని ముస్లిం, క్రైస్తవ మైనారిటీల సామాజిక, సాంస్కృతిక అవసరాలను తీర్చేందుకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదివారం మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

**నాలుగు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు**

దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనారిటీల కోసం దేవరకొండ, చింతపల్లి, డిండి ప్రాంతాల్లో ఒక్కో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.50 లక్షల చొప్పున మొత్తం రూ.1.50 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా దేవరకొండలో క్రైస్తవ మైనారిటీల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.75 లక్షలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నాలుగు నిర్మాణాలకు కలిపి మొత్తం రూ. 2.25 కోట్ల నిధులు అవసరమవుతాయని వివరించారు. మైనారిటీ వర్గాల ప్రజలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడానికి, విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహించడానికి కమ్యూనిటీ హాళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే బాలునాయక్ పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో తగిన వసతులు కల్పించడం ద్వారా మైనారిటీ వర్గాల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించవచ్చని వివరించారు. దేవరకొండ నియోజకవర్గంలోని మైనారిటీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదిత కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా త్వరితగతిన మంజూరు చేసి, నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను ఎమ్మెల్యే బాలునాయక్ కోరారు.

## రాఘవేంద్ర కాలనీలో శివశక్తి యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపిణీ...

- **దుర్గామాత దగ్గర భవాని మాతలచే అభిషేక పూజలు, భజనలు...**

**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్:** జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో శివశక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారి ముందు శరణ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నాడు దుర్గ అమ్మవారికి భవాని మాతల అభిషేక పూజలు, భజనలు శాస్త్రోక్తంగా ప్రధాన అర్చకులు గవ్వ మఠం విజయ్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.దుర్గా అమ్మవారికి కాలనీలోని మహిళలు సమర్పించిన ఓడిబియ్యాన్ని శివశక్తి యూత్ ఆధ్వర్యంలో భవాని మాతలకు,కాలనీ మరియు ఇతరులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వివిధ కాలనీ లకు చెందిన భవాని దీక్షాపరులు దుర్గా అమ్మవారి ముందు ప్రత్యేకంగా భజనలు కీర్తనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శరన్నవరాత్రులలో అమ్మవారిని పూజించిన వారికి అమ్మవారి కృపా కటాక్షాలు విశేషంగా ఉంటాయని గవ్వమటం విజయ్ కుమార్ శాస్త్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో శివశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు చిన్నారులు భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన మనీషా అనంత్ రెడ్డికి ఘన సత్కారం

- **చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో మనీషా అనంత్ రెడ్డికి సత్కారం**



**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 18 । చేవెళ్ల నియోజకవర్గం :** హైకోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన మనీషా అనంత్ రెడ్డిని చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ఘనంగా సత్కరించారు. మహాలింగాపురం గ్రామంలోని ఆమె నివాసంలో మనీషా అనంత్ రెడ్డిని కలిసిన వెంకటేష్ శాలువాతో సన్మానించి, భగవద్గీత పుస్తకాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. న్యాయం, ధర్మం, సత్యం వంటి విలువలను న్యాయప్రస్థానంలో పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ చిన్న వయసులోనే కష్టపడి చదివి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం గర్వకారణమని, ముఖ్యంగా మహిళలకు, బీసీ వర్గాల యువతకు మనీషా అనంత్ రెడ్డి స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. విద్యతో మహిళలు ఉన్నత పదవులను సాధించగలరని ఆమె నిరూపించారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ బడుగు, బలహీన వర్గాలకు న్యాయం అందించాలని ఆకాంక్షించారు. ధర్మాన్ని కాపాడుతూ రాజ్యాంగ విలువలకు అనుగుణంగా న్యాయాన్ని అందించాలనే ఉద్దేశంతో భగవద్గీతను బహూకరించినట్లు తెలిపారు. మనీషా అనంత్ రెడ్డి మాట్లాడుతూ తనను కలిసి సత్కరించిన వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగానికి లోబడి, నిష్పక్షపాతంగా న్యాయం అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆమె ఎంపిక పట్ల చేవెళ్ల నియోజకవర్గంలోని న్యాయవాదులు, బీసీ సంఘాల నాయకులు, యువత హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట రామ్మోహన్ రెడ్డి, పలువురు బీసీ సంఘం నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి వినతిపత్రాన్ని అందివ్వడానికి సకాలంలో చేరుకోగలరు

**మేడ్చల్ మల్కాజ్గిరి:** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి వినతిపత్రాన్ని అందివ్వడానికి సకాలంలో చేరుకోగలరు

**విషయం:** డంపింగ్ యార్డు ఎత్తివేతకై సహకరించమని విజ్ఞప్తి.
తేదీ:
19-10-2026.,
సోమవారం రోజు
**సమయం:** ఉదయం 8 గంటలకు
**స్థలం:** సైనిక పూరి చౌరస్తా, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇల్లు (కార్యాలయం).

జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీలోని బాగస్వామ్య సంస్థలకు చెందిన కో కన్వీనర్స్, కమిటీ సభ్యులు సకాలంలో సోమవారం రోజున పైన తెలిపిన చిరునామాకు చేరుకోగలరు.
ఉద్యమ అబినందనలతో..
**చైర్మన్:** షేక్ షావ,
**కన్వీనర్:** ఉమామహేష్

## ఎంపీ వద్దిరాజు మాజీ ఎమ్మెల్యేలు దాస్యం, నన్నపనేనిలతో కలిసి
# శ్రీ భద్రకాళీ అమ్మ వారి ఆలయ సందర్శన

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 18 :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ తదితరులు ఆదివారం ఓరుగల్లు (వరంగల్)లోని కాకతీయుల కాలం నాటి చారిత్రక పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళీ అమ్మ వారి ఆలయాన్ని సందర్శించారు. దసరా నవ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా అమ్మ వారిని దర్శించుకునేందుకు విచ్చేసిన రవిచంద్ర,వినయ్ భాస్కర్,నరేందర్,కూసం శ్రీనివాసులుకు ఆలయ కమిటీ సభ్యులు,వేద పండితులు మేళతాళాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు భక్తిప్రపత్తులతో భద్రకాళీ అమ్మ వారిని దర్శించుకుని తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు వద్దిరాజు, దాస్యం,నన్నపనేని,కూసంలను శాలువాలతో సత్కరించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు బహుకరించారు, ఆశీర్వచనాలు పలికారు.

# చిలుకానగర్ ముస్లిం స్మశాన వాటికలో అడ్ హక్ కమిటీ ఆధ్వర్యంలో

- గడ్డి, చెట్ల తొలగింపు.. డ్రైనేజీ సమస్యకు తాత్కాలిక పరిష్కారం

**ఉప్పల్, అక్టోబర్ 18(భవిష్యత్ ప్రజాపాలన):** చిలుకానగర్‌లోని ముస్లిం స్మశాన వాటికలో గడ్డి, చెట్లు విపరీతంగా పెరిగి, నడవడానికి కూడా దారి లేని పరిస్థితి ఏర్పడింది. దీంతో స్పందించిన చిలుకానగర్ ముస్లిం అదహక్ కమిటీ సభ్యులు ఆదివారం స్వచ్ఛందంగా పారిశుధ్య పనులు చేపట్టారు. స్మశాన వాటికలో పెరిగిన గడ్డి, చెట్లను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. అంతేకాకుండా గత కొన్ని రోజులుగా ఇబ్బందులకు గురిచేస్తున్న డ్రైనేజీ సమస్యను సైతం తాత్కాలికంగా పరిష్కరించుకున్నారు. స్మశాన వాటికలో పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మజీద్ ఖాన్, మహమ్మద్ చికెన్, డి. హసన్, ఫరీద్,సద్దాం, అలీమ్, నబీ, రసూల్, నవాజ్, మెహబూబ్, షాకీర్, సమి తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 18 । చేవెళ్ల నియోజకవర్గం :** రావులపల్లి రోడ్డు పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పరిశీలించారు. రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు పనుల పురోగతిని పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీ చేయడంపై రావులపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకల్లో సౌకర్యం కలుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల పీఏసీఎస్ చైర్మన్ బొల్లారం వెంకటరెడ్డి, రావులపల్లి కలాన్ సర్పంచ్ సువర్ణ కృష్ణమూర్తి, వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ బొజ్జ సరిత వెంకట్ రెడ్డి,ఆలం ఖాన్, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు సుప్రజా శ్రీకాంత్ రెడ్డి, మీనా మల్లేష్, ఉత్తరపల్లి ప్రభాకర్, పట్నం శ్రీనివాస్ (రాజు), గద్దె సురేష్, అమ్జాద్, సభ్యురాలు సునీత, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం గెలవాలి.. మానవత్వం వెల్లివిరియాలి..
# ప్రతి ఇంటా విజయదశమి వెలుగులు నిండాలి

- **దుర్గామాత ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలి**
- **ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు.. యువతకు విజయాలు.. ప్రతి కుటుంబానికి సిరిసంపదలు కలగాలి**
- **తెలంగాణ ప్రజలందరికీ బంజారా సేవాదళ్ తెలంగాణ ప్రతినిధి సురేష్ నాయక్ ఇస్లావత్ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా:** చెడుపై మంచి సాధించిన విజయం దసరా.. చీకటిని తొలగించి వెలుగులు నింపే పండుగ దసరా.. మనసుల్లో మంచితనాన్ని, మనుషుల మధ్య మానవత్వాన్ని చాటిచెప్పే మహోన్నత పర్వదినం విజయదశమి అని బంజారా సేవాదళ్ తెలంగాణ ప్రతినిధి సురేష్ నాయక్ ఇస్లావత్ పేర్కొన్నారు. దుర్గాష్టమి, విజయదశమి పర్వదినాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గామాత కరుణాకటాక్షాలతో ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు చిగురించాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు మనకు ధైర్యాన్ని ఇవ్వాలి.. విజయదశమి సందేశం మనలో మంచితనాన్ని పెంచాలి.. పండుగ ఆనందం ప్రతి గడపకూ చేరాలి.. తెలంగాణ ప్రగతి ప్రతి కుటుంబానికీ అందాలి అనే సందేశంతో ప్రజలందరూ ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దసరా పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ధర్మం, ధైర్యం, న్యాయం, సత్యం ఎప్పటికైనా విజయాన్ని సాధిస్తాయనే గొప్ప సందేశాన్ని అందిస్తుందని తెలిపారు. దుర్గామాత మహిషాసురుడిపై సాధించిన విజయాన్ని స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ తమలోని అసూయ, ద్వేషం, అహంకారం, అన్యాయం వంటి చెడు లక్షణాలను విడిచిపెట్టి ప్రేమ, సేవ, కరుణ, మానవత్వం వంటి సద్గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ సుభిక్షంగా వర్ధిల్లాలని, రైతుల పొలాలు పచ్చని పంటలతో కళకళలాడాలని, యువతకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు లభించాలని, మహిళలు ఆత్మగౌరవంతో అన్ని రంగాల్లో ముందంజ వేయాలని ఆకాంక్షించారు. పేదలు, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నిండాలని, ప్రతి ఇంటా సంతోషం, ప్రతి హృదయంలో ఆశ, ప్రతి అడుగులో విజయం ఉండాలని దుర్గామాతను ప్రార్థించారు. బంజారా సమాజంతో పాటు తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో ముందుకు సాగుతూ విద్య, సామాజిక చైతన్యం, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సురేష్ నాయక్ ఇస్లావత్ పిలుపునిచ్చారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు గొప్ప వారసత్వాన్ని అందించాలని, పండుగల సందర్భంగా పేదలకు తోడ్పడుతూ ఆప్యాయతను పంచుకోవాలని తెలిపారు. పండుగ అంటే ఇంటిని అలంకరించడం మాత్రమే కాదు.. మనసును మంచితనంతో అలంకరించడం. విజయదశమి అంటే విజయాన్ని కోరుకోవడం మాత్రమే కాదు.. ధర్మం వైపు నిలబడి విజయాన్ని సాధించడం. అమ్మవారిని పూజించడం మాత్రమే కాదు.. ప్రతి మహిళను గౌరవించడం, **ప్రతి మనిషిలో మానవత్వాన్ని గుర్తించడం** అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల మధ్య ఐక్యత మరింత బలపడాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో పయనించాలని సురేష్ నాయక్ ఇస్లావత్ కోరారు. దుర్గామాత దీవెనలు ప్రతి ఇంటికి రక్షణ కావాలి.. విజయదశమి ప్రతి జీవితానికి విజయసోపానం కావాలి.. తెలంగాణ నేల సిరిసంపదలతో కళకళలాడాలి.. ప్రజలందరి ముఖాల్లో చిరునవ్వులు శాశ్వతంగా నిలవాలి. అని ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

**దసరా ప్రత్యేక సందేశం**

ధర్మమే మన బలం.. ఐక్యతే మన శక్తి.. మానవత్వమే మన మార్గం.. ప్రజల సంక్షేమమే మన లక్ష్యం. చెడును జయించే ధైర్యం మనలో ఉండాలి.. కష్టాలను అధిగమించే సంకల్పం మనలో కలగాలి.. ఎదుటివారి కన్నీటిని తుడిచే కరుణ మన హృదయంలో నిలవాలి.. ప్రతి ఒక్కరి అభ్యున్నతిని కోరే విశాల హృదయం మనకు సొంతం కావాలి. అప్పుడే దసరా పండుగకు నిజమైన అర్థం చేకూరుతుంది. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం, ప్రతి కుటుంబంలో అభివృద్ధి, ప్రతి హృదయంలో శాంతి, తెలంగాణ రాష్ట్రంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు.

# బంజారా జాతి ఆత్మగౌరవానికి ప్రతీక మహనీయుల విగ్రహాలు



- **ముజాహిద్‌పూర్‌లో ఘనంగా దాస్యా నాయక్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం**
- **బంజారా సేవాదళ్ నాయకుల పాల్గొనడం.. మహనీయుడికి ఘన నివాళులు**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా:** వికారాబాద్ జిల్లా, కుల్కచర్ల: బంజారా జాతి చరిత్రకు, ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్‌పూర్ పరిధిలోని దాస్యా నాయక్ తాండాలో ఆదివారం నిర్వహించిన కీ.శే. దాస్యా నాయక్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది. బంజారా జాతి గర్వకారణంగా నిలిచిన దాస్యా నాయక్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో బంజారా సేవాదళ్ నాయకులు పాల్గొని మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బంజారా సేవాదళ్ నాయకులు దాస్యా నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. బంజారా జాతి పూర్వీకుల త్యాగాలను, వారి పోరాట స్ఫూర్తిని, సమాజం కోసం వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. మహనీయుల చరిత్రను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, వారి విగ్రహాల ద్వారా సమాజంలో స్ఫూర్తిని నింపుతూ భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

**బంజారా సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడికి ఘన సన్మానం**

మహోత్సవంలో భాగంగా బంజారా సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నేనావత్ అజయ్ నాయక్‌ను నాయకులు పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. బంజారా సమాజ ఐక్యత, ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ, సంస్కృతి సంప్రదాయాల కొనసాగింపునకు సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నాయకులు వివరించారు. దాస్యా నాయక్ వంటి మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠాపన సమాజంలో చారిత్రక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు, యువతలో తమ మూలాల పట్ల గౌరవాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. పూర్వీకుల చరిత్రను తెలుసుకోవడం, వారి ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేయవచ్చని తెలిపారు.

**సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు సమష్టి కృషి**

ఈ కార్యక్రమంలో బంజారా సేవాదళ్ నాయకులు రఘురాం రాథోడ్, హన్మా నాయక్, సురేష్ నాయక్ ఇస్లావత్, హన్మంతు నాయక్, రవి నాయక్, తారాసింగ్ నాయక్, బాలస్వామి గౌడ్, కిషన్ మహారాజ్, లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్, పాప్యా నాయక్, ప్రభాస్ నాయక్, రాజు, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు. నాయకులంతా కలిసి మహనీయుడు దాస్యా నాయక్ విగ్రహానికి నివాళులర్పించి, బంజారా సమాజ ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బంజారా జాతికి ప్రత్యేకమైన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయని, వాటిని కాపాడుకుంటూ రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సమాజంలోని యువత తమ పూర్వీకుల చరిత్రను తెలుసుకోవాలని, వారి సేవలను ఆదర్శంగా తీసుకొని సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బంజారా సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడం, జాతి ఆత్మగౌరవాన్ని కాపాడటం, సంప్రదాయాలను నిలబెట్టడం, సామాజిక హక్కుల పరిరక్షణ కోసం బంజారా సేవాదళ్ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యాన్ని పెంచడంతో పాటు, మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దోహదపడతాయని తెలిపారు.

**మహనీయుల చరిత్రే భావితరాలకు మార్గదర్శకం**

మన పూర్వీకుల త్యాగాలు, వారి సేవలు, మన సంస్కృతి సంప్రదాయాలే బంజారా జాతికి నిజమైన సంపద. మహనీయుల విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా వారి చరిత్రను స్మరించుకోవడమే కాకుండా, వారి ఆశయాలను మన జీవితాల్లో ఆచరించాలి. బంజారా జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, సమాజ ఐక్యతను బలోపేతం చేసి, మన సంస్కృతిని భావితరాలకు అందించడం మనందరి బాధ్యత" అని నాయకులు పేర్కొన్నారు.మొత్తంగా ముజాహిద్‌పూర్‌లో నిర్వహించిన దాస్యా నాయక్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం బంజారా జాతి చరిత్రను స్మరించుకునే, మహనీయుల సేవలను గౌరవించే, సామాజిక ఐక్యతను చాటిచెప్పే కార్యక్రమంగా నిలిచింది.

ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, బంజారా జాతి వారసత్వం, సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినివ్వాలని నాయకులు ఆకాంక్షించారు.

# తెలంగాణ సంపద ప్రజల సంక్షేమానికే వినియోగించాలి

- **అవినీతి, భూదోపిడీ ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి**
- **ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, స్వయంపాలన లక్ష్యాలను కాపాడాలి**
- **మాజీ ఎంపీ, మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత ధరావత్ రవీంద్ర నాయక్**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా:** తెలంగాణ రాష్ట్రం ప్రజల పోరాటాలు, త్యాగాలు, ఆత్మగౌరవ ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిందని మాజీ ఎంపీ, మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత ధరావత్ రవీంద్ర నాయక్ అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలతో పాటు సామాజిక న్యాయం, స్వయంపాలన సాధించాలనే ప్రజల ఆశయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర సంపద ప్రజల సంక్షేమానికి ఉపయోగపడాలని, అవినీతి, భూదోపిడీకి సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, తప్పులు నిర్ధారణైతే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత పాలనలో ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని ధరావత్ రవీంద్ర నాయక్ సూచించారు. అక్రమ సంపాదన, భూ ఆక్రమణలకు సంబంధించి ఆధారాలతో విచారణ జరిపి, చట్టవిరుద్ధంగా సంపాదించిన ఆస్తులు ఉన్నట్లు తేలితే చట్టబద్ధంగా స్వాధీనం చేసుకుని రాష్ట్రాభివృద్ధికి వినియోగించాలని కోరారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాష్ట్ర వనరులు కొందరికే పరిమితమయ్యే పరిస్థితి రాకూడద న్నారు. తెలంగాణ ఏర్పాటులో ప్రధానంగా నిలిచిన ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, స్వయంపాలన లక్ష్యాలు ప్రతి పౌరుడికి అందినప్పుడే రాష్ట్ర సాధనకు నిజమైన సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. పేదలు, రైతులు, నిరుద్యోగులు, గిరిజనులకు సమాన అవకాశాలు కల్పించాలని, విద్య, వైద్యం, ఉపాధి, సాగునీరు, తాగునీటి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజాధనం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ఉపయోగపడాలని స్పష్టం చేశారు.

**కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు**

ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని ధరావత్ రవీంద్ర నాయక్ కోరారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని ఆదుకునే ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచి, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని సూచించారు. రాష్ట్ర వనరులను సమర్థంగా వినియోగిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యంగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

**గిరిజన హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి**

తెలంగాణలో గిరిజనులు సహా అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, సమాన అవకాశాలు అందాలని ధరావత్ రవీంద్ర నాయక్ ఆకాంక్షించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి, భూమి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సామాజిక న్యాయం మాటలకే పరిమితం కాకుండా ప్రభుత్వ విధానాలు,అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతిఫలించాలని అన్నారు. అవినీతి, భూదోపిడీ ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ రాష్ట్ర సంపదను ప్రజల భవిష్యత్తుకు ఉపయోగించాలని సూచించారు.

**తెలంగాణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా గిరిజన సోదరులకు ధరావత్ రవీంద్ర నాయక్ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం విజయం సాధించిన విజయదశమి స్ఫూర్తితో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమిస్తూ, పేదలు, రైతులు, గిరిజనులు, యువతకు మరిన్ని అవకాశాలు అందించే రాష్ట్రంగా ఎదగాలని కోరుకున్నారు.

# ఆలయాల అభివృద్ధికి రూ.2,500 కోట్లు

- భద్రాచలం అభివృద్ధికి రూ.276 కోట్లు..
- బాసర ఆలయానికి రూ.354 కోట్లు
- ప్రజా సంక్షేమమే మా అజెండా..
- ప్రతి కుటుంబం బాగుండటమే లక్ష్యం
- రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు..
- నాచారం ఆలయానికి రూ.44 కోట్లతో రహదారి
- సంక్షేమ పథకాలతో పేదలకు భరోసా
- విద్యార్థుల భవిష్యత్తే.. మన రాష్ట్ర భవిష్యత్తు
- మరో బీటీ రోడ్డు మంజూరుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 18 :** రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం ఏన్కూరు మండలం నాచారంలోని అద్భుత వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఆయన, ఆలయానికి వెళ్లే రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయానికి భవిష్యత్తులో లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రూ.44 కోట్లతో రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రామదాసు నాయక్ పట్టుదలతో ఈ రహదారికి నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. రహదారి నిర్మాణంతో భక్తులకు సౌకర్యం కలగడమే కాకుండా స్థానికంగా వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి సుమారు రూ.2,500 కోట్లతో పనులు చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంతాలు, అక్కడి ఆలయాల అభివృద్ధికి రూ.2,000 కోట్లను ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి రూ.276 కోట్లు, బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.354 కోట్లు కేటాయించినట్లు వివరించారు.

**సంక్షేమ పథకాలతో పేదలకు భరోసా**

ప్రజల కుటుంబ అవసరాలను తీర్చడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం, 71 లక్షల మంది రైతులకు రైతు భరోసా, 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు వడ్డీలేని రుణాలు, అర్హులైన వారికి సామాజిక భద్రత పింఛన్లు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున సాయం అందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

**విద్యార్థుల భవిష్యత్తుకు ప్రత్యేక చర్యలు**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహార పథకం అమలు చేస్తున్నట్లు భట్టి విక్రమార్క చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, వైరా నియోజకవర్గానికి కూడా ఈ పాఠశాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను కూడా




కేటాయించామన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి, ప్రపంచంతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని పేర్కొన్నారు.

**రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు**

రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి సుమారు రూ.90 వేల కోట్లతో పనులు చేపడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. విద్యుత్ డిమాండ్ 20 వేల మెగావాట్లకు పైగా పెరిగినా నిరంతర సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత పదేళ్లలో రాష్ట్రంపై సుమారు రూ.8.20 లక్షల కోట్ల అప్పుల భారం పడిందని, ప్రస్తుతం అసలు, వడ్డీల చెల్లింపులకు ప్రతి నెలా సుమారు రూ.6,600 కోట్లు వెచ్చించాల్సి వస్తోందని పేర్కొన్నారు. అయినప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.

**నీటిని పొదుపుగా వినియోగించాలి**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని భట్టి విక్రమార్క హెచ్చరించారు. తాగునీటితోపాటు పశువులు, పక్షుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించాలని ప్రజలకు సూచించారు. భూగర్భ జలాల పరిస్థితిని గమనించి మోటార్లను వినియోగించాలని రైతులను కోరారు. నీటి పొదుపుపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణుల సూచనలతో ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని పేర్కొన్నారు.

**మరో బీటీ రోడ్డు మంజూరుకు హామీ**

వైరా నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే పలు రహదారులను మంజూరు చేశామని భట్టి విక్రమార్క తెలిపారు. నాచారం గ్రామం నుంచి జూలూరుపాడు మీదుగా తల్లాడ--భద్రాచలం ప్రధాన రహదారిని కలిపేలా గన్నవరం, నాచారం, భద్రతండా ప్రాంతాలకు ఉపయోగపడే మరో బీటీ రహదారిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడం, వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ నేర్పే పాఠాలు..

దసరా.. తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చాటే అతిపెద్ద పండుగ. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. ప్రకృతి ఆరాధనను, సామాజిక ఐక్యతనూ ప్రతిబింబించే వేడుక. ఇవేకాదు.. సద్గుణాలైన ధర్మం, శాంతి, పట్టుదల ఎప్పటికైనా విజయం సాధిస్తాయనే సత్యాన్ని దసరా పండుగ మనకు బోధిస్తుంది. జమ్మి ఇచ్చుకోవడం, అలయ్ బలయ్ చేసుకోవడం లాంటివి బంధాలను కలుపుకొని పోవాలని చెబుతాయి. ఇక జీవనాధారమైన పరికరాలకు కృతజ్ఞతలు చాటే వేడుక.. ఆయుధ పూజ. పాలపిట్ట దర్శనంలో ప్రకృతిని ప్రేమించడం కనిపిస్తే, శమీపూజతో సంస్కృతిని కాపాడుకోవడం అనే గొప్ప సందేశం దాగి ఉంటుంది. అలయ్ బలయ్.. తెలంగాణ సామాజిక ఐక్యతకు ప్రతీక. కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువుల మధ్య ప్రేమానురాగాలను, సద్భావనను పెంపొందించే వేడుక. గతం తాలూకు వైషమ్యాలు పక్కనపెట్టి పండుగనాడు అందరినీ దగ్గరికి తీసుకుంటారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటారు. అలా.. బంధాలను కలుపుకొని పోతారు. అజ్ఞాతవాసానికి వెళ్లే ముందు.. పాండవులు తమ ఆయుధాలను జమ్మి చెట్టుపై దాచిపెడతారు. తిరిగి విజయదశమి రోజున వచ్చి జమ్మి చెట్టుకు పూజ చేసి, ఆయుధాలను

తీసుకుంటారు. అందుకే, దసరా రోజున జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేస్తారు. ఇక తెలంగాణలో జమ్మి ఆకులను 'బంగారం' అని పిలుస్తారు. తమ మధ్య ఆప్యాయతలు, అనుబంధాలు కలకాలం నిలవాలని.. పెద్దల ఆశీర్వాదం తీసుకుంటూ, జమ్మి ఆకులను ఇచ్చిపుచ్చుకుంటారు. పాండవులు 12 ఏండ్ల అజ్ఞాతవాసం పూర్తి చేసుకుని, తిరిగి వచ్చేటప్పుడు శుభసూచకంగా వారికి పాలపిట్ట దర్శనమిచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. ఆ తర్వాతే వారు మహాభారత యుద్ధంలో విజయాన్ని సాధించారు. రావణాసురునిపై యుద్ధానికి వెళ్లే ముందు శ్రీరాముడికి కూడా పాలపిట్ట దర్శనం అయిందట. అందుకే, దసరా రోజున పాలపిట్టను చూస్తే.. ఆ ఏడాదంతా అదృష్టం కలిసొస్తుందని, చేపట్టిన ప్రతి పనిలోనూ విజయం లభిస్తుందని నమ్మకం. ఆయుధపూజ.. దసరా రోజున నిర్వహించే మరో ప్రత్యేక కార్యక్రమం. నిత్య జీవితంలో ఉపయోగించే పరికరాలు, వృత్తికి సంబంధించిన ఆయుధాలు, యంత్రాలు, వాహనాలే మనకు జీవనాధారం. వాటిని దైవంగా భావించి, మనకు ఉపాధి కల్పిస్తున్నందుకు వాటికి కృతజ్ఞతలు తెలపడమే ఈ ఆయుధపూజ ఉద్దేశం. మహిషాసురుడితో తొమ్మిది రోజులు భీకర యుద్ధం చేసిన దుర్గాదేవి.. దశమి రోజున అసురుడిని సంహరించడానికి తన ఆయుధాలన్నింటినీ శక్తిమంతం చేసి పూజించిందని పురాణ కథనం. పండుగ అంటేనే సరికొత్త శోభ, కొత్త ఉత్సాహం. అందులోనూ దసరా నాడు కొత్త వస్త్రాలు ధరించడం మరింత ప్రత్యేకం. కొత్త దుస్తులు సిరి సంపదలకు, సౌభాగ్యానికి సంకేతం. దసరానాడు నూతన వస్త్రాలు ధరించడం వల్ల లక్ష్మీదేవి కటాక్షం కలిగి.. ఇంట్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యం వెల్లివిరుస్తాయని విశ్వాసం.

# చదువుల గుడిలో కార్పొరేట్ రక్తదాహం

## విద్యార్థినుల ప్రాణాలతో ఎంవీఎస్ఆర్ యాజమాన్యం చెలగాటం!

- ప్రజాపాలన అంటే పేదల ప్రాణాలు గాల్లో కలపడమేనా? విద్యాశాఖ, పోలీసుల ప్రేక్షకపాత్రపై సమగ్ర న్యాయ విచారణ జరపాలి!
- బాధిత కుటుంబాలకు చెరొక 1 కోటి పరిహారం చెల్లించాలి- బాధ్యులైన యాజమాన్యంపై హత్య కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలి!

**బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ డిమాండ్**

**రంగారెడ్డి జిల్లా:** రంగారెడ్డి జిల్లా నాదర్‌గుల్‌లోని ఎంవీఎస్ఆర్ (మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ) ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినుల ప్రాణాలను బలిపీఠం ఎక్కించిన ఘోర దుర్ఘటనపై యావత్ తెలంగాణ సమాజం తీవ్ర దిగ్భ్రాంతికి, ఆగ్రహానికి గురవుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువు నేర్పించాల్సిన పవిత్ర విద్యాసంస్థను వాణిజ్య వ్యాపార కేంద్రంగా మార్చి, విద్యార్థుల నుంచి తలకొక 350 వసూలు చేస్తూ దాండియా నైట్ పేరిట నిర్వహించిన ఈవెంట్ ఫలితంగా వనపర్తి జిల్లాకు చెందిన బడుగు, బలహీన వర్గాల ముద్దుబిడ్డ సోనీ ప్రాణాలు కోల్పోవడం, మరో విద్యార్థిని మీనా తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య పోరాడుతుండటం అత్యంత బాధాకరం మరియు ముమ్మాటికీ క్షమించరాని నేరమని ఆయన మండిపడ్డారు. తల్లిదండ్రులు తమ రెక్కలు ముక్కలు చేసుకుని, కూలీనాలీ చేసి దాదాపు 50 లక్షల రూపాయల ఫీజులను కళాశాల యాజమాన్యానికి చెల్లించింది తమ బిడ్డలను ఉన్నత విద్యావంతులుగా చూడటానికే తప్ప, ఇలా శవాలుగా మార్చి శ్మశానానికి పంపడానికా అని డాక్టర్ దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు.

**ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యం & యంత్రాంగం నిర్లక్ష్యంపై డాక్టర్ దాసోజు శ్రవణ్ సంధించిన సూటి ప్రశ్నలు:**

**కమర్షియల్ ఈవెంట్‌కు పర్మిషన్ ఎవరిచ్చారు?** కళాశాల ప్రాంగణంలో 350 ఎంట్రీ టికెట్లు పెట్టి వేలాది మందిని సమీకరించి ఈవెంట్ నిర్వహిస్తుంటే విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి ఏం చేస్తున్నాయని నిలదీశారు. స్వయంగా ముఖ్యమంత్రి గారి పర్యవేక్షణలో ఉండే విద్యాశాఖ ఇలాంటి కమర్షియల్ ఈవెంట్‌లకు అనుమతులు ఇచ్చిందా? ఇస్తే ఆ రాతపూర్వక అనుమతి పత్రాలు ఎక్కడ దాచారు? ఏ పోలీసు అధికారి సంతకం పెట్టి వేలాది మంది విద్యార్థుల ప్రాణాలను గాల్లోకి వదిలేశారు? ఆ పత్రాలను తక్షణమే ప్రజాక్షేత్రంలో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

**కనీస భద్రతా చర్యల ఉల్లంఘన:** వేలాది మంది గుమిగూడిన చోట ఫైర్ సేఫ్టీ లేదు, తొక్కిసలాట నియంత్రణ చర్యలు లేవు, అత్యవసర ప్రాథమిక చికిత్స లేదా కనీసం అంబులెన్స్ సదుపాయం కూడా ఏర్పాటు చేయలేదు. ఇంతటి నేరపూరిత నిర్లక్ష్యం సాగుతుంటే నిఘా పెట్టాల్సిన పోలీస్, మున్సిపల్ విభాగాలు ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గి నిద్రపోయాయని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే: కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలు తుంగలో తొక్కి విద్యను పచ్చి వ్యాపార వినోదంగా మారుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది కేవలం అనుకోకుండా జరిగిన ప్రమాదం కాదు, కచ్చితంగా యాజమాన్యం మరియు అధికారుల కుమ్మక్కుతో జరిగిన హత్యేనని తేల్చిచెప్పారు.

**బాధితుల తరపున డాక్టర్ దాసోజు శ్రవణ్ ప్రధాన డిమాండ్లు:**

**చెరొక 1 కోటి నష్టపరిహారం:** యాజమాన్య నేరపూరిత నిర్లక్ష్యానికి బలైన విద్యార్థిని సోనీ కుటుంబానికి ఎంవీఎస్ఆర్ యాజమాన్య నిధుల నుంచి తక్షణమే 1,00,00,000 (ఒక కోటి రూపాయలు), చావుబతుకుల మధ్య ఉన్న మీనాకు 1,00,00,000 (ఒక కోటి రూపాయలు) పరిహారంగా చెల్లించాలి. అలాగే బాధిత కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వం వెంటనే ఉద్యోగం కల్పించాలి.

**కళాశాల యాజమాన్యం, అధికారులపై నాన్-బెయిలబుల్ క్రిమినల్ కేసులు:** కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఈవెంట్ నిర్వాహకులపై బీఎన్ఎస్ (BNS) కఠిన సెక్షన్ల కింద హత్య కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలి. నిబంధనలు పాటించకుండా అక్రమంగా అనుమతులు ఇచ్చిన అధికారులపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ ప్రాసిక్యూషన్ ప్రారంభించాలి.

**పూర్తి ఉచిత కార్పొరేట్ వైద్యం:** తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న విద్యార్థిని మీనాకు కార్పొరేట్ ఆసుపత్రిలో అయ్యే సమగ్ర వైద్య ఖర్చులను ప్రభుత్వమే అధికారికంగా భరించి,


MVSR ENGINEERING COLLEGE
(UGC AUTONOMOUS INSTITUTION)
(SPONSORED BY MATRUSRI EDUCATION SOCIETY ESTD. 1980)
APPROVED BY AICTE, ACCREDITED BY NBA,NAAC
DEPT OF CSE & CSE-ALLIED
PRESENTS

DANDIYA REGISTRATION

NOTE : ONLY FOR MVSR COLLEGE STUDENTS

DANDIYA EVENT RULES & REGULATIONS

1. This event is strictly open to MVSR Engineering College students only. Students from other colleges are not permitted.
2. A valid college ID card and event pass (ticket) are mandatory for entry.
3. Registration is confirmed only after successful payment verification.
4. Please arrive at the venue on time and follow the instructions given by the organising team.
5. Maintain discipline and respect fellow participants, volunteers, and event staff.
6. Any form of harassment, misbehaviour, or damage to venue property will not be tolerated.
7. Follow the organisers' instructions regarding entry, safety, and the use of the event space.
8. Outside food, prohibited items, and restricted materials are not allowed, subject to the venue's rules.
9. The registration pass is non-transferable unless explicitly permitted by the organisers.
10. No refunds or cancellations are allowed once the payment has been made. Please ensure all details are correct before completing your registration and payment.
11. The organisers reserve the right to deny entry in case of invalid registration, rule violations, or safety concerns.

By registering, participants agree to abide by all the above rules and regulations.

***NO OTHER COLLEGE STUDENTS ARE ALLOWED***

**EARLY BIRD : 299 (LIMITED)
NORMAL PASS: 350

ఆమె పూర్తి ఆరోగ్యంతో కోలుకునే వరకు అన్ని

బాధ్యతలూ వహించాలి.

**ఎంవీఎస్ఆర్ గుర్తింపు రద్దు & హైకోర్టు జడ్జితో విచారణ:** భద్రతా నిబంధనలను కాలరాసిన ఎంవీఎస్ఆర్ కాలేజీ గుర్తింపును రద్దు చేయాలి. ఈ దుర్ఘటన వెనుక ఉన్న అనుమతులు, ఫీజుల దందా మరియు భద్రతా లోపాలపై గౌరవ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలి.

**డాక్టర్ దాసోజు శ్రవణ్ స్పష్టమైన హెచ్చరిక:**

ప్రభుత్వం ఇప్పటికైనా కార్పొరేట్ సంస్థల పక్షాన నిలబడటం మాని, కన్నీరుమున్నీరవుతున్న నిరుపేద విద్యార్థినుల కుటుంబాలకు న్యాయం చేయాలి. మా డిమాండ్లను తక్షణమే నెరవేర్చకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థి, యువజన సంఘాలను కలుపుకుని ఎంవీఎస్ఆర్ కళాశాల ముట్టడితో పాటు సచివాలయం ముందు భారీ ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు.

**తేదీ: 18 అక్టోబర్ 2026**

**స్థలం: తెలంగాణ భవన్, హైదరాబాద్**

## చీజీ బ్రింజాల్ స్లైస్

పెద్ద వంకాయను శుభ్రంగా కడిగి పొడవుగా, మరీ పల్చగా కాకుండా కాస్త మందపాటి ముక్కలుగా తరుక్కోవాలి. టమాటాను కూడా గుండ్రంగా అంత పల్చటి ముక్కలు కాకుండా తరిగి ఉంచుకోవాలి. చీజ్‌ను తురిమి పక్కకు పెట్టుకోవాలి.

**తయారు చేసే విధానం**

పెద్ద వంకాయను శుభ్రంగా కడిగి పొడవుగా, మరీ పల్చగా కాకుండా కాస్త మందపాటి ముక్కలుగా తరుక్కోవాలి. టమాటాను కూడా గుండ్రంగా అంత పల్చటి ముక్కలు కాకుండా తరిగి ఉంచుకోవాలి. చీజ్‌ను తురిమి పక్కకు పెట్టుకోవాలి.

# రామంతపూర్‌లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కంటెస్టెడ్ కార్పొరేటర్ తవిడబోయిన గిరిబాబు

**ఉప్పల్,అక్టోబర్18(భవిష్యత్ ప్రజాపాలన):** రామంతపూర్ లోని ఇంద్రనగర్,త్రినేత్ర యూత్ అసోసియేషన్ దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన ముఖ్యఅతిథిగా పాల్గొన్న తవిడబోయిన గిరిబాబు రామంతపూర్ (కంటెస్టెడ్ కార్పొరేటర్) ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దిటిమల్లయ్య, రామంతపూర్ గంగమ్మ గుడి అధ్యక్షులు పూస సత్తయ్య, కార్యక్రమానిర్వాహకులు కాలనీవాసులు ఏర్ప

భాస్కర్, కార్తీక్ రెడ్డి, శివకుమార్ కాలనీవాసులపాల్గొన్నారు.

# షాబాద్‌లో వ్యక్తి ఆత్మహత్య

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 18 । చేవెళ్ల నియోజకవర్గం :** రంగారెడ్డి జిల్లా షాబాద్ గ్రామంలో గడ్డంగుల ముర్గేష్ (32) అనే వ్యక్తి ఉరివేసుకుని మృతి చెందినట్లు సమాచారం. మృతుడు గోపాల్ కుమారుడు కాగా, మదనపల్లి, పాలమాకుల ప్రాంతానికి చెందినవాడని, కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడని తెలిసింది. ప్రస్తుతం షాబాద్ గ్రామంలో నివసిస్తున్న ముర్గేష్ కుటుంబ సంబంధిత సమస్యల కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# వాడవాడలా మహిళల ఆట పాటలతో...
## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 18 :** నగరంలోని సద్దుల బతుకమ్మ వేడుకలు

శనివారం వాడవాడలా ఘనంగా జరిగాయి. ఎంగిలి పూల బతుకమ్మ తో ప్రారంభమైన బతుకమ్మ పండుగ వేడుకలు సద్దుల బతుకమ్మ తో ముగిశాయి. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. మహిళలు ఆనందోత్సాహాలతో ఆట పాటలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజుల తెలంగాణ అడపడుచుల పూల పండుగ ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వాడవాడలా ఉత్సాహంగా జరుపుకున్నారు. రాక్ టౌన్ కాలనీ లోని స్థానిక రెసిడెన్సీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కాలనీ మైదానంలో వందలాది మంది మహిళలు ఆట పాటలతో బతుకమ్మ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. కాలనీలోని ఏసీఈ రత్న పర్ల్ అపార్ట్మెంట్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. అపార్ట్మెంట్ మహిళలు తీరొక్క పూలతో పేర్చిన సద్దుల బతుకమ్మలతో వేడుకలు జరుపుకున్నారు. ఆట పాటలతో జరిగిన వేడుకల అనంతరం బతుకమ్మలను స్థానిక సొసైటీ మైదానంలో ఏర్పాటు చేసి నీటి కొలనులో సాగనంపారు.

# ప్రభుత్వ సాధరణ ఆసుపత్రిలో
## దుర్గా పూజలు, బతుకమ్మ ఆటలు,పూజలు...



**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ఆవరణలో మెటా ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో సెక్యూరిటీ, సానిటేషన్, పర్యవేక్షక సిబ్బందిచే ఆదివారం నాడు బతుకమ్మ పూజలు ఘనంగా నిర్వహించారు. సిబ్బందిని ఉత్సాహపరుస్తూ దుర్గ మాతను వేడుకుంటూ ఆటలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెటా ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ ఎం.కార్తీక్, సూపర్వైజర్లు చిన్న రాజు, బాబు, మహేష్, శేఖర్, సానిటరీ సిబ్బంది రాధా, కృష్ణమ్మ, రేణుక, బాలకిస్తమ్మ, సంతోషమ్మ, రాణి, భారతమ్మ, లక్ష్మమ్మ, బలమణి ఇతర సానిటరీ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ప్రకటన

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 18. :** కొండపోచమ్మ సాగర్ నుంచి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యవసాయ క్షేత్రానికి నీళ్లు తరలించుకుపోతున్నారన్న వెలుగు దినపత్రిక కథనంలో ఎటువంటి వాస్తవం లేదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొట్టిపారేశారు. ఈ నిరాధారమైన, నిందారోపణలు చేసి మహానేత కేసీఆర్ గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్న ఒక ఛానల్, పత్రిక దుష్ప్రచారం చేయడం పట్ల ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆపత్రికలో అక్టోబర్ 17న ప్రచురించిన ఆ తప్పుడు కథనాన్ని వెంటనే ఉపసంహరించుకుని కేసీఆర్‌కి, రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు కోరుతూ 24గంటల్లో తగిన ప్రాధాన్యనిచ్చి వార్త ప్రచురించాలని, లేనిపక్షంలో పరువునష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం న్యాయపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో దేప భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు

- **శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు**
- **దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి**
- **మహేశ్వరం నియోజకవర్గ ప్రజలపై దైవకృప ఎల్లప్పుడూ ఉండాలి**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న వేళ మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో భక్తి వాతావరణం నెలకొంది. శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి ఆలయాన్ని దర్శించుకుని స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మహేశ్వరం నియోజకవర్గ ప్రజలపై దైవకృప ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు.

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

శరన్నవరాత్రి పర్వదినాలను పురస్కరించుకుని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని భక్తితో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలందరికీ

మంచి జరగాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ప్రశాంతమైన జీవితం గడపాలని ప్రార్థించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని బలపరుస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య సత్సంబంధాలను పెంపొందించే వేదికలని తెలిపారు.

**ప్రజల సంక్షేమం కోసం ప్రార్థన**

మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని, రైతులు, కార్మికులు, యువత, మహిళలు, పేద ప్రజల జీవితాల్లో అభివృద్ధి, సంతోషం వెల్లివిరియాలని దేప భాస్కర్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రజలకు మంచి జరగాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, ఆరోగ్యం, శాంతి, సామరస్యాలు సమాజానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. దైవభక్తితో పాటు ప్రజల మధ్య పరస్పర గౌరవం, సహకారం, ఐక్యత పెంపొందాలని ఆకాంక్షించారు.

**ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలు**

రామకృష్ణాపురం డివిజన్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ స్వామివారి, అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు. పండుగ వాతావరణంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. "ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలి.. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి.. ప్రతి కుటుంబంపై దైవానుగ్రహం ఉండాలి" అనే ఆకాంక్షతో దేప భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# దేవరకొండలో సింధు ప్రియ హాస్పిటల్ ఘన ప్రారంభం
## DSP శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

- **తండా బిడ్డ సంచలనం - చండీగఢ్‌లో పూర్తి చేసి సొంత గడ్డపై హాస్పిటల్**
- **పల్లె గడ్డ నుంచి డాక్టర్ దాకా - దేవరకొండలో సింధు ప్రియ హాస్పిటల్ తో సేవలు**

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య :** దేవరకొండ పట్టుదల, కృషి ఉంటే పల్లెటూరి బిడ్డ కూడా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని నిరూపించారు డా. సింధు ప్రియ రాథోడ్. దేవరకొండ పట్టణంలో ఆమె నూతనంగా నిర్మించిన సింధు ప్రియ హాస్పిటల్ ను దేవరకొండ DSP శ్రీనివాస్ గారు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

**బాల్యం నుంచి వైద్యురాలి కల వరకు:**

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామం ముడుదండ్ల పాల్యానాయక్ తండాలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు సింధు ప్రియ. తండాలో సరైన సౌకర్యాలు, వసతులు లేకపోయినా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చిన్నప్పటి నుంచి చదువులో ముందుండేవారు. "నేను డాక్టర్ అయి మన ఊరి వాళ్లకు సేవ చేయాలి" అనేది ఆమె చిన్ననాటి కల.

**విద్యా ప్రస్థానం - కష్టాలను ఎదుర్కొని:**

ఆ కలను నిజం చేసుకుంటూ ఎన్నో రాత్రులు కష్టపడి చదివి MBBS సీటు సాధించారు. వీదీదూ పూర్తయ్యాక కూడా ఆగిపోలేదు. దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన చండీగఢ్ లో PG (పోస్ట్ గ్రాడ్యుయేషన్) పూర్తి చేసి స్పెషలిస్ట్ డాక్టర్‌గా ఎదిగారు. చండీగఢ్ లోనే మంచి జీతంతో కార్పొరేట్ హాస్పిటల్ ఆఫర్లు వచ్చినా ఆమె మనసు మాత్రం పుట్టిన ఊరి వైపే లాగింది.

**సొంత గడ్డపై సింధు ప్రియ హాస్పిటల్:**

"నగరాల్లో డాక్టర్లు చాలా మంది ఉన్నారు, కానీ మన పల్లెటూరిలో ఒక్క డాక్టర్ ఉంటే చాలు వందల మంది ప్రాణాలు నిలబడతాయి" అన్న గొప్ప ఆలోచనతో దేవరకొండ గడ్డమీద అత్యాధునిక సౌకర్యాలతో సింధు ప్రియ హాస్పిటల్ ను నిర్మించారు. ఈ సందర్భంగా డా. సింధు ప్రియ రాథోడ్ మాట్లాడుతూ.. "నన్ను ఇంత వాడిని చేసింది ఈ గడ్డే.. నా చదువుకు సహకరించిన ప్రతి ఒక్కరి రుణం తీర్చుకోవాలి. డబ్బు కోసం కాదు, పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించి, అందరికీ అందుబాటులో ఉండి సేవ చేయడమే నా జీవిత లక్ష్యం. ముఖ్యంగా తండాల్లోని ఆడబిడ్డలు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి" అని అన్నారు.

**ఝాూ శ్రీనివాస్ ప్రశంసలు:**

ఝాూ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.. పల్లెటూరి నుంచి వచ్చి ఉన్నత విద్య సాధించి, తిరిగి సొంత ప్రాంత ప్రజలకు సేవ చేయాలనుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. డా. సింధు ప్రియ రాథోడ్ నేటి గిరిజన యువతకు, విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని, సింధు ప్రియ హాస్పిటల్ ద్వారా దేవరకొండ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆకాంక్షించారు.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో మలక్ పేట్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్, LIC శ్రీ స్వభావత్ రాము చౌహాన్, LIC మేనేజర్ శివకృష్ణ, గాజుల రాజేష్, బుడిగ వెంకటయ్య, లియోఫీ అధ్యక్షులు ఏ. ఎల్లయ్య, గులాం అహ్మద్ పాషా, అనుపటి లక్ష్మయ్య, బద్దెల సత్యనారాయణ, ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు, స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# పటాన్చెరులో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు..

- **ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో సాకి చెరువు కట్టపై పూల పండుగకు జనసంద్రం..**
- **వేలాదిగా తరలివచ్చిన మహిళలు.. జానపద గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో మార్మోగిన సాకి చెరువు కట్ట**
- **ప్రత్యేక ఆకర్షణగా రచ్చ రవి బృందం ప్రదర్శనలు.. విజేతలకు రూ.50 వేల నగదు బహుమతులు, పట్టు చీరల ప్రదానం..**

**పటాన్చెరు:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు పటాన్చెరులో అంబరాన్నంటాయి. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడపడుచుల అపురూప పండుగకు సాకి చెరువు కట్ట వేదికగా నిలిచింది. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు పూల సోయగాలు, జానపద గీతాలు, మహిళల కోలాహలం మధ్య కన్నుల పండువగా సాగాయి. వేలాదిమంది మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను తీసుకొని తరలిరావడంతో సాకి చెరువు కట్ట తెలంగాణ సంస్కృతి వైభవానికి నిలువుటద్దంగా మారింది. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన వేడుకలు రాత్రి 11 గంటల వరకు ఆరు గంటలపాటు నిర్విరామంగా కొనసాగాయి. ప్రముఖ జానపద, సంగీత గాయకుల బృందాలు ఆలపించిన బతుకమ్మ పాటలకు మహిళలు లయబద్ధంగా నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. సంప్రదాయ పూల పండుగకు ఆధునిక సాంస్కృతిక హంగులు తోడవడంతో వేడుకల ప్రాంగణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది.

**ప్రకృతిని పూజించే అపురూప పండుగ బతుకమ్మ**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలో ప్రకృతిని ప్రేమిస్తూ, పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి, మన సంస్కృతి సంప్రదాయాల గొప్పతనానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, ఆదరణ, సహకారంతో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడం తనకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ముఖ్యంగా పటాన్చెరు పట్టణ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలను జీవితాంతం మరువలేనని, ప్రజలకు తమ కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని భావోద్వేగంగా పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తూ ప్రజల సంతోషాల్లో భాగస్వాములవుతున్నామని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఇలాంటి వేడుకలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

**రచ్చ రవి బృందం ప్రదర్శనలతో సందడే సందడి**

ప్రముఖ నటుడు, హాస్య కళాకారుడు రచ్చ రవి నేతృత్వంలోని బృందం నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వినోదభరిత ప్రదర్శనలు, కళాకారుల సందడి ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. కాజిపల్లి భరత్ అధ్వర్యంలో బతుకమ్మ పాటలు, జానపద సంగీతం, కళాకారుల ప్రదర్శనలతో సాకి చెరువు పరిసరాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

**విజేతలకు రూ.50 వేల నగదు బహుమతులు.. పట్టు చీరల పంపిణీ**

సంప్రదాయబద్ధంగా, సృజనాత్మకంగా బతుకమ్మలను అలంకరించి తీసుకొచ్చిన మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఉత్తమ బతుకమ్మల పోటీలు నిర్వహించారు. విజేతలకు మొత్తం రూ. 50 వేల నగదు బహుమతులతో పాటు పట్టు చీరలను అందజేశారు.

- **ప్రథమ బహుమతి:** రూ. 20,000 నగదు, పట్టు చీర.
- **ద్వితీయ బహుమతి:** రూ. 15,000 నగదు, పట్టు చీర.
- **తృతీయ బహుమతి:** రూ. 10,000 నగదు, పట్టు చీర.
- **15 మంది మహిళలకు:** కన్సోలేషన్ బహుమతులతో పాటు పట్టు చీరలు.

విజేతలకు బహుమతులు అందజేయడంతో మహిళల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. బతుకమ్మ పండుగలో మహిళల భాగస్వామ్యాన్ని, సంప్రదాయ కళల పట్ల వారికున్న ఆసక్తిని ప్రోత్సహించేలా ఈ కార్యక్రమం సాగింది.

**మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు**

వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, ఆయన కుమార్తె, కోడలు, మనుమరాళ్లు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులు సైతం సంప్రదాయ వేడుకల్లో భాగస్వాములు కావడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

**తెలంగాణ సంస్కృతికి సాకి చెరువు కట్ట వేదిక**

పూల పరిమళాలు, బతుకమ్మ పాటల మాధుర్యం, మహిళల సంప్రదాయ నృత్యాలు, జానపద కళాకారుల ప్రదర్శనలతో సాకి చెరువు కట్ట పండుగ శోభను సంతరించుకుంది. పటాన్చెరు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ

కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళలు, ఇతర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలతో పటాన్చెరు మరోసారి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పింది. ప్రజలతో మమేకమవుతూ, వారి ఆనందాల్లో భాగస్వాములవుతూ నిర్వహించిన ఈ పూల పండుగ సాకి చెరువు కట్టపై చిరస్మరణీయమైన సంబరంగా నిలిచింది.

# విజయదశమి స్ఫూర్తితో ప్రతి ఇంటా విజయాలు.. ప్రతి కుటుంబంలో ఆనందాలు!

- **తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి**
- **రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన బంజారా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామ్ రాథోడ్**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా:** విజయానికి ప్రతీకగా, ధర్మానికి నిదర్శనంగా, చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బంజారా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామ్ రాథోడ్ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ప్రశాంతమైన జీవనం సాగించాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, యువత, మహిళలు, విద్యార్థులు, నిరుపేద కుటుంబాల జీవితాల్లో సరికొత్త ఆశలు చిగురించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా రఘురామ్ రాథోడ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో విజయదశమికి ప్రత్యేకమైన స్థానం ఉందని పేర్కొన్నారు. దసరా పండుగ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ప్రతి మనిషికి ధర్మం, న్యాయం, సత్యం, ధైర్యం, ఆత్మవిశ్వాసం వంటి గొప్ప విలువలను గుర్తుచేసే పవిత్ర సందర్భమని వివరించారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ, నిజాయితీతో ముందుకు సాగితే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని విజయదశమి సందేశం తెలియజేస్తుందని అన్నారు. చెడు ఆలోచనలను విడిచిపెట్టి, మంచి మార్గంలో నడుస్తూ, సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.

**చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి సందేశ**

విజయదశమి పండుగ మనకు అందించే ప్రధాన సందేశం చెడుపై మంచి, అధర్మంపై ధర్మం, అన్యాయంపై న్యాయం సాధించే విజయమని రఘురామ్ రాథోడ్ పేర్కొన్నారు. మనిషి తనలోని అహంకారం, అసూయ, ద్వేషం, స్వార్థం వంటి ప్రతికూల భావాలను తొలగించుకొని ప్రేమ, కరుణ, దయ, సేవాభావం, మానవత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సమాజంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పండుగల సమయంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులతో కలిసి ఆనందంగా జరుపుకోవడంతో పాటు సమాజంలోని పేదలు, నిరుపేదలు, కష్టాల్లో ఉన్నవారిని కూడా గుర్తుచేసుకోవాలని పేర్కొన్నారు. పండుగ ఆనందం ప్రతి ఇంటికీ చేరినప్పుడే దాని అసలైన పరమార్థం నెరవేరుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు చేయూత అందించడం, అవసరమైన వారికి అండగా నిలవడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.

**తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి**

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని రఘురామ్ రాథోడ్ ఆకాంక్షించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, ఉపాధి, పారిశ్రామిక రంగాలతో పాటు సామాజిక సంక్షేమ రంగాల్లో రాష్ట్రం మరింత పురోగతి సాధించాలని కోరుకున్నారు. రైతులకు పంటల సాగులో మంచి ఫలితాలు రావాలని, కార్మికులకు ఉపాధి భద్రత లభించాలని, యువతకు నైపుణ్యానికి తగిన ఉద్యోగ అవకాశాలు అందాలని, మహిళలు అన్ని రంగాల్లో ఆత్మగౌరవంతో ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తమ కుటుంబాలకు, సమాజానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యతను నేర్పించాలని కోరారు. ప్రజలందరూ చట్టాలను గౌరవిస్తూ, సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ, శాంతియుతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

**బంజారా సమాజ ఐక్యతే అభ్యున్నతికి పునాది**

బంజారా సమాజ అభ్యున్నతి, గిరిజనుల హక్కుల పరిరక్షణ, విద్యా వికాసం, యువత భవిష్యత్తు, మహిళల సాధికారత వంటి అంశాలకు సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని బంజారా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామ్ రాథోడ్ అన్నారు. బంజారా సమాజానికి గొప్ప చరిత్ర, విశిష్టమైన సంస్కృతి, ప్రత్యేకమైన సంప్రదాయాలు ఉన్నాయని, వాటిని పరిరక్షిస్తూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. సమాజంలోని యువత విద్య, ఉద్యోగాలు, పోటీ పరీక్షలు, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్య ద్వారానే వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబ, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా అవకాశాలు మరింత మెరుగుపడాలని, అర్హులైన యువతకు ప్రభుత్వ పథకాలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. సమాజంలో ఎవరూ వెనుకబడిపోకుండా పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగడం ద్వారానే నిజమైన అభ్యున్నతి సాధ్యమవుతుందని వివరించారు. బంజారా సమాజ పెద్దలు, యువత, మహిళలు ఐక్యంగా ఉంటూ సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, హక్కుల సాధనతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బంజారా సంస్కృతిలోని సేవాభావం, సోదరభావం, ఆత్మగౌరవం, ఐక్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని కోరారు.

**కులమతాలకు అతీతంగా సోదరభావం పెంపొందాలి**

ప్రజల మధ్య కులం, మతం, ప్రాంతం, భాష ఆధారంగా ఎలాంటి విభేదాలు ఉండకూడదని రఘురామ్ రాథోడ్ పేర్కొన్నారు. ప్రతి మనిషిని గౌరవించడం, ఇతరుల భావాలను అర్థం చేసుకోవడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం మనిషి యొక్క గొప్ప లక్షణాలని అన్నారు. సమాజంలో ఐక్యత, సమానత్వం, పరస్పర సహకారం పెరిగినప్పుడే ప్రజాస్వామ్య విలువలు మరింత బలపడతాయని వివరించారు. దసరా పండుగ సందర్భంగా ప్రజలందరూ పరస్పర ద్వేషాలను విడిచిపెట్టి, పాత మనస్పర్థలను పక్కన పెట్టి, స్నేహభావంతో ముందుకు సాగాలని సూచించారు. కుటుంబాల్లో పెద్దలను గౌరవిస్తూ, పిల్లలను ప్రేమిస్తూ, మహిళలకు సముచిత గౌరవం ఇస్తూ, సమాజంలోని ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలని అన్నారు. శాంతియుతమైన వాతావరణం, సామాజిక ఐక్యత, మానవీయ సంబంధాలు సమాజానికి నిజమైన బలమని పేర్కొన్నారు.

**యువతలో ఆత్మవిశ్వాసం.. సమాజంలో సేవాభావం పెరగాలి**

నేటి యువతే రేపటి సమాజానికి మార్గదర్శకులని రఘురామ్ రాథోడ్ అన్నారు. యువత తమ లక్ష్యాలపై స్పష్టమైన దృష్టి పెట్టి, క్రమశిక్షణతో శ్రమిస్తూ, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య, ఉపాధి, సామాజిక సేవ, ప్రజా చైతన్యం వంటి రంగాల్లో ముందుండి పనిచేయాలని కోరారు. యువతలో సేవాభావం పెరిగితే సమాజంలో అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు లభిస్తాయని తెలిపారు. ప్రతి పండుగను సామాజిక బాధ్యతతో జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పండుగ వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఆనందోత్సాహాల మధ్య ఇతరుల భద్రత, సౌకర్యాలను కూడా దృష్టిలో ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని అన్నారు. పండుగల ద్వారా కుటుంబ బంధాలు బలపడటంతో పాటు సమాజంలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పడాలని ఆకాంక్షించారు.

**ప్రతి ఇంటా ఆనందం.. ప్రతి జీవితంలో విజయం**

విజయదశమి సందర్భంగా ప్రజలందరూ తమ జీవితాల్లో నూతన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించేందుకు పట్టుదలతో ముందుకు సాగాలని రఘురామ్ రాథోడ్ పిలుపునిచ్చారు. అపజయాలను చూసి నిరుత్సాహపడకుండా వాటిని విజయానికి మెట్లుగా భావించాలని, కష్టపడి పనిచేసే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ అభివృద్ధితో పాటు సమాజ శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఈ విజయదశమి సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం, విజయాలను అందించాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. రైతుల కష్టానికి తగిన ఫలితం దక్కాలని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, యువతకు మంచి అవకాశాలు లభించాలని, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరుకున్నారు. ప్రజలందరూ ఐక్యతతో, మానవత్వంతో, పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

**రఘురామ్ రాథోడ్ ఆకాంక్ష**

"విజయదశమి అంటే కేవలం చెడుపై మంచి సాధించిన విజయం మాత్రమే కాదు.. మనిషిలోని చెడు ఆలోచనలపై మంచి మనసు సాధించే విజయం కూడా. ప్రతి ఇంటా ఆనందం, ప్రతి కుటుంబంలో ఆరోగ్యం, ప్రతి యువతలో ఆత్మవిశ్వాసం, ప్రతి మనసులో మానవత్వం వెల్లివిరిసినప్పుడే పండుగకు నిజమైన అర్థం ఉంటుంది. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా ఉంటూ, ఒకరికొకరు అండగా నిలుస్తూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలి. ఈ దసరా ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు, విజయాలు తీసుకురావాలి."

**రఘురామ్ రాథోడ్**
**బంజారా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు**
**తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు!**

## యాంటీ బయోటిక్స్‌కు లొంగని బ్యాక్టీరియాను సైతం నాశనం చేసే వైరస్.. సైంటిస్టుల పరిశోధన..

యాంటీబయాటిక్ మందులకు లొంగని బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు మరింత సమర్థవంతమైన చికిత్సలను అభివృద్ధి చేసేందుకు శాస్త్రవేత్తలు కీలకమైన కొత్త విషయాన్ని కనుగొన్నారు. బ్యాక్టీరియాపై దాడి చేసే వైరస్‌లు తమలోని రక్షణ వ్యవస్థను ఎలా అప్రమత్తం చేస్తున్నాయో తాజా పరిశోధన వెల్లడించింది. బ్యాక్టీరియాను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుని నాశనం చేసే బ్యాక్టీరియో ఫేజ్ వైరస్‌లను ఉపయోగించే చికిత్సా విధానాన్ని ఫేజ్ థెరపీ అంటారు. ఈ విధానం ద్వారా హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేయవచ్చు. అయితే, వైరస్‌ల దాడిని ఎదుర్కొనేందుకు బ్యాక్టీరియాకు కూడా సొంత రోగనిరోధక వ్యవస్థలు ఉండడంతో చికిత్సలో సవాళ్లు ఎదురవుతున్నాయి. ఈ రక్షణ వ్యవస్థల పనితీరును అర్థం చేసుకోవడం ద్వారా మెరుగైన చికిత్సలను రూపొందించవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.

**బ్యాక్టీరియాలో ఉండే కీలక వ్యవస్థ..**

ఈ అధ్యయనం బ్యాక్టీరియాలోని సీబీఏఎస్ఎస్ అనే రోగనిరోధక వ్యవస్థపై దృష్టి సారించింది. వైరస్ దాడి జరిగినప్పుడు ఈ వ్యవస్థ అప్రమత్తమై, అవసరమైతే సోకిన బ్యాక్టీరియా కణం తనను తాను నాశనం చేసుకునేలా చేస్తుంది. దీనివల్ల వైరస్ ఇతర సమీప కణాలకు వ్యాపించే అవకాశాన్ని అడ్డుకోవచ్చు. అయితే, ఈ ప్రక్రియలో బ్యాక్టీరియా కణమే నశిస్తుంది కాబట్టి నిజమైన వైరస్ ముప్పును గుర్తించినప్పుడే ఈ వ్యవస్థ పనిచేయడం అత్యంత కీలకం. వైరస్ ఉత్పత్తి చేసే ప్రోటీజ్ అనే ఎంజైమ్ బ్యాక్టీరియా కణంలోని ఒక ముఖ్యమైన గుర్తింపు ప్రోటీన్‌ను విచ్ఛిన్నం చేస్తుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ మార్పే హెచ్చరిక సంకేతంగా పనిచేసి, రోగనిరోధక ప్రతిస్పందనను ప్రారంభిస్తుంది.

**బ్యాక్టీరియాలోని ప్రోటీన్‌పై ప్రభావం..**

ఇప్పటివరకు తెలిసిన కొన్ని రోగనిరోధక వ్యవస్థలు వైరస్ జన్యు పదార్థాన్ని నేరుగా గుర్తించి స్పందిస్తాయి. కానీ సీబీఏఎస్ఎస్ వ్యవస్థలో మాత్రం వైరస్ ఉత్పత్తి చేసిన ఎంజైమ్ బ్యాక్టీరియాలోని ప్రోటీన్‌పై చూపే ప్రభావమే రక్షణ చర్యను ప్రారంభించే సంకేతంగా పనిచేస్తుంది. వైరస్ తనకు అవసరమైన ప్రక్రియలో భాగంగా ఉత్పత్తి చేసే ఎంజైమ్‌నే బ్యాక్టీరియా తన రక్షణ వ్యవస్థను అప్రమత్తం చేసేందుకు ఉపయోగించుకోవడం ఈ పరిశోధనలో గుర్తించిన ప్రధాన అంశం.

## సెన్సరీ ఓవర్‌లోడ్ అంటే ఏమిటి.. లక్షణాలు ఎలా ఉంటాయి.. తగ్గేందుకు ఏం చేయాలి..?

ప్రస్తుత జీవనశైలిలో ట్రాఫిక్ శబ్దాలు, ప్రకాశవంతమైన దీపాలు, రద్దీగా ఉండే ప్రదేశాలు, ఘాటైన వాసనలు, ఒకేసారి పలువురు మాట్లాడడం వంటి అనేక ఉద్దీపనలను మన మెదడు నిరంతరం స్వీకరిస్తుంటుంది. అయితే, ఒకేసారి అందే సమాచారాన్ని మెదడు సులభంగా విశ్లేషించలేని పరిస్థితిని సెన్సరీ ఓవర్‌లోడ్ అంటారు. ఇలాంటి సమయంలో కొందరు ఆందోళన, చిరాకు, ఒత్తిడికి గురవుతారు. ఇది కేవలం శబ్దాలు నచ్చకపోవడం లేదా ఏకాగ్రత తగ్గడం మాత్రమే కాదు.

**మెదడులోని వ్యవస్థలపై ప్రభావం..**

సెన్సరీ ఓవర్‌లోడ్ సమయంలో మెదడులోని పలు వ్యవస్థలు ప్రభావితమవుతాయి. శబ్దాలు, దృశ్యాలు, వాసనలు ఒకేసారి ఎక్కువగా అందినప్పుడు వాటిలో ముఖ్యమైనవాటిని వేరు చేయడం మెదడుకు కష్టమవుతుంది. దీంతో ఏకాగ్రత తగ్గి, స్పష్టంగా ఆలోచించడం, పరిసరాలకు తగిన విధంగా స్పందించడం ఇబ్బందిగా మారుతుంది. అదే సమయంలో

ప్రమాదాలను గుర్తించి భావోద్వేగ ప్రతిస్పందనలను నియంత్రించడంలో పాత్ర పోషించే మెదడులోని అమిగ్డాలా భాగం అప్రమత్తమవుతుంది. ఒత్తిడి పెరగడంతో అడ్రినలిన్, కార్టిసాల్ వంటి హార్మోన్ల స్థాయిలు పెరిగి గుండె వేగంగా కొట్టుకోవడం, శరీరంలో బిగుతు, ఆందోళన వంటి లక్షణాలు కనిపిస్తాయి. నిర్ణయాలు తీసుకోవడం, భావోద్వేగాలను నియంత్రించడం, ఆలోచనలను క్రమబద్ధీకరించడంలో సహాయపడే ప్రీఫ్రంటల్ కార్టెక్స్ పనితీరు కూడా తీవ్రమైన ఒత్తిడి సమయంలో తగ్గే అవకాశం ఉంది. ఫలితంగా వ్యక్తి తన భావాలను అదుపు చేసుకోవడం, ఇతరులతో స్పష్టంగా మాట్లాడడం కష్టంగా భావిస్తారు.

**ఎప్పుడు వస్తుంది..**

పరిసరాలు నియంత్రణలో లేవని లేదా వాటి నుంచి బయటపడలేమని మెదడు భావించినప్పుడు సెన్సరీ ఓవర్‌లోడ్ ఆందోళనను మరింత పెంచుతుంది. అధిక శబ్దాలు, వెలుతురు, రద్దీ నుంచి తప్పించుకోలేకపోతున్నామనే భావనతో గుండె వేగంగా కొట్టుకోవడం, కండరాలు బిగుసుకుపోవడం, భయాందోళనలు, చిరాకు, ఏకాగ్రత లోపించడం వంటి లక్షణాలు వస్తాయి.

# కల్వకుర్తి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- **అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి**
- **భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను చాటే పండుగలు**
- **ప్రజలందరికీ బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా:** కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అమ్మవారి ఆరాధన కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ ముఖ్య నిర్వహణాధికారి సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి పాల్గొని దుర్గాదేవి రూపంలో కొలువుదీరిన కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆలయానికి చేరుకున్న సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డికి ఆలయ నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ప్రార్థించారు. పండుగలు ప్రజల జీవితాల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులను ఒకచోట చేర్చి ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

**శక్తి స్వరూపిణి అమ్మవారి ఆరాధనతో ఆధ్యాత్మిక చైతన్యం**

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో ఎంతో విశిష్టమైన స్థానం ఉందని తెలిపారు. దుర్గామాతను శక్తి స్వరూపిణిగా ఆరాధించడం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక విశ్వాసం, ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి నిలుస్తుందని, నవరాత్రి ఉత్సవాలు మనిషికి ధర్మబద్ధమైన జీవితాన్ని గడపాలనే సందేశాన్ని అందిస్తాయని వివరించారు. అమ్మవారి ఆరాధన అనేది కేవలం ఆచార వ్యవహారాలకు మాత్రమే పరిమితం కాకుండా మనిషిలో మంచి ఆలోచనలు, సేవాభావం, దయ, కరుణ, మానవత్వం పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో సత్యం, న్యాయం, ధర్మం వంటి విలువలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో ఎలాంటి విభేదాలు లేకుండా ప్రజలంతా పరస్పర గౌరవంతో, సోదరభావంతో జీవించినప్పుడే పండుగల అసలైన సందేశం సార్థకమవుతుందని అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించే పవిత్ర స్థలమని, ఇలాంటి ఆలయాల్లో నిర్వహించే పూజలు, ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు మన ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

**ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం బలోపేతం కావాలి**

పండుగలు ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చే గొప్ప సందర్భాలని సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి పేర్కొన్నారు. కులమతాలు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో మెలగాలని, సమాజంలో ఐక్యతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మనుషుల మధ్య ప్రేమాభిమానాలు పెరిగినప్పుడే కుటుంబాల్లో ప్రశాంతత, సమాజంలో సామరస్యం నెలకొంటాయని అన్నారు. దసరా వంటి పండుగలు చెడును విడిచిపెట్టి మంచి మార్గంలో నడవాలని, ద్వేషాన్ని దూరం చేసుకొని ప్రేమను పంచాలని, స్వార్థాన్ని పక్కనపెట్టి సేవాభావంతో ముందుకు సాగాలని బోధిస్తాయని వివరించారు. ప్రజలందరూ ఒకరికొకరు అండగా నిలుస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ముఖ్యంగా యువత సామాజిక బాధ్యతను గుర్తించి విద్య, ఉపాధి, సేవా కార్యక్రమాల్లో

చురుకుగా పాల్గొనాలని కోరారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవడం, విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం, మహిళలకు గౌరవం కల్పించడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం వంటి కార్యక్రమాలు మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. పండుగల ఆనందాన్ని అందరితో పంచుకున్నప్పుడే నిజమైన సంతోషం లభిస్తుందని తెలిపారు.

**ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలి**

దుర్గామాత ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి ఆకాంక్షించారు. రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని, కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని, యువత తమ లక్ష్యాలను సాధించాలని, విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు నెలకొనాలని, కుటుంబ సభ్యుల మధ్య ప్రేమాభిమానాలు పెరగాలని, పెద్దలకు గౌరవం, పిల్లలకు మంచి భవిష్యత్తు లభించాలని ఆకాంక్షించారు. అనారోగ్యంతో బాధపడుతున్నవారు కోలుకోవాలని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలకు మంచి రోజులు రావాలని, కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన ఫలితం దక్కాలని ప్రార్థించారు. ప్రజలు తమ జీవితాల్లో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విజయదశమి కొత్త ఆలోచనలు, నూతన ఆశయాలు, మంచి పనులకు శ్రీకారం చుట్టే పండుగగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ అభివృద్ధితో పాటు సమాజ శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని కోరారు.

**బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక గుర్తింపునిస్తుందని సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆటలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. బతుకమ్మ వేడుకలు మహిళల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు తరతరాలుగా వస్తున్న సాంప్రదాయాలను కాపాడే గొప్ప వేదికగా నిలుస్తాయని తెలిపారు. ప్రకృతి పట్ల గౌరవం, కుటుంబ బంధాల పట్ల ఆప్యాయత, సమాజం పట్ల బాధ్యత వంటి విలువలను ఈ పండుగ చాటిచెబుతుందని వివరించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకలైన బతుకమ్మ, దసరా పండుగలను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. మన సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు భావితరాలకు అందేలా తల్లిదండ్రులు పిల్లలకు వాటి విశిష్టతను వివరించాలని సూచించారు. పండుగల సమయంలో మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన పద్ధతుల్లో వేడుకలు నిర్వహించాలని తెలిపారు.

**దసరా స్ఫూర్తితో మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలి**

విజయదశమి పండుగ ప్రతి ఒక్కరిలో నూతన ఉత్సాహాన్ని నింపాలని, చెడు ఆలోచనలను విడిచిపెట్టి మంచి పనులకు శ్రీకారం చుట్టే సందర్భంగా మారాలని సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి ఆకాంక్షించారు. వ్యక్తిగత విజయంతో పాటు సమాజ అభివృద్ధిని కూడా లక్ష్యంగా పెట్టుకోవాలని, తమకు సాధ్యమైనంత మేరకు ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ప్రజాసేవ అనేది పదవులకు, హోదాలకు మాత్రమే పరిమితం కాదని, ఇతరుల సమస్యలను అర్థం చేసుకొని వారికి తోడ్పడటంలోనే నిజమైన సేవాభావం ఉంటుందని అన్నారు. సమాజంలో సామరస్యం, సమానత్వం, పరస్పర సహకారం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఐక్యత, మానవత్వం, సేవాభావం అనే విలువలతో ప్రజలందరూ ముందుకు సాగితే సమాజం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ప్రజల మధ్య మంచి సంబంధాలు ఏర్పడటం, యువతకు సరైన మార్గదర్శకత్వం లభించడం, మహిళలకు గౌరవం కల్పించడం, నిరుపేదలకు అండగా నిలవడం వంటి అంశాలు అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణానికి పునాదులుగా నిలుస్తాయని వివరించారు. కల్వకుర్తి పట్టణ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ బతుకమ్మ, విజయదశమి పండుగలను భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని కోరారు. అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

**ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు**

కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ ట్రస్ట్ వ్యవస్థాపకుడు రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కలిమిచర్ల గోపాల్, కార్యదర్శి రాజు, కమిటీ సభ్యులు శ్రీధర్, శేఖర్, ముత్యాలు, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. నవరాత్రి వేడుకలతో ఆలయ పరిసరాల్లో భక్తిభావం, ఆధ్యాత్మిక చైతన్యం నెలకొన్నాయి.

**ప్రత్యేక సందేశం**

"అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి.. ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, సుఖశాంతులు నెలకొనాలి. బతుకమ్మ మన సంస్కృతికి ప్రతీక అయితే, విజయదశమి ధర్మవిజయానికి నిదర్శనం. ఈ పండుగల స్ఫూర్తితో ప్రజలందరూ ఐక్యత, ప్రేమ, సోదరభావంతో ముందుకు సాగాలి. ఒకరికొకరు అండగా నిలుస్తూ, పేదల సంక్షేమానికి తోడ్పడుతూ, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలి. దుర్గామాత కరుణాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను."

# తెలంగాణ వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి 2,500 కోట్లు

- **భద్రాచలం అభివృద్ధికి 276 కోట్లు; బాసర ఆలయానికి ?354 కోట్లు**
- **ప్రజా సంక్షేమమే మా అజెండా; ప్రతి కుటుంబ శ్రేయస్సే మా లక్ష్యం**
- **రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధికి 90,000 కోట్లు**
- **నాచారం ఆలయానికి కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు 44 కోట్ల రోడ్డు ప్రాజెక్ట్**
- **సంక్షేమ పథకాలు పేదలకు భద్రతను కల్పిస్తాయి**
- **విద్యార్థుల భవిష్యత్తు మన రాష్ట్ర భవిష్యత్తు**
- **మరో బీటీ రోడ్డు మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 18 :** తెలంగాణ వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా, వైరా శాసనసభ నియోజకవర్గం, ఎంకూర్ మండలం, నాచారం గ్రామంలోని అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆయన ప్రార్థనలు చేసి, ఆలయానికి వెళ్లే రహదారికి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో ఈ ఆలయానికి లక్షలాది మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నందున, భక్తుల సౌకర్యార్థం 44 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రాందాసు నాయక్ నిరంతర కృషి ఫలితంగా ఈ రహదారికి నిధులు మంజూరయ్యాయని ఆయన చెప్పారు. ఈ రహదారి భక్తుల ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా, స్థానిక వ్యాపారాలకు, ఉపాధికి అవకాశాలను కూడా కల్పిస్తుందని ఆయన అన్నారు.

**ఆలయ అభివృద్ధికి 2,500 కోట్లు**

రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో సుమారు 2,500 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, గోదావరి నది వెంబడి ఉన్న నదీ తీర ప్రాంతాలు, ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం రూ. 2,000 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన అన్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి రూ. 276 కోట్లు, బాసరలోని జ్ఞాన సరస్వతి ఆలయానికి రూ. 354 కోట్లు కేటాయించినట్లు కూడా ఆయన ప్రకటించారు.

**పేదలకు భద్రత కల్పించే సంక్షేమ పథకాలు**

కుటుంబాల అవసరాలను తీర్చడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతలలో ఒకటని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. వాటిలో 1.06 కోట్ల కుటుంబాలకు నాణ్యమైన బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స, 71 లక్షల మంది రైతులకు రైతు భరోసా సహాయం, 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటివి ఉన్నాయి. ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రతా పింఛన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కూడా కల్పిస్తోందని ఆయన అన్నారు. సొంత ఇల్లు అనే కలను సాకారం చేసేందుకు, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాన్ని ముందుకు తీసుకువెళ్తున్నామని ఆయన తెలిపారు.

**విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రత్యేక చర్యలు**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థుల కోసం ప్రభుత్వం అల్పాహార పథకాన్ని అమలు చేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆహార రుసుమును 40 శాతం, సౌందర్య సాధనాల రుసుమును 200 శాతం పెంచినట్లు ఆయన చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్ల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నారు. వైరా నియోజకవర్గానికి కూడా ఈ పాఠశాలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతానికి ఒక అధునాతన సాంకేతిక కేంద్రాన్ని కూడా కేటాయించారు. సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, ప్రపంచ స్థాయిలో పోటీపడేలా వారిని తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.

**రోడ్డు మౌలిక సదుపాయాల కోసం 90,000 కోట్లు**

తెలంగాణ వ్యాప్తంగా సుమారు 90,000 కోట్ల విలువైన రోడ్డు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. విద్యుత్ డిమాండ్ 20,000 మెగావాట్లకు పైగా పెరిగినప్పటికీ, నిరంతరాయ విద్యుత్ సరఫరాను నిర్ధారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన అన్నారు. గత పదేళ్లలో పేరుకుపోయిన సుమారు 8.20 లక్షల కోట్ల రుణ భారాన్ని రాష్ట్రం వారసత్వంగా పొందిందని ఆయన పేర్కొన్నారు. అసలు, వడ్డీల చెల్లింపు కోసం ప్రభుత్వం ప్రస్తుతం ప్రతి నెలా సుమారు 6,600 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోందని తెలిపారు. ఈ ఆర్థిక బాధ్యతలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం అభివృద్ధి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తూనే సంక్షేమ పథకాలను కొనసాగిస్తోందని ఆయన అన్నారు.

# కూకట్‌పల్లి సుమిత్రా నగర్ దుర్గాదేవి ఆలయంలో వైభవంగా ఎనిమిదవ రోజు నవరాత్రి ఉత్సవాలు

- **శ్రీ దుర్గాదేవికి విశేష అలంకరణలు.. భక్తులతో కిటకిటలాడిన ఆలయం.. బతుకమ్మ వేడుకలతో పండుగ శోభ**

**కూకట్‌పల్లి, సుమిత్రా నగర్ । భవిష్యత్ ప్రజాపాలన । రిపోర్టర్: శివయ్య:** కూకట్‌పల్లి సుమిత్రా నగర్‌లోని శ్రీ దుర్గాదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల సందడి, అమ్మవారి నామస్మరణ, భక్తి గీతాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**పెద్ద పంతులు వేమూరు వంశీకృష్ణ గారి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అలంకరణ**

నవరాత్రి ఎనిమిదవ రోజును పురస్కరించుకుని శ్రీ దుర్గాదేవిని వివిధ పుష్పాలు, అలంకరణ సామగ్రితో అత్యంత సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ పెద్ద పంతులు వేమూరు వంశీకృష్ణ గారు, తోటి పంతులుగారితో కలిసి సంప్రదాయబద్ధంగా అమ్మవారికి విశేష అలంకరణలు చేశారు. అనంతరం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, మంత్రోచ్చారణలు, హారతి కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద పంతులు వేమూరు వంశీకృష్ణ గారు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాలతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి దివ్య అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చనలు సమర్పిస్తూ తమ కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని ప్రార్థించారు.

**భక్తులతో కిటకిటలాడిన దుర్గాదేవి ఆలయం**

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సుమిత్రా నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ దుర్గాదేవి ఆలయానికి తరలివచ్చారు. మహిళలు, యువత, వృద్ధులు, చిన్నారులు అమ్మవారి దర్శనం చేసుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయంలో మార్మోగిన అమ్మవారి భక్తి గీతాలు, మంత్రోచ్చారణలు భక్తుల్లో భక్తిభావాన్ని మరింత పెంపొందించాయి. భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి, హారతి కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దుర్గామాత అనుగ్రహంతో ప్రజలందరికీ మంచి జరగాలని, కుటుంబాల్లో శాంతి, సంతోషాలు నెలకొనాలని భక్తులు వేడుకున్నారు.

**బతుకమ్మ వేడుకలతో సుమిత్రా నగర్‌లో పండుగ వాతావరణం**

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు కూడా ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా

వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంప్రదాయ నృత్యాలతో సంబరాలు జరుపుకున్నారు. ఆలయ పరిసరాల్లో బతుకమ్మ పాటలు, అమ్మవారి భక్తి గీతాలు మార్మోగడంతో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంప్రదాయాలను కాపాడుతూ భక్తి, ఐకమత్యం, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారు. దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలు కలిసి సుమిత్రా నగర్‌లో ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపాయి.

**భక్తి, సంప్రదాయాల సమ్మేళనంగా నవరాత్రి ఉత్సవాలు**

కూకట్‌పల్లి సుమిత్రా నగర్ శ్రీ దుర్గాదేవి ఆలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తున్నాయి. అమ్మవారి విశేష అలంకరణలు, పూజా కార్యక్రమాలు, భక్తుల భాగస్వామ్యం, బతుకమ్మ సంబరాలతో ఆలయం పండుగ శోభను సంతరించుకుంది. ఈ ఉత్సవాల్లో అమ్మవారికి విశేష అలంకరణలు చేసి, శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించిన పెద్ద పంతులు వేమూరు వంశీకృష్ణ గారు, తోటి పంతులుగారి సేవలు ప్రత్యేకంగా నిలిచాయి. భక్తులందరూ ఐకమత్యంతో పాల్గొంటూ ఉత్సవాలను భక్తిమయంగా నిర్వహించారు. దుర్గామాత కరుణాకటాక్షాలతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని, సమాజంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని భక్తులు ప్రార్థించారు.

జై శ్రీ దుర్గామాత! జై బతుకమ్మ!

# గణేశ్ నగర్ అమ్మవారి ఆలయంలో కూరగాయలతో ప్రత్యేక అలంకరణ

- **రెండో వార్డు కౌన్సిలర్ బి. సంధ్యారాణి అశోక్ కుమార్ పాల్గొనడంతో భక్తుల్లో ఆనందం**

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 18 । చేవెళ్ల నియోజకవర్గం :** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని గణేశ్ నగర్ ఎన్ఆర్ వెంచర్‌లో ఉన్న అమ్మవారి దేవాలయంలో ఆదివారం అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. రంగురంగుల కూరగాయలతో అందంగా రూపొందించిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ ప్రత్యేక అలంకరణతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ బి. సంధ్యారాణి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భక్తి కార్యక్రమాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు కాలనీ ప్రజల మధ్య ఐక్యత, పరస్పర స్నేహభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఆలయాల్లో నిర్వహించే ఇటువంటి ప్రత్యేక పూజలు, అలంకరణలు స్థానిక సంప్రదాయాలను కొనసాగించడానికి, భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించడానికి దోహద పడతాయి. కాలనీలో జరిగే ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లోప్రజలు భాగస్వాములు కావడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. అలంకరించారు. రంగురంగుల కూరగాయలతో అందంగా రూపొందించిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ ప్రత్యేక అలంకరణతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ బి. సంధ్యారాణి అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తి కార్యక్రమాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు కాలనీ ప్రజల మధ్య ఐక్యత, పరస్పర స్నేహభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఆలయాల్లో నిర్వహించే ఇటువంటి ప్రత్యేక పూజలు, అలంకరణలు స్థానిక సంప్రదాయాలను కొనసాగించడానికి, భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించడానికి దోహద పడతాయి. కాలనీలో జరిగే ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లోప్రజలు భాగస్వాములు కావడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,అక్టోబర్ 18(భవిష్యత్ ప్రజాపాలన):** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లో ఉప్పల్ నియోజకవర్గం, వెంకటరెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఘనంగా జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ ఘనంగా సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. డివిజన్ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ పటేల్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్డేమాన్‌లో నవ భారత శక్తి సేన బృందం ఆధ్వర్యంలో దుర్గాష్టమి పూజలు....



- **భక్తులకు అన్నప్రసాద పంపిణీ....**

**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో నవ భారత శక్తి సేన బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద దుర్గాష్టమి ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శరన్నవరాత్రులలో అమ్మవారిని దుర్గాష్టమి రోజు శక్తి పూజించిన వారికి విశేష ఫలితం దక్కుతుందని శనేశ్వర దేవాలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి తెలిపారు. అనంతరం పాల్గొన్న భక్తులందరికీ వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. నవ భారతి శక్తి సేన బృందం సభ్యులు,భక్తులు కల్మూరి మాసయ్య కుటుంబ సభ్యులకే ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని గ్రామస్తులందరికీ పంపిణీ చేశారు. ఈరోజు దుర్గాష్టమి పూజ మరియు అన్నప్రసాద విశిష్టత గురించి విశ్వనాథ శాస్త్రి భక్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు వడ్డేమాన్ గ్రామస్తులు తదితరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ సంబరాలు...!

- **మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**

**భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి అక్టోబర్18:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం దర్దేపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరితో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిని ఆరాధించే సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మన సంస్కృతికి గర్వకారణమని, ఇలాంటి పండుగలు మన సంప్రదాయాలను భావితరాలకు అందించడం లో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామ మహిళలు ఆనందోత్సాహాలతో పండుగను ఘనంగా జరుపుకున్నారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# పటాన్చెరులో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు..

- **ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో సాకి చెరువు కట్టపై పూల పండుగకు జనసంద్రం..**
- **వేలాదిగా తరలివచ్చిన మహిళలు.. జానపద గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో మార్మోగిన సాకి చెరువు కట్ట**
- **ప్రత్యేక ఆకర్షణగా రచ్చ రవి బృందం ప్రదర్శనలు.. విజేతలకు రూ.50 వేల నగదు బహుమతులు, పట్టు చీరల ప్రదానం..**

**పటాన్చెరు:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు పటాన్చెరులో అంబరాన్నంటాయి. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడపడుచుల అపురూప పండుగకు సాకి చెరువు కట్ట వేదికగా నిలిచింది. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు పూల సోయగాలు, జానపద గీతాలు, మహిళల కోలాహలం మధ్య కన్నుల పండువగా సాగాయి. వేలాదిమంది మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను తీసుకొని తరలిరావడంతో సాకి చెరువు కట్ట తెలంగాణ సంస్కృతి వైభవానికి నిలువుటద్దంగా మారింది. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన వేడుకలు రాత్రి 11 గంటల వరకు ఆరు గంటలపాటు నిర్విరామంగా కొనసాగాయి. ప్రముఖ జానపద, సంగీత గాయకుల బృందాలు ఆలపించిన బతుకమ్మ పాటలకు మహిళలు లయబద్ధంగా నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. సంప్రదాయ పూల పండుగకు ఆధునిక సాంస్కృతిక హంగులు తోడవడంతో వేడుకల ప్రాంగణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది.

**ప్రకృతిని పూజించే అపురూప పండుగ బతుకమ్మ**

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..** ప్రపంచంలో ప్రకృతిని ప్రేమిస్తూ, పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి, మన సంస్కృతి సంప్రదాయాల గొప్పతనానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, ఆదరణ, సహకారంతో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడం తనకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ముఖ్యంగా పటాన్చెరు పట్టణ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలను జీవితాంతం మరువలేనని, ప్రజలకు తమ కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని భావోద్వేగంగా పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తూ ప్రజల సంతోషాల్లో భాగస్వాములవుతున్నామని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఇలాంటి వేడుకలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

**రచ్చ రవి బృందం ప్రదర్శనలతో సందడే సందడి**

ప్రముఖ నటుడు, హాస్య కళాకారుడు రచ్చ రవి నేతృత్వంలోని బృందం నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వినోదభరిత ప్రదర్శనలు, కళాకారుల సందడి ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. కాజిపల్లి భరత్ అధ్వర్యంలో బతుకమ్మ పాటలు, జానపద సంగీతం, కళాకారుల ప్రదర్శనలతో సాకి చెరువు పరిసరాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

**విజేతలకు రూ.50 వేల నగదు బహుమతులు.. పట్టు చీరల పంపిణీ**

సంప్రదాయబద్ధంగా, సృజనాత్మకంగా బతుకమ్మలను అలంకరించి తీసుకొచ్చిన మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఉత్తమ బతుకమ్మల పోటీలు నిర్వహించారు. విజేతలకు మొత్తం రూ.50 వేల నగదు బహుమతులతో పాటు పట్టు చీరలను అందజేశారు.

- **ప్రథమ బహుమతి:** రూ.20,000 నగదు, పట్టు చీర.
- **ద్వితీయ బహుమతి:** రూ.15,000 నగదు, పట్టు చీర.
- **తృతీయ బహుమతి:** రూ.10,000 నగదు, పట్టు చీర.
- **15 మంది మహిళలకు:** కన్సోలేషన్ బహుమతులతో పాటు పట్టు చీరలు.

విజేతలకు బహుమతులు అందజేయడంతో మహిళల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. బతుకమ్మ పండుగలో మహిళల భాగస్వామ్యాన్ని, సంప్రదాయ కళల పట్ల వారికున్న ఆసక్తిని ప్రోత్సహించేలా ఈ కార్యక్రమం సాగింది.

**మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు**

వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, ఆయన కుమార్తె, కోడలు, మనుమరాళ్లు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులు సైతం సంప్రదాయ వేడుకల్లో భాగస్వాములు కావడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

**తెలంగాణ సంస్కృతికి సాకి చెరువు కట్ట వేదిక**

పూల పరిమళాలు, బతుకమ్మ పాటల మాధుర్యం, మహిళల సంప్రదాయ నృత్యాలు, జానపద కళాకారుల ప్రదర్శనలతో సాకి చెరువు కట్ట పండుగ శోభను సంతరించుకుంది. పటాన్చెరు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళలు, ఇతర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలతో పటాన్చెరు మరోసారి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పింది. ప్రజలతో మమేకమవుతూ, వారి ఆనందాల్లో భాగస్వాములవుతూ నిర్వహించిన ఈ పూల పండుగ సాకి చెరువు కట్టపై చిరస్మరణీయమైన సంబరంగా నిలిచింది.

## పట్టభద్రుల ఓటు నమోదు సమగ్రంగా చేపట్టాలి

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**జూబ్లీహిల్స్:** నియోజకవర్గంలోని అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకునేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ పిలుపునిచ్చారు. వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌లోని సాగి రామకృష్ణ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహబూబ్‌నగర్–హైదరాబాద్–రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని నవీన్ యాదవ్ సూచించారు.

## వైభవంగా దేవీ శరన్నవరాత్రి వేడుకలు



**ఖైరతాబాద్:** హిమాయత్‌నగర్ డివిజన్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి (ఎంజీఆర్) అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.
ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## పట్టుదలతో గెలిచాడు

సాగు చేసేందుకు చుక్క నీరు లేకపాయే. పండించిన పంటకు గిట్టుబాటన్న మాటే లేదు. అయినా ఆ రైతు అలసిపోలేదు. ప్రత్యామ్నాయ పంటలవైపు నడిచాడు. పట్టు విడవకుండా ముందుకు సాగి లాభాలను గడిస్తున్నాడు సిద్దిపేట జిల్లాకు చెందిన రాగుల రాజు. ఇటీవల రాష్ట్ర ఉత్తమ పట్టు రైతు అవార్డును అందుకున్న ఆయన బతుకమ్మతో తన మల్బరీ ప్రస్థానం గురించి పంచుకున్నాడు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే..

**పట్టుదలతో గెలిచాడు**

ఇప్పుడంటే రంగనాయకసాగర్ పుణ్యమా అని పచ్చని పొలాలు కనిపిస్తున్నాయి. కానీ, నా చిన్నతనంలో ఈ పరిస్థితులెక్కడివి.

# శృంగేరి శంకరమఠంలో కనువిందు చేసిన భరతనాట్యం

- **శరన్నవరాత్రి ఉత్సవాల్లో సత్య నాట్య అకాడమీ కళాకారుల అద్భుత ప్రదర్శన**
- **హావభావాలు.. లయబద్ధమైన అడుగులు.. భక్తిరసంతో మంత్రముగ్ధులైన భక్తులు**
- **సనాతన ధర్మ పరిరక్షణతో పాటు భారతీయ కళా సంప్రదాయాలకు పెద్దపీట**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన రంగారెడ్డి జిల్లా:** భక్తి పారవశ్యం.. ఆధ్యాత్మిక చింతన.. భారతీయ సంస్కృతి సంప్రదాయాల వైభవం.. శాస్త్రీయ నృత్యకళల సోయగం.. వెరసి శంషాబాద్‌లోని శృంగేరి శంకరమఠంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతున్నాయి. అమ్మవారి ఆరాధనతో మార్మోగుతున్న మఠ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు ఉత్సవాలకు మరింత శోభను తీసుకొస్తున్నాయి. ఈ క్రమంలో అక్టోబర్ 17, 2026న హైదరాబాద్‌లోని బండ్లగూడ జాగీర్‌కు చెందిన సత్య నాట్య అకాడమీ కళాకారులు ప్రదర్శించిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయ వస్త్రధారణ, లయబద్ధమైన నృత్య విన్యాసాలు, అద్భుతమైన హావభావాలు, భావగర్భితమైన అభినయంతో కళాకారులు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. భక్తి భావాన్ని నృత్య రూపంలో ఆవిష్కరించిన ఈ ప్రదర్శనకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది.

**ఆధ్యాత్మిక శోభతో శరన్నవరాత్రి వేడుకలు**

శంషాబాద్‌లోని శృంగేరి శంకరమఠంలో అక్టోబర్ 10న ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం గోపూజ, గురువందనం, కుంకుమ పూజ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మాధికారి సోమయాజుల శ్రీనివాసరావు తెలిపారు. సంప్రదాయ పూజలతో పాటు భక్తులకు ఆధ్యాత్మిక చింతనను పెంపొందించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. దేవీ ఆరాధనకు ప్రత్యేకమైన శరన్నవరాత్రి రోజుల్లో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు. మఠ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తి కార్యక్రమాలతో పాటు భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే కళా ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. భక్తి, కళ, సంప్రదాయాల సమ్మేళనంగా ఈ వేడుకలు కొనసాగుతున్నాయి.

**సత్య నాట్య అకాడమీ కళాకారుల అద్భుత ప్రదర్శన**

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. హైదరాబాద్ బండ్లగూడ జాగీర్‌కు చెందిన సత్య నాట్య అకాడమీ కళాకారులు తమ నృత్య నైపుణ్యాన్ని చాటిచెప్పారు. సంగీతానికి అనుగుణంగా వేసిన అడుగులు, చేతి ముద్రలు, ముఖ కవళికలు, భావవ్యక్తీకరణతో నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. భరతనాట్యం అనేది కేవలం నృత్యం మాత్రమే కాకుండా భావం, రాగం, తాళం, అభినయాల సమ్మేళనమని కళాకారులు తమ ప్రదర్శన ద్వారా చాటిచెప్పారు. ప్రతి కదలికలోనూ కనిపించిన సాధన, ప్రతి హావభావంలోనూ ప్రతిబింబించిన భావవ్యక్తీకరణ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. భారతీయ శాస్త్రీయ నృత్యకళలోని గొప్పతనాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ ప్రదర్శన మఠ ప్రాంగణంలో భక్తి భావాన్ని మరింత పెంపొందించింది. కళాకారుల ప్రదర్శనను భక్తులు ఆసక్తిగా తిలకించారు. సంప్రదాయ కళారూపాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కలగడంతో ప్రేక్షకుల్లో ఆనందం వెల్లివిరిసింది. దసరా పండుగ ఆధ్యాత్మిక ప్రాధాన్యతకు అనుగుణంగా సాగిన ఈ కార్యక్రమం ఉత్సవాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది.

**సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యం**

శృంగేరి శంకరమఠంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల ప్రధాన ఉద్దేశం సనాతన ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడం, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడమేనని ఆలయ ధర్మాధికారి సోమయాజుల శ్రీనివాసరావు తెలిపారు. పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రజలకు పరిచయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో నృత్యం, సంగీతం, సాహిత్యం, ఆధ్యాత్మికతకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న శాస్త్రీయ కళారూపాలను పరిరక్షించడం ద్వారా మన వారసత్వ సంపదను భవిష్యత్తు తరాలకు అందించవచ్చని వివరించారు. ఆలయాల్లో నిర్వహించే ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల్లో ఆధ్యాత్మిక ఆసక్తిని పెంపొందించడంతో పాటు కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని కల్పిస్తాయని తెలిపారు.

**యువతలో శాస్త్రీయ కళలపై ఆసక్తి పెరగాలి**

ప్రస్తుత ఆధునిక కాలంలో యువత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సోమయాజుల శ్రీనివాసరావు పేర్కొన్నారు. భరతనాట్యం వంటి శాస్త్రీయ నృత్యాలు క్రమశిక్షణ, సాధన, ఏకాగ్రత, కళాత్మక భావవ్యక్తీకరణను పెంపొందిస్తాయని తెలిపారు. చిన్నతనం నుంచే పిల్లలకు సంప్రదాయ కళలపై ఆసక్తి కల్పించడం ద్వారా భారతీయ వారసత్వాన్ని సజీవంగా ఉంచవచ్చని అన్నారు. కళాకారులను ప్రోత్సహించడం, వారికి తగిన వేదికలు కల్పించడం, సాంస్కృతిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం సమాజ బాధ్యతగా భావించాలని సూచించారు.

సత్య నాట్య అకాడమీ కళాకారులు ప్రదర్శించిన నృత్య విన్యాసాలను అభినందిస్తూ, భారతీయ శాస్త్రీయ కళల పరిరక్షణకు ఇటువంటి ప్రదర్శనలు దోహదపడతాయని పేర్కొన్నారు.

**భక్తి.. కళ.. సంప్రదాయాల సమ్మేళనం**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన శృంగేరి శంకరమఠంలో ఆధ్యాత్మికతతో పాటు కళా వైభవాన్ని చాటిచెప్పింది. అమ్మవారి ఆరాధనతో పాటు భారతీయ శాస్త్రీయ నృత్యకళలకు వేదిక కల్పించడం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని, సాంస్కృతిక అనుభూతిని అందించింది. సంప్రదాయ కళారూపాలపై ప్రజల్లో ఆసక్తిని పెంపొందించడంలో ఈ తరహా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మఠంలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు భక్తి, ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తున్నాయి. భక్తుల భాగస్వామ్యంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతుండగా, సాంస్కృతిక ప్రదర్శనలు ఉత్సవాలకు మరింత ప్రత్యేకతను తీసుకొస్తున్నాయి.

## నమస్తేస్తు మహాదుర్గ!

ఆ తల్లిని స్మరించుకోవడం అంటే.. మనల్ని మనం సంస్కరించుకోవడమే! మనలోని అసుర ప్రవృత్తులపై విజయం సాధించడమే!! అమ్మవారి ఆరాధనకు ఉన్నతమైనదిగా పేర్కొనే శరన్నవరాత్రి శోభ అంతటా వెల్లివిరిసి ఉన్నది. విజయదశమి నాడు అమ్మవారు విశేష పూజలు అందుకోనుంది. శ్రీహరి నుంచి ఉద్భవించిన మధుకైటభులు రజోతమో గుణాలకు నిదర్శనాలు. పుట్టడంతోనే.. సృష్టి కార్యానికి విఘాతం కలిగించే ప్రయత్నం మొదలుపెడతారు. బ్రహ్మ అమ్మవారిని ప్రార్థిస్తాడు. బ్రహ్మలోని సృష్టి శక్తి, విష్ణువులోని స్థితి శక్తి, రుద్రుడిలోని లయత్వాన్ని కలగలుపుకొని ఓ మహోన్నతమైన శక్తి ఆవిర్భవించింది. అంతకు ముందెన్నడూ చూడని రూపం. అది అపురూపం. ఆది పరాశక్తి అసలు రూపం అప్పుడు చూశాడు బ్రహ్మ. అనాదిగా సృష్టి అంతా చైతన్యంగా ఉన్న తల్లి.. ఓ రూపాన్ని ధరించింది.
దశదిశలూ విస్తరించిన ఆ స్వరూపం ఆవిష్కృతం కాగానే.. విష్ణువులో చైతన్యం కలిగింది. స్థితి లక్షణం సుస్థిరమైంది. తక్షణ కర్తవ్యం గుర్తుకొచ్చింది. మధుకైటభులపైకి చతుర్భుజ నారాయణుడు యుద్ధానికి వెళ్లాడు. సృష్టిని భయకంపితం చేస్తున్న ఉభయులనూ వెంబడించాడు. పోరు ఒక్క తీరుగా సాగింది. అటు ఇద్దరు.. ఇటు ఒక్కడు. పట్టు చిక్కడం లేదు. సంహరించే వెసులుబాటు కుదరడం లేదు. రజోతమో గుణాలు పేట్రేగినంత కాలం సత్వగుణం ఉనికి ఉత్థానించదు. అంతేకదా! మనలో కోరికలు రెచ్చినంత కాలం, ఈర్ష్యాద్వేషాలు చెలరేగినంత కాలం.. అహంకారం అదుపులోకి రాదు. మమకారం సద్దుమణగదు. నిద్రాణమై ఉన్నా.. ఆ సత్వ గుణమే అప్పుడు శ్రీరామరక్ష!

నమస్తేస్తు మహాదుర్గ!
అతిసౌమ్యాతిరౌద్రాయై
నతాస్తస్యై నమో నమః
నమో జగత్రృతిష్ఠాయై
దేవ్యై కృత్యై నమో నమః॥

అంటుంది దేవీ సప్తశతిలోని అపరాజితా స్తోత్రం. అతి సౌమ్యం ఆ తల్లే! మహా రౌద్రమూ ఆవిడే!! మంచిని లాలించేటప్పుడు గౌరి. చెడును దునుమాడేటప్పుడు చండి. ఈ కలిలో.. మంచి, చెడు రెండూ మనలోనే ఉన్నాయిగా! ఆ మంచిని పెంపొందించేలా ప్రోత్సహించే యుక్తిని లలితగా ప్రసాదిస్తుంది. మనలో పడగలు విప్పే చెడును తుదముట్టించే శక్తిని కాళిగా అనుగ్రహిస్తుంది. ఆ తల్లిని స్మరించుకోవడం అంటే.. మనల్ని మనం సంస్కరించుకోవడమే! మనలోని అసుర ప్రవృత్తులపై విజయం సాధించడమే!! అమ్మవారి ఆరాధనకు ఉన్నతమైనదిగా పేర్కొనే శరన్నవరాత్రి శోభ అంతటా వెల్లివిరిసి ఉన్నది. విజయదశమి నాడు అమ్మవారు విశేష పూజలు అందుకోనుంది. ఆ అపరాజితను కొలిచి.. విజేతలుగా నిలవడానికి ఇదే గొప్ప సందర్భం!

**సృష్టికి ముందు..**

యోగనిద్రలో ఉన్నాడు విష్ణుమూర్తి. ధ్యానముద్రలో ఉన్నాడు రుద్రుడు. శ్రీహరి నాభి నుంచి ఉద్భవించిన బ్రహ్మకు ఏం చేయాలో

పాలుపోలేదు. ఇంతలో ఇద్దరు అసురులు బ్రహ్మ సంగతి తేల్చడానికి సిద్ధమయ్యారు. వాళ్లే మధుకైటభులు. యోగనిద్రలో ఉన్న విష్ణుమూర్తి నుంచి ఆవిర్భవించిన శక్తులే ఈ ఇద్దరు! చైతన్యం నిద్రలోకి జారుకుంటే.. రజోతమో గుణాలు జడలు విప్పుతాయి. సత్వగుణం చేష్టలుడిగి మిన్నకుండిపోతుంది. నిద్ర, బద్ధకం తమో గుణాలకు ప్రతీకలు. కోరికలు, గొడవలు, దుఃఖం రజోగుణ లక్షణాలు. జ్ఞానం, తెలివి, ధర్మం సాత్విక గుణ సంపదలు. చైతన్యం ఉన్నప్పుడే సత్వగుణం రాణిస్తుంది. ఎంతటి దుష్టభావనలు మనలో గూడు కట్టుకున్నా.. ఆ సత్వగుణం ఒకపాలు ఉంటే బతికి బట్టకట్టొచ్చు. ఆ లక్షణమే.. తెలివిని ప్రచోదనం చేస్తుంది. చెడును చెడు అని గుర్తించేలా మార్గం చూపుతుంది. ఆ తెలివే అమ్మవారి పాదాలు పట్టుకోమని చెబుతుంది. ఆ కాసేపు.. నియంత్రణలో ఉంటూ, అమ్మ వారిని ఆశ్రయిస్తే చాలు! మిగతాదంతా ఆమే చూసుకుంటుంది. అమ్మ లీలలోకి వస్తే.. మధుకైటభులు పేట్రేగిపోతున్నారు. అమ్మవారి అనుగ్రహం శ్రీహరిపై కురిసింది. మధుకైటభుల బుద్ధిని భ్రమింపజేసింది తల్లి. 'బుద్ధిః కర్మానుసారిణి' అన్నట్టుగా, తమతో పెనుగులాడుతున్న శ్రీహరికి వరమిస్తామన్నారు ఆ అసురులు. సత్వగుణం జాగృతమైతే.. జ్ఞానం వికసిస్తుంది. ధర్మం నిలబడుతుంది.

# రావులపల్లి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య..
## టంగుటూరు కొత్త రోడ్డు నిర్మాణంపై గ్రామస్తుల ఆశలు!

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 18 । చేవెళ్ల నియోజకవర్గం :** రావులపల్లి రోడ్డు పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పరిశీలించి, పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించిన నేపథ్యంలో, శంకర్‌పల్లి మండలంలోని టంగుటూరు గ్రామ ప్రజలు కూడా తమ గ్రామానికి నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రావులపల్లి రోడ్డు పనుల పురోగతిని స్వయంగా పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించడంపై గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే తరహాలో టంగుటూరు--మోకిల రహదారిని కూడా పరిశీలించి, కొత్త రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని టంగుటూరు గ్రామస్తులు కోరుతున్నారు. టంగుటూరు నుంచి మోకిల మీదుగా పరిసర గ్రామాలకు, హైదరాబాద్ నగరానికి, ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్లేందుకు ఈ మార్గం కీలకంగా ఉపయోగపడుతోంది. ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, పూలు మరియు పాల ఉత్పత్తులను తరలించే వారు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారు. రహదారి పరిస్థితుల కారణంగా ప్రయాణంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. గతంలో ఈ మార్గంలో మాస్టర్ మైండ్స్ పాఠశాల బస్సు ఒరిగిన ఘటనతో పాటు, కారు రోడ్డు పక్కన పొలంలోకి వెళ్లిన ఘటనలు చోటుచేసుకోవడంతో రహదారి భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో కేవలం తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా, టంగుటూరు-మోకిల మధ్య నూతన రహదారి నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ రహదారిపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, రోడ్లు భవనాల శాఖ ద్వారా సమగ్ర నివేదిక రూపొందించి, ప్రతిపాదనలు, నిధుల కేటాయింపు, పరిపాలనా అనుమతులు, పనుల ప్రారంభానికి సంబంధించిన వివరాలను స్పష్టం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. టంగుటూరు రాము రోడ్డు పేరుతో స్థానికంగా ప్రస్తావించే ఈ టంగుటూరు--మోకిల మార్గం విషయంలో కూడా ఎమ్మెల్యే కాలే యాదయ్య చొరవ తీసుకుని సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి నూతన రహదారి నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు. రావులపల్లి రోడ్డు పనుల మాదిరిగానే టంగుటూరు రహదారిపై కూడా ప్రత్యక్ష పరిశీలన చేసి, గ్రామస్తుల చిరకాల డిమాండ్‌కు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# టంగుటూరు నూతన రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

- **ఇతర గ్రామాల రోడ్లపై చొరవ.. టంగుటూరుపై ఎందుకు దృష్టి లేదు?**
- **ఐదు ప్రధాన రహదారులున్నా ప్రయాణ కష్టాలతో గ్రామస్తుల సతమతం**
- **టంగుటూరు--మోకిల రహదారిని పరిశీలించాలని ఎమ్మెల్యే కాలే యాదయ్యకు విజ్ఞప్తి**
- **దసరా కానుకగా నూతన రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజల ఆశ**

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 18 । చేవెళ్ల నియోజకవర్గం :** హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు సమీపంలో ఉన్న శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామ ప్రజలకు మాత్రం రహదారుల కష్టాలు తప్పడం లేదు. మండలంలోని పలు గ్రామాల్లో రోడ్డు పనులను పరిశీలిస్తూ, నూతన రహదారుల నిర్మాణానికి చొరవ చూపుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య టంగుటూరు గ్రామ రహదారులపై కూడా దృష్టి సారించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామానికి ఐదు ప్రధాన రహదారులు ఉన్నప్పటికీ, వాటి పరిస్థితి సరిగా లేకపోవడంతో వాహనదారులు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా టంగుటూరు-మోకిల రహదారిపై నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పూలు, పాల ఉత్పత్తులను తరలించే రైతులకు కూడా ప్రయాణం కష్టంగా మారుతోందని చెబుతున్నారు. గతంలో ఈ మార్గంలో చోటుచేసుకున్న వాహన ప్రమాద ఘటనలు రహదారి భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంటున్నారు. ఇతర గ్రామాల రోడ్ల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య టంగుటూరు గ్రామానికి కూడా వచ్చి రహదారుల పరిస్థితిని స్వయంగా పరిశీలించాలని కోరుతున్నారు. టంగుటూరు గ్రామానికి నూతన రహదారి నిర్మాణం చేపట్టాలని గతంలోనూ పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ, తమ సమస్యకు పరిష్కారం లభించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, రోడ్లు భవనాల శాఖ ద్వారా సమగ్ర నివేదిక రూపొందించి, నిధుల మంజూరుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**ఎమ్మెల్యే కాలే యాదయ్య టంగుటూరు రహదారిపై ఎప్పుడు దృష్టి సారిస్తారు?**

ఇతర గ్రామాల రోడ్లపై చూపుతున్న చొరవ టంగుటూరు గ్రామ రహదారుల విషయంలోనూ కనిపించాలని ప్రజలు కోరుతున్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో టంగుటూరు గ్రామం కూడా భాగమేనని, తమ సమస్యను ఎందుకు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. తమ విజ్ఞప్తులకు స్పందించి నూతన రహదారి నిర్మాణానికి కార్యాచరణ రూపొందించాలని ఎమ్మెల్యేను కోరుతున్నారు. దసరా పండుగ సందర్భంగా టంగుటూరు గ్రామానికి నూతన రోడ్డు నిర్మాణం రూపంలో అభివృద్ధి కానుక అందిస్తే తమ చిరకాల సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కాలే యాదయ్య, సంబంధిత అధికారులు స్పందించి టంగుటూరు--మోకిల రహదారితో పాటు గ్రామంలోని ఇతర ప్రధాన రహదారుల పరిస్థితిని పరిశీలించి, నూతన రోడ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- **సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు**

**ఉప్పల్, అక్టోబర్ 18 (భవిష్యత్ ప్రజాపాలన):** ఉప్పల్ బగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయత, ఐక్యతను చాటిచెప్పేలా వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. పూల పండుగ విశిష్టతను చాటుతూ సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన సంబరాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలకమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బాగాయత్ అధ్యక్షుడు మేకల మధుసూదన్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను సత్కరించిన సర్పంచ్
## దసరా పండుగ వేళ మానవత్వం చాటిన సర్పంచ్

- **మైనంపల్లిలో దసరా సంబురం - కార్మికులకు బట్టలు అందించిన సర్పంచ్ రాంసింగ్ నాయక్**

**మైనంపల్లి, భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద్య :** మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మిక సిబ్బందికి దసరా పండుగ కానుకగా సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ కొత్త బట్టలు అందించారు. గ్రామ అభివృద్ధిలో, పారిశుద్ధ్య పనుల్లో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సేవలను గుర్తించి, దసరా పండుగ దసరా పండుగ సందర్భంగా వారికి కొత్త వస్త్రాలను అందించి సత్కరించారు. సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ధర్మవిజయానికి ప్రతీక..
## గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా :** గిరిజనుల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నిండాలి.. విద్య, ఐక్యత, ఆత్మగౌరవంతో సమాజం ముందుకు సాగాలి. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాంకుడోత్ హనుమాన్ నాయక్.

**ప్రజాపాలన- ప్రత్యేక ఇంటర్వ్యూ**

**ప్రజా పాలన జర్నలిస్ట్:** దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మీరు ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారు?

**నాయక్:** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నా హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలోని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఐక్యతతో, సోదరభావంతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, యువతకు మంచి భవిష్యత్తు లభించాలని, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, పేదలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నాను. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, నూతన ఉత్సాహం, విజయాలను తీసుకురావాలి.

**ప్రజా పాలన జర్నలిస్ట్:** దసరా పండుగను ఎందుకు జరుపుకుంటారు? ఈ పండుగ వెనుక ఉన్న ప్రధాన సందేశం ఏమిటి?

**నాయక్:** దసరా లేదా విజయదశమి భారతీయ సంస్కృతిలో విశిష్టమైన పండుగ. హిందూ సంప్రదాయాల్లో చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ఇది ప్రతీకగా భావిస్తారు. దుర్గామాత మహిషాసురుడిని సంహరించిన విజయాన్ని కొన్ని సంప్రదాయాలు స్మరించుకుంటే, మరికొన్ని సంప్రదాయాల్లో శ్రీరాముడు రావణుడిపై సాధించిన విజయాన్ని గుర్తుచేసుకుంటారు. ప్రాంతాలను బట్టి ఆచారాలు, కథనాలు భిన్నంగా ఉంటాయి. అయితే అన్ని సంప్రదాయాల్లోనూ ధర్మం, ధైర్యం, న్యాయం, సత్యం, మంచి ఆలోచనల ప్రాధాన్యత ప్రధానంగా కనిపిస్తాయి. మనలోని ద్వేషం, అసూయ, అహంకారం వంటి చెడు లక్షణాలను తొలగించుకుని మానవత్వంతో జీవించడమే ఈ పండుగ అందించే గొప్ప సందేశం.

**ప్రజా పాలన జర్నలిస్ట్:** గిరిజనులు దసరా పండుగను ఎందుకు జరుపుకుంటారు? గిరిజన సమాజంలో ఈ పండుగకు ఉన్న ప్రాధాన్యత ఏమిటి?

**నాయక్:** గిరిజన సమాజంలో పండుగలు ప్రకృతి, సంప్రదాయాలు, కుటుంబ బంధాలు, సామాజిక ఐక్యతతో ముడిపడి ఉంటాయి. అయితే తెలంగాణలోని అన్ని గిరిజన తెగలు దసరాను ఒకే విధంగా జరుపుకుంటాయని చెప్పలేం. లంబాడీ, బంజారా సమాజాలతో పాటు వివిధ గిరిజన సమూహాల్లో స్థానిక ఆచారాలు, కుటుంబ సంప్రదాయాలు, ప్రాంతీయ విశ్వాసాల ఆధారంగా పండుగల నిర్వహణలో వైవిధ్యం ఉంటుంది. దసరా సందర్భంగా అనేక కుటుంబాలు అమ్మవారిని పూజిస్తూ తమ కుటుంబ శ్రేయస్సు, పంటల అభివృద్ధి, పిల్లల భవిష్యత్తు, సమాజ సౌభాగ్యం కోసం ప్రార్థిస్తాయి. కొన్నిచోట్ల బంధుమిత్రులు కలుసుకోవడం, సంప్రదాయ దుస్తులు ధరించడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వంటి ఆచారాలు కనిపిస్తాయి. మన సంస్కృతిని కాపాడుకుంటూ, భావితరాలకు సంప్రదాయాల విలువను తెలియజేయడం మన బాధ్యత.

**ప్రజా పాలన జర్నలిస్ట్:** గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి ఎలాంటి చర్యలు అవసరం?

**నాయక్:** గిరిజన సంస్కృతి మన సమాజానికి గొప్ప వారసత్వం. మన భాషలు, జానపద గేయాలు, నృత్యాలు, సంప్రదాయ దుస్తులు, ఆచారాలు, కళలు భావితరాలకు అందించాల్సిన విలువైన సంపద. ఆధునిక జీవన విధానాన్ని స్వీకరిస్తూనే మన మూలాలను మరచిపోకూడదు. గిరిజన పిల్లలకు తమ మాతృభాష, చరిత్ర, సంస్కృతి గురించి అవగాహన కల్పించాలి. యువత సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలి. సంప్రదాయ కళాకారులను ప్రోత్సహించాలి. గిరిజన సంస్కృతిని కేవలం పండుగలకే పరిమితం చేయకుండా, విద్యా కార్యక్రమాలు, సాంస్కృతిక వేదికలు, పరిశోధనల ద్వారా విస్తృతంగా పరిచయం చేయాలి. మన సంప్రదాయాలను గౌరవించడం అంటే మన పూర్వీకుల జీవన విధానాన్ని, వారి జ్ఞానాన్ని గౌరవించడమే.

**ప్రజా పాలన జర్నలిస్ట్:** గిరిజన సమాజ అభివృద్ధిలో విద్య ఎంత కీలక పాత్ర పోషిస్తుంది? యువతకు మీరిచ్చే సందేశం ఏమిటి?

**నాయక్:** గిరిజన సమాజ అభివృద్ధికి విద్య అత్యంత కీలకం. విద్య ద్వారానే యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయి. ఉన్నత విద్య, సాంకేతిక నైపుణ్యాలు, పోటీ పరీక్షలపై అవగాహన, ఉపాధి అవకాశాల వినియోగం ద్వారా యువత తమ జీవితాలను మెరుగుపరుచుకోవచ్చు. తల్లిదండ్రులు పిల్లల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ధైర్యాన్ని కోల్పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ విద్యా పథకాలు, వసతి సదుపాయాలు, స్కాలర్‌షిప్‌ల గురించి తెలుసుకోవాలి. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. ప్రతి గిరిజన కుటుంబం నుంచి విద్యావంతులు, నిపుణులు, ప్రజాసేవకులు ఎదగాలని నేను కోరుకుంటున్నాను.

**ప్రజా పాలన జర్నలిస్ట్:** గిరిజనుల హక్కులు, సంక్షేమం, సామాజిక అభివృద్ధి కోసం మీ అభిప్రాయంలో ఏ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి?

**నాయక్:** గిరిజన సమాజానికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, ఉపాధి అవకాశాలు, తాగునీరు, రహదారులు, నివాస సదుపాయాలు, అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుబాటులో ఉండటం చాలా ముఖ్యం. గిరిజనుల హక్కులు, భూమి, అటవీ వనరులకు సంబంధించిన చట్టపరమైన రక్షణలపై అవగాహన పెంచాలి. అర్హులైన వారికి అందాల్సిన ప్రయోజనాలు సక్రమంగా చేరేలా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి. గిరిజన మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి. యువతకు నైపుణ్య శిక్షణ అందించాలి. గిరిజన ప్రాంతాల సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు చూపే విధంగా సంఘాలు, ప్రజలు, ప్రభుత్వ వ్యవస్థలు కలిసి పనిచేయాలి. హక్కులపై అవగాహనతో పాటు బాధ్యతాయుతమైన ప్రజా భాగస్వామ్యం కూడా అవసరం.

**ప్రజా పాలన జర్నలిస్టు:** పండుగలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంలో ఎలా ఉపయోగపడతాయి?

**నాయక్:** పండుగలు మనుషులను దగ్గర చేసే గొప్ప సందర్భాలు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కలుసుకోవడం ద్వారా అనుబంధాలు బలపడతాయి. ఇతరుల సంప్రదాయాలను గౌరవించడం, భిన్నత్వాన్ని అంగీకరించడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం వంటి మంచి లక్షణాలు సమాజంలో పెరగాలి. పండుగ ఆనందం ప్రతి ఇంటికీ చేరాలంటే పేద కుటుంబాలను ఆదుకోవాలి. వృద్ధులు, అనాథలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారిని గుర్తించి సహాయం చేయాలి. కులం, మతం, ప్రాంతం వంటి భేదాలకు అతీతంగా మనమంతా ఒకే సమాజానికి చెందినవారమనే భావనతో ముందుకు సాగాలి. ఐక్యత ఉన్నచోట అభివృద్ధికి మార్గం సుగమమవుతుంది. ప్రజల మధ్య పరస్పర గౌరవం పెరిగినప్పుడే శాంతియుతమైన సమాజాన్ని నిర్మించగలం.

**ప్రజా పాలన జర్నలిస్ట్:** దసరా సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత గురించి ప్రజలకు ఏమి చెప్పాలనుకుంటున్నారు?

**నాయక్:** పండుగలను ఆనందంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి, నీటిని వృథా చేయకూడదు. పండుగ వేడుకల్లో శబ్దం వల్ల చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రకృతిని గౌరవించడం మన సంప్రదాయాల్లోని ముఖ్యమైన విలువ. ముఖ్యంగా గిరిజన జీవన విధానంలో ప్రకృతితో అనుబంధానికి ప్రత్యేక స్థానం ఉంది. అందువల్ల అడవులు, చెట్లు, నీటి వనరులను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. పండుగల సందర్భంగా సేవాభావాన్ని పెంపొందించుకుని, సమాజానికి మేలు చేసే కార్యక్రమాల్లో పాల్గొనాలి. మన ఆనందం ఇతరులకు ఇబ్బందిగా మారకుండా చూసుకోవడమే నిజమైన సామాజిక బాధ్యత.

**ప్రజా పాలన జర్నలిస్ట్ :** చివరిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, గిరిజన సమాజానికి దసరా సందర్భంగా మీ ప్రత్యేక సందేశం ఏమిటి?

**నాయక్:** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, యువతకు మంచి భవిష్యత్తు లభించాలని, రైతులు అభివృద్ధి సాధించాలని, మహిళలు ఆత్మగౌరవంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. గిరిజన సమాజం విద్య, ఉపాధి, సామాజిక చైతన్యం, ఆర్థిక అభివృద్ధిలో మరింత ముందుకు సాగాలి. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలి. ప్రజలందరూ ఐక్యతతో, పరస్పర గౌరవంతో జీవిస్తూ తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ప్రతి ఇంటా ఆనందం, ప్రతి హృదయంలో మానవత్వం, ప్రతి కుటుంబంలో అభివృద్ధి, రాష్ట్రంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాను.

**నాయక్ దసరా ప్రత్యేక కొటేషన్**

దసరా అంటే పండుగ సంబరం మాత్రమే కాదు.. ధర్మాన్ని ఆచరించే సంకల్పం. గిరిజన సంస్కృతి అంటే గత వైభవం మాత్రమే కాదు.. భావితరాలకు అందించాల్సిన అమూల్యమైన వారసత్వం. విద్య మనకు వెలుగునివ్వాలి.. ఐక్యత మనకు బలాన్నివ్వాలి.. మానవత్వం మనకు మార్గం చూపాలి. దుర్గామాత ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలి.. గిరిజన సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి.. ప్రతి ఇంటా విజయదశమి వెలుగులు నిండాలి.

# దాండియా సంబరాల్లో విషాదం.. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై ఆగ్రహం!

- కేరింతలు కాస్తా హాహాకారాలయ్యాయి.. విద్యుత్ లైటింగ్ స్తంభాలు కూలి విద్యార్థినిపై మృత్యుపంజా
- కవల అక్కాచెల్లెళ్లకు తీవ్ర గాయాలు.. సోనా మృతి, మీనా చికిత్సతో కోలుకుంటున్న వైనం
- పలువురు విద్యార్థినులకు గాయాలు.. ప్రమాదానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం:** దసరా పండుగకు ఒక్కరోజు ముందు.. కళాశాల ప్రాంగణమంతా పండుగ సందడి. రంగురంగుల విద్యుత్ దీపాలు.. డీజే పాటలు.. విద్యార్థినీ విద్యార్థుల కేరింతలు.. దాండియా నృత్యాలతో ఆ ప్రాంతమంతా ఉత్సాహభరితంగా మారింది. మరికొద్ది గంటల్లో పండుగ సెలవులకు వెళ్లి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాల్సిన విద్యార్థుల జీవితాల్లో ఒక్కసారిగా విషాదం అలుముకుంది. బలమైన ఈదురుగాలులకు భారీ లైటింగ్ స్తంభాలు కూలిపోవడంతో సంబరాల ప్రాంగణం రోదనలతో మార్మోగింది. ఈ దుర్ఘటనలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థిని నారాయణదాసు సోనా (18) తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా, ఆమె కవల సోదరి మీనా గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. మరికొందరు విద్యార్థినులు కూడా గాయపడటంతో ఒక్కసారిగా కళాశాల ప్రాంగణంలో భయాందోళనలు నెలకొన్నాయి.

**ఉత్సవాల వేళ మృత్యుఘోష**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల పరిధిలోని హైదరాబాద్ నాదర్‌గుల్ ప్రాంతంలో ఉన్న ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్ర, శనివారాల్లో 'సంగమం--2026' పేరుతో జాతీయ స్థాయి సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం దాండియా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు, విద్యార్థినుల కోసం వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాట్లు చేసి, భారీ విద్యుత్ లైటింగ్ సెట్టింగులు ఏర్పాటు చేశారు. డీజే పాటలకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా గడుపుతున్నారు. అయితే, వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటుచేసుకుని బలమైన ఈదురుగాలులు వీయడంతో ప్రమాదం సంభవించింది. విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన ప్రాంగణంలో అడ్డంగా అమర్చిన భారీ లైటింగ్ పోల్ ఒక్కసారిగా ఒరిగి కిందపడింది. దానికి అనుసంధానంగా ఉన్న నిలువు లైటింగ్ స్తంభాలు కూడా కూలిపోయాయి. ఆ సమయంలో అక్కడ పెద్ద సంఖ్యలో విద్యార్థినులు ఉండటంతో తప్పించుకునే అవకాశం లేక పలువురు గాయాలపాలయ్యారు. క్షణాల వ్యవధిలోనే పండుగ వాతావరణం భయానకంగా మారింది. అప్పటివరకు పాటలు, కేరింతలతో సందడిగా ఉన్న ప్రాంగణం బాధితుల ఆర్తనాదాలతో మార్మోగింది.

**కవల సోదరీమణుల్లో ఒకరు మృతి**

ఈ ప్రమాదంలో బీటెక్ ఈఈఈ మొదటి సంవత్సరం చదువుతున్న నారాయణదాసు సోనా తీవ్రంగా గాయపడ్డారు. ఆమెను చికిత్స నిమిత్తం కామినేని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారు. సోనా కవల సోదరి మీనా కూడా ప్రమాదంలో గాయపడగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. కవల అక్కాచెల్లెళ్లు ఇద్దరూ కళాశాల హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నారని బంధువులు తెలిపారు. వారి స్వస్థలం వరంగల్. ప్రమాదంలో కుమార్తె మృతి చెందిన విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు నారాయణదాసు అశోక్, లక్ష్మి హుటాహుటిన కామినేని ఆస్పత్రికి చేరుకున్నారు. కన్నకూతురిని కోల్పోయిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించడం అక్కడున్నవారిని కలచివేసింది. ఒకేరోజు ఇద్దరు కూతుళ్లతో ఆనందంగా దసరా పండుగ జరుపుకోవాల్సిన కుటుంబంలో ఈ ఘటన తీరని విషాదాన్ని నింపింది.

**మరో పలువురు విద్యార్థినులకు గాయాలు**

ఈ ప్రమాదంలో సోనా, మీనాతో పాటు మరికొందరు విద్యార్థినులు గాయపడ్డారు. క్షతగాత్రులను వివిధ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించారు. పలువురు విద్యార్థినులు గాయాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులు సూచించారు. ప్రమాదం జరిగిన తీరుపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

**యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమా?**

భారీ విద్యుత్ లైటింగ్ స్తంభాలను ఏర్పాటు చేసే సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించారా? బలమైన గాలులు వీచినప్పుడు ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారా? విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన ప్రాంగణంలో భారీ సెట్టింగుల నిర్మాణం ఎంతవరకు సురక్షితంగా ఉంది? వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు కార్యక్రమాన్ని కొనసాగించడంపై నిర్వాహకులు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కళాశాల ఉత్సవాల నిర్వహణలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండగా, ఈ ఘటన భద్రతా ఏర్పాట్లపై ఆందోళన కలిగిస్తోంది. ప్రమాదానికి కారణాలు, లైటింగ్ నిర్మాణాల ఏర్పాటు, భద్రతా చర్యలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాల్సిన అవసరం ఉంది. యాజమాన్యం నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

**సీఎం దిగ్భ్రాంతి.. బాధ్యులపై చర్యలకు ఆదేశాలు**

విద్యార్థిని మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబానికి సంతాపం తెలిపారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రమాదానికి కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా విద్యార్థిని మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాలు**

కళాశాలలో జరిగిన ప్రమాదంపై విద్యార్థి సంఘాల నాయకులు, బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందంటూ నిరసనకు దిగారు. ఈ క్రమంలో కళాశాల అద్దాలు ధ్వంసం కావడం, కార్లు దెబ్బతినడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**కళ్ల ముందే కూలిపోయిన లైటింగ్ స్తంభాలు**

"కాలేజీ ఫెస్ట్‌లో భాగంగా దాండియా కార్యక్రమం నిర్వహించారు. శనివారం సాయంత్రం వర్షపు చినుకులతో విద్యుత్ స్తంభాల కింద నేల తడిగా మారింది. అదే సమయంలో బలమైన గాలి వీయడంతో ఒక్కసారిగా లైటింగ్ స్తంభాలు కూలిపోయాయి. నేను కూడా స్నేహితులతో కలిసి అక్కడే డ్యాన్స్ చేస్తున్నాను. నాకు అడుగు దూరంలోనే స్తంభాలు పడిపోయాయి. మా స్నేహితుల్లో చాలామందికి గాయాలయ్యాయి" అని కళాశాల విద్యార్థిని బి. హాసిని ప్రమాదం జరిగిన తీరును వివరించారు.

**భద్రతే ముఖ్యం.. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకూడదు**

విద్యాసంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థుల్లో ప్రతిభను, ఐక్యతను పెంపొందించేందుకు ఉపయోగపడుతుంది. అయితే, ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు. భారీ లైటింగ్ సెట్టింగులు, విద్యుత్ పరికరాలు, వేదికల నిర్మాణం, వాతావరణ పరిస్థితులపై ముందస్తు తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఒక్క నిర్లక్ష్యం విద్యార్థుల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతుందని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. పండుగ వేళ నవ్వులతో నిండాల్సిన విద్యార్థుల జీవితాల్లో విషాదం అలుముకుంది. ఒక విద్యార్థిని ప్రాణాలు కోల్పోగా, మరో విద్యార్థిని ఆస్పత్రిలో కోలుకుంటోంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవడంతో పాటు, విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రాచరిక వైభవం

అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాల్లో మైసూర్ ఒకటి. ఇక్కడ అమ్మవారు చాముండేశ్వరిగా పూజలు అందుకుంటున్నది. శరన్నవరాత్రుల సందర్భంగా మైసూర్ ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. ఇక మైసూర్ రాజప్రాసాదంలో జరిగే దసరా ఉత్సవాలు చూసేందుకు దేశవిదేశాల నుంచి పర్యాటకులు తరలివస్తారు. మైసూర్ ప్యాలెస్‌లో 1610లో రాజా వడయార్ తొలిసారిగా విజయదశమి ఉత్సవాలు నిర్వహించాడట.

**రాచరిక వైభవం**

1805లో కృష్ణరాజ వడయార్-3 హయాంలో దసరా సందర్భంగా ప్రత్యేక దర్బార్ నిర్వహించే సంప్రదాయం మొదలైంది. రాజకుటుంబీకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ఈ వేడుకకు హాజరవుతారు. రాజభవనంలో జరిగే ప్రత్యేక పూజల్లో పాలుపంచుకుంటారు. విజయదశమి నాడు జరిగే ఊరేగింపు గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే. రాచవీధుల్లో ఏనుగులు రాజసంతో సాగిపోతుంటాయి. అంబారీపై కొలువై ఊరేగుతూ వచ్చే అమ్మవారిని దర్శించుకోవడానికి లక్షల మంది ఎదురు చూస్తుంటారు. దీనిని జంబూస్వారీ అని పిలుస్తారు. రాజభవనం దగ్గర మొదలయ్యే ఊరేగింపు బన్నిమంటప్ వరకు సుమారు నాలుగున్నర కిలోమీటర్లు కొనసాగుతుంది. ఎర్రతివాచీ స్వాగతాలు, పోలీసుల కవాతులు, కళాకారుల నృత్యాలు, వాద్యాల హోరు.. దసరా ఉత్సవాన్ని కలకాలం గుర్తుండిపోయేలా చేస్తాయి. దసరా సందర్భంగా ప్యాలెస్ ఎదురుగా ఉన్న మైదానంలో ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి.

# గోపులారంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

- గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ నరసన్నోళ్ల జయంత్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
- మాజీ సర్పంచులు భయానంద్, పొడవు శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకుల భాగస్వామ్యం
- మహిళల ఆటపాటలతో సందడిగా బతుకమ్మ వేడుకలు
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా పూల పండుగ
- భావితరాలకు బతుకమ్మ విశిష్టతను తెలియజేయాలని పిలుపు

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 18 । చేవెళ్ల నియోజకవర్గం :** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం గోపులారం గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ నరసన్నోళ్ల జయంత్ ఆధ్వర్యంలో మహిళలు, గ్రామస్థులు, యువకులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు సంప్రదాయబద్ధంగా ఆటపాటలు నిర్వహిస్తూ పండుగకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుంది. కుటుంబాల సంక్షేమం, పాడిపంటల సమృద్ధి, ప్రకృతి సౌభాగ్యాన్ని ఆకాంక్షిస్తూ మహిళలు పూలను పూజించడం ఈ పండుగలో ప్రత్యేకత. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చడం, సంప్రదాయ పాటలు పాడుతూ వలయాకారంలో ఆడడం మహిళల సృజనాత్మకతను, సామూహిక ఐక్యతను ప్రతిబింబిస్తాయి. కులమతాలకు అతీతంగా మహిళలు ఒకచోట చేరి ఆనందాన్ని పంచుకోవడం ఈ పండుగ గొప్పతనం. బతుకమ్మ వేడుకలు మహిళలకు తమ సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే వేదికగా నిలుస్తాయని, చిన్నారులు, యువతులకు బతుకమ్మ పాటలు, పూల ప్రాముఖ్యత, పండుగ వెనుక ఉన్న సాంస్కృతిక విశిష్టతను వివరించాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఆధునిక జీవనశైలిలోనూ తెలంగాణ వారసత్వాన్ని కాపాడుతూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తొండ కల్పన, గొట్టయ్య, చిమల సాయికుమార్, చిలుకూరి శ్రీకాంత్, నరసింహ, వినోద, మాజీ సర్పంచులు భయానంద్, పొడవు శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి.

# మానసిక సమస్యలకు చికిత్స అంటే కేవలం మందులు వాడడమే కాదు.. ఇలా కూడా చేయాలి..

మానసిక ఆరోగ్య సమస్యలకు చికిత్స అంటే కేవలం మందులు వాడడం లేదా చికిత్సా నిపుణులతో మాట్లాడడమే కాదు. బాధితుల సమస్యలను శ్రద్ధగా వినడం, వారి భావాలను అర్థం చేసుకోవడం, గౌరవంగా వ్యవహరించడం కూడా అంతే ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి వ్యక్తి పరిస్థితి, అవసరాలు, అభిరుచులు భిన్నంగా ఉంటాయి కాబట్టి చికిత్సలో వారి అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. తమ సమస్యలను ఎలాంటి

భయం, సంకోచం లేకుండా చెప్పుకునే అవకాశం కల్పించడంతోపాటు, వారిని తప్పుగా అర్థం చేసుకోకుండా పూర్తి వివరాలను తెలుసుకోవడానికి వైద్యులు, చికిత్సా నిపుణులు తగిన ప్రశ్నలు అడగాలని చెబుతున్నారు.

**మందులు ఎందుకు ఇస్తారు..**

కుంగుబాటు, ఆందోళన, ద్విధ్రువ మానసిక రుగ్మత వంటి సమస్యల నిర్వహణలో మందులు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఏ మందులు ఎందుకు ఇస్తున్నారు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి, ఎంతకాలం వాడాలి, ఎలాంటి దుష్ప్రభావాలు ఉంటాయి అనే విషయాలను రోగులకు స్పష్టంగా వివరించాలి. మందులు వాడిన తర్వాత ఇబ్బందులు ఎదురైనా, ఆశించిన ఫలితాలు కనిపించకపోయినా వైద్యులతో నిస్సంకోచంగా చర్చించాలని సూచిస్తున్నారు. చికిత్సకు సంబంధించిన నిర్ణయాల్లో రోగులను భాగస్వాములను చేయడం వల్ల వారిలో విశ్వాసం పెరుగుతుందని, తమ ఆరోగ్యంపై తమకూ నియంత్రణ ఉందనే భావన కలుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

**సమస్యలను చెప్పుకుంటే సరిపోదు..**

మానసిక చికిత్స అంటే సమస్యలను చెప్పుకోవడంతోనే ముగిసిపోదు. తమ భావాలను అర్థం చేసుకోవడం, ప్రతికూల ఆలోచనా విధానాలను గుర్తించడం, సమస్యలను ఎదుర్కొనే నైపుణ్యాలను అలవర్చుకోవడం, ఆరోగ్యకరమైన సంబంధాలను పెంపొందించుకోవడం వంటి అంశాల్లో ఇది సహాయపడుతుంది. చికిత్సా నిపుణులు రోగులకు ఆదేశాలు ఇవ్వడం కంటే, వారితో కలిసి పనిచేయడం ముఖ్యం. అలాగే ఒకే రకమైన మానసిక సమస్యతో బాధపడుతున్న ఇద్దరు వ్యక్తులకు ఒకే విధమైన చికిత్స సరిపోదు. వారి జీవనశైలి, కుటుంబ పరిస్థితులు, ఆర్థిక స్థితి, సాంస్కృతిక నేపథ్యం, వ్యక్తిగత లక్ష్యాలను పరిగణనలోకి తీసుకుని చికిత్సను రూపొందించాలి. కొందరికి మందులు, మరికొందరికి మానసిక చికిత్స, ఇంకొందరికి ఈ రెండూ అవసరం అవుతాయి.

**గోప్యత, స్వేచ్ఛ అవసరం..**

మంచి మానసిక ఆరోగ్య సంరక్షణలో రోగుల గౌరవం, వ్యక్తిగత గోప్యత, స్వేచ్ఛకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. తమ ఆరోగ్య పరిస్థితి గురించి సులభంగా అర్థమయ్యే సమాచారం పొందడం, చికిత్సకు సంబంధించిన నిర్ణయాల్లో పాల్గొనడం ప్రతి రోగికి అవసరం. చికిత్స లక్ష్యాలను కూడా వారి అభిప్రాయాలతో కలిసి నిర్ణయించాలి. కొందరికి తిరిగి ఉద్యోగంలో చేరడం, మరికొందరికి కుటుంబ సంబంధాలను మెరుగుపరచుకోవడం లేదా రోజువారీ పనులను సులభంగా చేసుకోగలగడం విజయంగా ఉంటాయి. క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించడం, చికిత్సలో ఎదురవుతున్న అనుభవాలను పంచుకోవడం ద్వారా అవసరమైన మార్పులు చేసుకోవచ్చు. లక్షణాలను తగ్గించడమే కాకుండా, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపేలా చేయడమే సమర్థవంతమైన మానసిక ఆరోగ్య సంరక్షణ లక్ష్యమని నిపుణులు చెబుతున్నారు.

# పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ తగ్గించడంలో గుర్రపు స్వారీ ఎంతో మేలు.. అధ్యయనంలో వెల్లడి..

అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్‌షుట్జ్ మెడికల్ క్యాంపస్ పరిశోధకులు నిర్వహించిన తాజా అధ్యయనంలో ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి.

**గుర్రపు స్వారీ చేసిన పిల్లలకు ప్రయోజనం..**

యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్‌షుట్జ్ మెడికల్ క్యాంపస్ పరిశోధకులు చేపట్టిన ఈ పరిశోధనలో, చికిత్సలో భాగంగా గుర్రపు స్వారీ చేసిన ఆటిజం పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ గణనీయంగా మెరుగుపడినట్లు వెల్లడైంది. అలాగే గుర్రపు స్వారీ చేయకపోయినా, గుర్రాలతో నేరుగా సంబంధం లేకపోయినా, గుర్రాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్న పిల్లల్లోనూ కొన్ని సానుకూల మార్పులు కనిపించాయి. ఆటిజంతోపాటు మరో మానసిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పిల్లలను పరిశోధకులు అధ్యయనం చేశారు. ఇందుకోసం పిల్లలను మూడు బృందాలుగా విభజించారు. మొదటి బృందంలోని పిల్లలకు చికిత్సలో భాగంగా గుర్రపు స్వారీ చేయించారు. రెండో బృందంలోని పిల్లలను గుర్రాల శిక్షణ కేంద్రానికి తీసుకెళ్లి, గుర్రాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొనేలా చేశారు. అయితే వీరికి గుర్రపు స్వారీ చేయించలేదు. గుర్రాలతో నేరుగా మమేకమయ్యే అవకాశమూ కల్పించలేదు. మూడో బృందంలోని పిల్లలను నిరీక్షణ జాబితాలో ఉంచి, అధ్యయన కాలంలో ఈ రెండు విధానాల్లోనూ పాల్గొననివ్వలేదు.

**ఫలితాలు ఎలా వచ్చాయి..**

గుర్రపు స్వారీ చేసిన పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ తగ్గుదల మిగతా రెండు బృందాలతో పోలిస్తే

గణనీయంగా ఎక్కువగా కనిపించింది. అయితే ప్రయోజనాలు గుర్రపు స్వారీ చేసిన పిల్లలకే పరిమితం కాలేదు. గుర్రాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్న రెండు బృందాల పిల్లల్లోనూ, నిరీక్షణ జాబితాలో ఉన్న పిల్లలతో పోలిస్తే చిరాకు తగ్గడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, సామాజికంగా మెలగడం వంటి అంశాల్లో మెరుగుదల కనిపించింది. గుర్రపు స్వారీతోపాటు, గుర్రాలకు సంబంధించిన క్రమబద్ధమైన కార్యకలాపాలు కూడా పిల్లలకు ప్రయోజనం కలిగిస్తాయని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి. పిల్లలు, గుర్రాల మధ్య పరస్పర చర్యలు వారి ప్రవర్తన, భావోద్వేగ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం కల్పిస్తాయని పరిశోధకులు భావిస్తున్నారు. సాధారణ వైద్య చికిత్సా వాతావరణానికి భిన్నంగా ఉండే ఈ అనుభవం పిల్లలపై సానుకూల ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు.

**గుర్రాలు, పిల్లల మధ్య బంధం..**

యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్‌షుట్జ్‌లో మనోరోగ శాస్త్ర విభాగం ప్రొఫెసర్‌గా, చిల్డ్రన్స్ హాస్పిటల్ కొలరాడోలో లైసెన్స్ పొందిన క్లినికల్ సైకాలజిస్ట్‌గా పనిచేస్తున్న రాబిన్ గాబ్రియెల్స్ మాట్లాడుతూ, గుర్రాలు పిల్లలను సహజంగా అంగీకరిస్తాయని, వారిశరీర భాషకు స్పందిస్తాయని వివరించారు.

**ప్రయోజనాల కోసం గుర్రపు స్వారీ తప్పనిసరా?**

ఈ అధ్యయనంలో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, గుర్రపు స్వారీ చేయకపోయినా కొన్ని ప్రయోజనాలు కనిపించడం. గుర్రపు స్వారీ చేయని బృందంలోని పిల్లలు కూడా గుర్రాల శిక్షణ కేంద్రంలో వివిధ కార్యకలాపాల్లో పాల్గొన్నారు.

## జుట్టు రాలడానికి వారం క్రితం వచ్చిన మార్పులే కారణమా.. నిపుణులు ఏమంటున్నారు..?

జుట్టు రాలడం అనేది చాలామందిని వేధించే సాధారణ సమస్య. సాధారణం కంటే ఎక్కువగా జుట్టు రాలుతుండటాన్ని గమనించినప్పుడు దానికి కారణమేంటో తెలియక చాలామంది ఆందోళన చెందుతుంటారు.

**అధిక ఒత్తిడి ఉంటే..**

శరీరం తీవ్రమైన అనారోగ్యం, అధిక ఒత్తిడి లేదా తక్కువ సమయంలో బరువు తగ్గించే ఆహార నియమాల వంటి పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు, జుట్టు పెరిగే దశలో ఉన్న కుదుళ్లలో చాలా వరకు విశ్రాంతి దశలోకి వెళ్తాయని వారు తెలిపారు. ఈ దశలో సుమారు 100 రోజుల పాటు కొనసాగిన తర్వాత జుట్టు రాలడం మొదలవుతుందని పేర్కొన్నారు. అందువల్ల జుట్టు రాలడానికి కారణాన్ని గుర్తించాలనుకునేవారు గత వారం రోజుల్లో జరిగిన మార్పులకే పరిమితం కాకుండా, సుమారు మూడు నెలల క్రితం ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, అనారోగ్యం వంటి అంశాల్లో ఏవైనా మార్పులు జరిగాయా అని పరిశీలించాలని సూచించారు.

**పోషకాల లోపం ఉండే అవకాశం..**

జుట్టు రాలడం ఎక్కువకాలం కొనసాగితే శరీరంలో పోషకాల లోపాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయేమో పరీక్షించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మూడు అంశాలపై దృష్టి పెట్టాలని తెలిపారు. మొదటిది ఫెరిటిన్ పరీక్ష. ఇది శరీరంలో నిల్వ ఉన్న ఇనుము పరిమాణాన్ని సూచిస్తుంది. రెండోది

థైరాయిడ్ పనితీరును అంచనా వేసే పరీక్షలు. కేవలం టీఎస్‌హెచ్ పరీక్షకే పరిమితం కాకుండా, వైద్యుల సూచన మేరకు అవసరమైన ఇతర థైరాయిడ్ పరీక్షలు కూడా చేయించుకోవాలని పేర్కొన్నారు. మూడోది ప్రోటీన్ తీసుకునే పరిమాణం. జుట్టు నిర్మాణంలో ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుందని, రోజుకు ఎంత ప్రోటీన్ అవసరమో వ్యక్తి ఆరోగ్యం, శరీర అవసరాలను బట్టి నిర్ణయించుకోవాలని వివరించారు. ప్రోటీన్ తీసుకున్నప్పటికీ కడుపుఉబ్బరం, గ్యాస్, భారంగా అనిపించడం వంటి సమస్యలు ఉంటే జీర్ణవ్యవస్థకు సంబంధించిన అంశాలను కూడా పరిశీలించాల్సి ఉంటుందని తెలిపారు.

**ఫలితాలు వెంటనే కనిపించవు..**

జుట్టు రాలడానికి కారణమైన సమస్యను గుర్తించి పరిష్కరించిన వెంటనే ఫలితాలు కనిపించవని నిపుణులు స్పష్టం చేశారు. జుట్టు పెరుగుదలలో మార్పులు కనిపించడానికి సాధారణంగా మూడు నుంచి ఆరు నెలలు లేదా అంతకంటే ఎక్కువ సమయం పడుతుందని తెలిపారు. ఒత్తిడి, అనారోగ్యం, బరువు తగ్గడం, హార్మోన్ల మార్పులు లేదా ప్రసవానంతర పరిస్థితుల వల్ల జుట్టు రాలుతున్నప్పుడు, కారణాన్ని తెలుసుకోకుండా బయోటిన్, ఇనుము లేదా కొల్లాజెన్ వంటి పోషక పదార్థాల ట్యాబ్లెట్లను వాడడం సరికాదని సూచించారు. పరీక్షల ఫలితాలతోపాటు లక్షణాలు, గత వైద్య చరిత్ర, జుట్టు రాలుతున్న తీరును పరిగణనలోకి తీసుకుని వైద్యుల సలహాతో తగిన చికిత్స తీసుకోవడం ముఖ్యమని వివరించారు.

# పెళ్లి కాకున్నా బిడ్డ కావాలనుంది! అనుపమ బోల్డ్ కామెంట్స్

'క్రేజీ కళ్యాణం' సినిమా విశేషాలను పంచుకునే క్రమంలో అనుపమ పరమేశ్వరన్ చేసిన కొన్ని కామెంట్స్ ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సమాజంలో వివాహం, కుటుంబ బంధాలు, మహిళల పాత్రపై ఉన్న మూస ధోరణులను ప్రశ్నిస్తూ అనుపమ కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడారు. పెళ్లి చేసుకోకపోయినా ఫర్వాలేదు, పిల్లల్ని కనండి అని నరేశ్ గతంలో చెప్పిన మాటను సమర్థిస్తూ.. తన అమ్మ కూడా తనతో ఇదే చెబుతుందని అనుపమ చెప్పడం ఇప్పుడు తెలుగు టూ స్టేట్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది. అంతేకాదు అనుపమ తనకు పెళ్లికి ముందే ఒక బిడ్డ కావాలనే కోరిక ఉండేదని.. చెప్పుకొచ్చింది. భవిష్యత్తులో తనకు అసలు పెళ్లవుతుందో లేదో తనకే స్పష్టత లేదని.. కానీ, ఒక పాపనో బాబునో పెంచుకోవాలనే కోరిక మాత్రం బలంగా ఉందంటూ చెప్పుకొచ్చింది. అందుకోసం అడాప్షన్ ద్వారానో లేదా ఐవీఎఫ్ ఆప్షన్స్ ఉన్నాయి కదా. అంటూ.. నిర్మొహమాటంగా మాట్లాడేసింది. దాంపత్య జీవితంలో భార్యాభర్తల సమానత్వం గురించి కూడా అనుపమ మాట్లాడింది. పెళ్లి చేసుకునేది ఉచితంగా వచ్చే పనిమనిషి కోసం కాదని.. ఆడపిల్లల నిర్మొహమాటంగా మాట్లాడేసింది. దాంపత్య జీవితంలో భార్యాభర్తల సమానత్వం గురించి కూడా అనుపమ మాట్లాడింది. పెళ్లి చేసుకునేది ఉచితంగా వచ్చే పనిమనిషి కోసం కాదని.బయటకు వెళ్లి అలిసిపోయి ఇంటికి వచ్చాక మహిళనిర్మొహమాటంగా మాట్లాడేసింది. దాంపత్య జీవితంలో భార్యాభర్తల సమానత్వం గురించి కూడా అనుపమ మాట్లాడింది. పెళ్లి చేసుకునేది ఉచితంగా వచ్చే పనిమనిషి కోసం కాదని. ఒక్కతే వంటింట్లోకి వెళ్లి వంట చేయాల్సి రావడం, పురుషులు విశ్రాంతి తీసుకోవడం సరైన పద్ధతి కాదంటూ చెప్పుకొచ్చింది. ఇంట్లో పనులను ఇద్దరూ సమానంగా పంచుకోవాలి. కనీసం ఆమెకు తోడుగా నిలిచే పార్టనర్ ఉండాలంటూ.. తన ఆలోచనలను కుండబద్దలు కొట్టినట్టుగా అందరితో పంచుకుంది ఈ హీరోయిన్.

# బాడీ షేమింగ్‌తో ఎన్నో ఇబ్బందులు

సినిమా ఇండస్ట్రీలో అందం, ఫిట్‌నెస్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యంగా హీరోయిన్లు తమ శరీరాకృతిపై ఎన్నో విమర్శలు ఎదుర్కొంటుంటారు. ఎంత మంచి నటన కనబరిచినా.. కొందరు మాత్రం వారి రూపాన్ని ఆధారంగా చేసుకుని ట్రోలింగ్ చేస్తుంటారు. అలాంటి అనుభవాలను ఎదుర్కొన్న నటీమణుల్లో మలయాళ బ్యూటీ మంజిమా మోహన్ కూడా ఒకరు. తక్కువ సినిమాలతోనే ప్రేక్షకులకు దగ్గరైన ఈ అందాల భామ.. ఒకప్పుడు తన నటనతో గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఇప్పుడు ఆమె సినిమాలకు దూరంగా ఉండటం, బాడీ షేమింగ్‌పై గతంలో చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశంగా మారుతున్నాయి. మంజిమా మోహన్ బాలనటిగా తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత హీరోయిన్‌గా మారి మలయాళం, తమిళ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అక్కినేని నాగచైతన్య హీరోగా నటించిన 'సాహసం శ్వాసగా సాగిపో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ చిత్రంలో లీలా పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా చైతన్యతో ఆమె కెమిస్ట్రీకి మంచి గుర్తింపు లభించింది.అనంతరం నందమూరి బాలకృష్ణ నటించిన 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంలో నారా భువనేశ్వరి పాత్రలో కనిపించింది. మరోవైపు తమిళ నటుడు విష్ణు విశాల్ నటించిన 'ఎఫ్ఐఆర్' సినిమాలోనూ కీలక పాత్ర పోషించింది. ఇలా భాషతో సంబంధం లేకుండా విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించింది. వ్యక్తిగత జీవితంలోనూ మంజిమా మోహన్ వార్తల్లో నిలిచింది. తమిళ నటుడు గౌతమ్ కార్తీక్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. కొంతకాలం ప్రేమలో ఉన్న ఈ జంట 2022 నవంబర్‌లో వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. వీరి పెళ్లి వార్త అప్పట్లో సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. సినిమాల్లో నటించేటప్పుడు హీరోయిన్ల రూపం, బరువు గురించి

# విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక.. ఇంద్రకీలాద్రిపై సందడి

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నటి రష్మిక మందన్న నటించిన రణబాలి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇటీవలే థియేటర్లోకి వచ్చిన రణబాలి సినిమా పాజిటివ్ టాక్ తో దూసుకుపోతుంది. కాగా తాజాగా విజయ్ దేవరకొండ, రష్మిక దంపతులు విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఈ జంటను చూసేందుకు అభిమానులు ఆసక్తి చూపించారు. తమ అభిమాన తారలతో ఫొటోలు దిగేందుకు ఎగబడ్డారు భక్తులు, అభిమానులు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయానికి చేరుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనం అందజేశారు. అమ్మవారి తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. విజయ్, రష్మిక ఆలయానికి వచ్చిన విషయం తెలుసుకున్న అభిమానులు వారిని చూసేందుకు పెద్ద సంఖ్యలో అక్కడికి వచ్చారు.విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నలను ఒకేచోట చూసిన అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. వారితో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ప్రయత్నించారు. దీంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. ఈ జంటకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలోనూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి నటించడం అభిమానులకు ఎప్పుడూ ప్రత్యేక ఆసక్తిని కలిగిస్తుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన చిత్రాలు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. ప్రస్తుతం వీరి కలయికలో వచ్చిన రణబాలి సినిమా థియేటర్లలో సూపర్ హిట్ టాక్ తో దూసుకుపోతుంది.

# ఓటీటీలోకి వచ్చేస్తున్నా నాని ది ప్యారడైజ్.

నేచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' (ఫ్లవ ఘుతీఝుఆలంవ) ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 24, 2026న థియేటర్లలో విడుదలైంది. విడుదలైన తొలి రోజే భారీ వసూళ్లు సాధించి నాని కెరీర్‌లోనే అత్యధిక ఓపెనింగ్ అందుకున్న సినిమాగా నిలిచింది. ప్రస్తుతం ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ గురించి ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. నాని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ది ప్యారడైజ్ డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అక్టోబర్ 23 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుందనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది. 'ది ప్యారడైజ్' కథ 1980ల నాటి సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల నేపథ్యంలో సాగుతుంది. సమాజంలో అణచివేతకు గురైన సవారీ తెగ ప్రజల జీవన పరిస్థితులు, వారి హక్కుల కోసం చేసే పోరాటం ఈ కథకు ప్రధాన నేపథ్యం. పేదరికం, సామాజిక వివక్ష, అధికార దుర్వినియోగం వంటి అంశాలను యాక్షన్‌తో మేళవిస్తూ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రాన్ని రూపొందించారు.ఈ సినిమాలో నాని జడల్ అనే పవర్ ఫుల్ పాత్రలో కనిపించారు. తన ప్రజలకు ఎదురవుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ.., వారిని అణచివేసే శక్తులను ఎదుర్కొనే వ్యక్తిగా ఆయన పాత్ర సాగుతుంది. మోహన్ బాబు, రాఘవ్ జుయల్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. యాక్షన్‌తో పాటు సామాజిక అంశాలు, ఎమోషన్స్ కు ప్రాధాన్యం దర్శకుడు ఈ సినిమాను తెరకెక్కించాడు. దసరా సినిమాతో నాని కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, ఈ చిత్రంలోనూ రా అండ్ రస్టిక్ మేకింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చారు. జడల్ పాత్ర కోసం నాని ప్రదర్శించిన కొత్త బాడీ లాంగ్వేజ్, మాస్ లుక్, యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచాయి.'ది ప్యారడైజ్' థియేటర్లలో విడుదలైన తొలి రోజే భారీ వసూళ్లతో వార్తల్లో నిలిచింది. ట్రేడ్

# ఓటీటీలో దుమ్మురేపుతున్న తెలుగు కామెడీ సిరీస్..

సోషల్ మీడియా తెగ ట్రెండ్ అవుతున్న క్రేజీ మూవీ.. తెలుగు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై కంటెంట్ ఓరియంటెడ్ వెబ్ సిరీస్‌లు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా యూత్ అండ్ ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్న సిరీస్‌లు రికార్డు స్థాయి వ్యూస్‌ను సొంతం చేసుకుంటున్నాయి. తాజాగా టాలీవుడ్ వర్గాల్లో ఎంతో ఆసక్తిని రేకెత్తించిన రొమాంటిక్ కామెడీ వెబ్ సిరీస్ 'లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' డిజిటల్ రంగంలో సరికొత్త సంచలనం సృష్టిస్తోంది.ప్రముఖ హాస్య నటుడు హర్ష చెముడు ప్రధాన పాత్రలో నటించిన ఈ 6 ఎపిసోడ్‌ల మినీ సిరీస్, ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక 'ఈటీవీ విన్'తో పాటు గ్లోబల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో ఏకకాలంలో స్ట్రీమింగ్ అవుతోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ సిరీస్ ప్రేక్షకులను కట్టిపడేస్తూ ఏకంగా 100 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి అరుదైన రికార్డును నమోదు చేసింది.ప్రముఖ హాస్య నటుడు హర్ష చెముడు ప్రధాన పాత్రలో నటించిన ఈ 6 ఎపిసోడ్‌ల మినీ సిరీస్, ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక 'ఈటీవీ విన్'తో పాటు గ్లోబల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో ఏకకాలంలో స్ట్రీమింగ్ అవుతోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ సిరీస్ ప్రేక్షకులను కట్టిపడేస్తూ ఏకంగా 100 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి అరుదైన రికార్డును నమోదు చేసింది.పెళ్లి మార్కెట్లో యువకులు ఎదుర్కొనే వాస్తవిక ఇబ్బందులు , సరదా సన్నివేశాల నేపథ్యంలో ఈ సిరీస్ తెరకెక్కింది. పల్నాడు ప్రాంతానికి చెందిన తేజ (హర్ష చెముడు) అనే అమాయక యువకుడు, తన లుక్స్ కారణంగా పెళ్లి చూపుల్లో రిజెక్షన్లు ఎదుర్కొంటూ ఉద్యోగం కోసం హైదరాబాద్ వస్తాడు. అక్కడ అతనికి ఆఫీస్‌లో ఎదురయ్యే ఊహించని పరిణామాలు, తన టీమ్ లీడ్ మధు (ఐశ్వర్య హోలక్కల్) తో ఏర్పడే లివ్-ఇన్ ఒప్పందం వంటి ఆసక్తికర మలుపులతో ఈ కథ నడుస్తుంది.పెళ్లి మార్కెట్లో యువకులు ఎదుర్కొనే వాస్తవిక ఇబ్బందులు , సరదా సన్నివేశాల నేపథ్యంలో ఈ సిరీస్ తెరకెక్కింది. పల్నాడు ప్రాంతానికి చెందిన తేజ (హర్ష చెముడు) అనే అమాయక యువకుడు, తన లుక్స్ కారణంగా పెళ్లి చూపుల్లో రిజెక్షన్లు ఎదుర్కొంటూ ఉద్యోగం కోసం హైదరాబాద్ వస్తాడు. అక్కడ అతనికి ఆఫీస్‌లో ఎదురయ్యే ఊహించని పరిణామాలు, తన టీమ్ లీడ్ మధు (ఐశ్వర్య హోలక్కల్) తో ఏర్పడే లివ్-ఇన్ ఒప్పందం వంటి ఆసక్తికర మలుపులతో ఈ కథ నడుస్తుంది.హర్ష చెముడు తనదైన సెటిల్డ్ యాక్టింగ్ , సహజమైన కామెడీ టైమింగ్‌తో సిరీస్‌ను ముందుండి నడిపించారు. ఆయనతో పాటు ఐశ్వర్య హోలక్కల్ నటన ఆకట్టుకోగా, హైపర్ ఆది, శ్రీవిద్య , జీవన్ కుమార్ తమదైన పంచ్ డైలాగ్స్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నారు. రొటీన్ ఫార్ములా అయినప్పటికీ, ఎంటర్‌టైనింగ్ స్క్రీన్‌ప్లే కారణంగా వీకెండ్ బింజ్ వాచ్ చేయడానికి ఈ సిరీస్ యూత్‌కు చక్కటి ఆప్షన్‌గా నిలిచింది.జుశ్రీఅన్త్రఅఎశ్రీవ ధ్మిఎష్ట్రఅశ్రీవతీ వీశీజ హర్ష చెముడు తనదైన సెటిల్డ్ యాక్టింగ్ , సహజమైన కామెడీ టైమింగ్‌తో సిరీస్‌ను ముందుండి నడిపించారు. ఆయనతో పాటు ఐశ్వర్య హోలక్కల్ నటన ఆకట్టుకోగా, హైపర్ ఆది, శ్రీవిద్య , జీవన్ కుమార్ తమదైన పంచ్ డైలాగ్స్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నారు. రొటీన్ ఫార్ములా అయినప్పటికీ, ఎంటర్‌టైనింగ్ స్క్రీన్‌ప్లే కారణంగా వీకెండ్ బింజ్ వాచ్ చేయడానికి ఈ సిరీస్ యూత్‌కు చక్కటి ఆప్షన్‌గా నిలిచింది.యూట్యూబ్ కామెడీ వీడియోలతో 'వైవా హర్ష'గా పాపులర్ అయిన హర్ష చెముడు, సహాయ నటుడిగా టాలీవుడ్‌లో తనకంటూ

# హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరి.

ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్ధు కుమార్

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888